RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)
You can download news from our 'AMS News Agency'
Logon to our website and registar.
www.ashishmediaservices.blogspot.com
Contant No. :9247698676

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

**రిపోర్టర్లు కావలెను...**
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.
- సిరికొండ అగస్టీన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్
సెల్: 9247698676

సంపుటి : 28 | సంచిక :68 | హైదరాబాద్ | మంగళవారం, మార్చి 25, 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 3.00 | పేజీలు : 12

# కేబినెట్ కూర్పుపై కసరత్తు

- ఢిల్లీ చేరుకున్న కాంగ్రెస్ నేతలు..
- ఏఐసీసీ నూతన కార్యాలయంలో కానీ పార్టీ అధిష్ఠానం పెద్దలతో వీరంతా భేటీ కానున్నారు
- ఈ సమావేశంలో ప్రధానంగా కేబినెట్ విస్తరణపై చర్చించనున్నారు
- రేవంత్ రెడ్డి కేబినెట్‌లో ఆరు పదవులు ఖాళీగా ఉన్నాయి. వీటిపై చర్చించనున్నారు
- సామాజిక సమీకరణలతోపాటు గతంలో ఇచ్చిన హామీల మేరకు వీటిని భర్తీ చేయాలని పార్టీ అధిష్ఠానాన్ని వారు కోరనున్నట్లు తెలుస్తోంది.




హైదరాబాద్

పార్టీ అధిష్ఠానం పిలుపుతో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతలు సోమవారం సాయంత్రం ఢిల్లీ చేరుకున్నారు. మరి కాసేపట్లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ నివాసంలో కానీ.. ఏఐసీసీ నూతన కార్యాలయంలో కానీ పార్టీ అధిష్ఠానం పెద్దలతో వీరంతా భేటీ కానున్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా కేబినెట్ విస్తరణపై చర్చించనున్నారు. రేవంత్ రెడ్డి కేబినెట్‌లో ఆరు పదవులు ఖాళీగా ఉన్నాయి. వీటిపై చర్చించనున్నారు. సామాజిక సమీకరణలతోపాటు గతంలో ఇచ్చిన హామీల మేరకు వీటిని భర్తీ చేయాలని పార్టీ అధిష్ఠానాన్ని వారు కోరనున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ సమావేశానికి తెలంగాణ వ్యవహారాల బాధ్యురాలు మీనాక్షి నటరాజన్‌తోపాటు టీ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సైతం హాజరు కానున్నారు. ఇక ఈ ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి వెంట డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతోపాటు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఉన్నారు. మరోవైపు.. రేవంత్ కేబినెట్‌లో ఆరుగురికి మంత్రి పదవులు కట్టబెట్టేందుకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. మార్చి 30వ తేదీ ఉగాది. ఈ పండగ నాటికి కేబినెట్ కూర్పును పూర్తి చేయాలనే లక్ష్యంతో పార్టీ అధిష్ఠానం కృత నిశ్చయంతో ఉందని సమాచారం. ఆ క్రమంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతలను ఢిల్లీకి పిలిపించారనే చర్చ సాగుతోంది. ఇంకోవైపు రంగారెడ్డి, హైదరాబాద్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల నుంచి కేబినెట్‌లో చోటు లేదు. దీంతో ఆ యా జిల్లాల్లోని వివిధ సామాజిక వర్గాల నేతలంతా రేసులో ఉన్నారు. ఇక నిజామాబాద్ జిల్లాలో సుదర్శన్ రెడ్డితోపాటు పలువురి పేర్లు వినిపిస్తున్నాయి. అలాగే ఆదిలాబాద్ జిల్లాలో ప్రేమ సాగర్ రావుతోపాటు ఎమ్మెల్యే వివేక్ పేరు సైతం వినిపిస్తోంది. వాకాటి శ్రీహరి ముదిరాజ్ పేరు వినిపిస్తోంది. అదే విధంగా నల్గొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి




## రేవంత్ రెడ్డి ఫ్లైయిట్ మోడ్ ముఖ్యమంత్రి

- ఎమ్మెల్సీ కవిత ఎద్దేవా
- గత 15 నెలల్లో 40 సార్లు ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణకు సాధించుకొచ్చింది ఏమీ లేదని
- రాష్ట్రంలో పాలన హైదరాబాద్ కేంద్రంగా నడుస్తోందా లేదా ఢిల్లీ కేంద్రంగా నడుస్తోందా?
- ఈ ముఖ్యమంత్రి ఏం చేయాలన్నా, ఏ నిర్ణయం తీసుకోవాలన్న ఢిల్లీకి వెళ్లి పర్మిషన్ తీసుకోవాలి
- కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది
- మైనారిటీలకు వ్యతిరేకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏ నిర్ణయం తీసుకున్నా కొట్లాడటానికి బీఆర్ఎస్ పార్టీ ముందుంటుంది



## భారీగా పెరిగిన ఎంపీల జీతాలు

- గెజిట్ జారీ చేసిన కేంద్రం..
- ఎంపీల జీతాలతోపాటు అలవెన్సులు, ఫించన్లను సైతం సవరించింది.
- ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వశాఖ గెజిట్ నోటిఫికేషన్ జారీ
- పెరిగిన వేతనాలు, అలవెన్సులు 2023 ఏప్రిల్ ఒకటి నుంచి వర్తిస్తాయి



## తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ హెచ్చరిక..

- వారం రోజుల ముందు వరకు ఎండలు దంచికొట్టాయి
- 40 డిగ్రీలకుపైనే ఎండలు పెట్టాయి
- కానీ, ఇప్పుడు మాత్రం ఎండలు బాగా తగ్గాయి
- అప్పుడప్పుడు వర్షాలు కూడా పడుతున్నాయి.
- అకాల వర్షాల కారణంగా రైతులు అల్లాడిపోతున్నారు
- పంటనష్టం సంభవిస్తోంది
- వచ్చే మూడు రోజులు తెలుగు రాష్ట్రాల్లో పలు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం

## బెట్టింగ్ యాప్స్ కేసులో సెలబ్రిటీలకు ఊరట?

- ఈ కేసులో ఇప్పటిదాకా 25 మంది సెలబ్రిటీలపై కేసు నమోదు అయిన సంగతి తెలిసిందే.
- కొత్త సెక్షన్లు చేర్చి మరీ వీళ్లందరినీ కేసుల్లో నిందితులుగా మార్చినట్లుగా తెలుస్తోంది.
- ఈ కేసులో ప్రముఖులను సాక్షులుగా మార్చే యోచనలో పోలీసులు ఉన్నట్లు సమాచారం.



హైదరాబాద్

ఇటు సినీ రంగ ప్రముఖులను, అటు సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లను హడలెత్తిస్తున్న బెట్టింగ్ యాప్స్ కేసులో మార్చి 24, సోమవారం కీలక మలుపు చోటు చేసుకుంది. ఈ కేసులో ఇప్పటిదాకా 25 మంది సెలబ్రిటీలపై కేసు నమోదు అయిన సంగతి తెలిసిందే. అయితే వాళ్లందరికీ ఊరట కలిగించే అవకాశం ఇప్పుడు కనిపిస్తోంది. తాజాగా ఈ కేసులో బెట్టింగ్ యాప్స్ ఓనర్లను పోలీసులు టార్గెట్ చేశారు. ఈ క్రమంలో ఇప్పటిదాకా 19 మందిపై కేసులు నమోదు చేశారు. కొత్త సెక్షన్లు చేర్చి మరీ వీళ్లందరినీ కేసుల్లో నిందితులుగా మార్చినట్లుగా - మిగతా3లో




## విద్యా వ్యవస్థ ఆర్ఎస్ఎస్ అధీనంలోకి వెళ్తే దేశం నాశనమే

- ఇండియా' కూటమి భాగస్వామ పార్టీల మధ్య సల్ప తేడాలు ఉండవచ్చునీ
- కానీ దేశ విద్యా వ్యవస్థ విషయంలో ఎప్పుడూ రాజీపడలేదని
- "దేశ భవిష్యత్తు, విద్యా వ్యవస్థను ఒక సంస్థ నాశనం చేయాలని చూస్తోంది
- ఆ సంస్థ పేరు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్
- విద్యావ్యవస్థ వారి చేతుల్లోకి వెళ్తే దేశం నాశనమవుతుంది.


# సుప్రీం తీర్పుపై టెన్షన్

- ఎమ్మెల్యేల అనర్హతపై విచారణ..
- గత విచారణలో ఆపరేషన్ సక్సెస్..పేషంట్ డెడ్ అనే తీరు సరికాదని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు అనర్హత పిటిషన్ల పెండింగ్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది
- మార్చి 25లోగా నోటీసులకు సమాధానం ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది
- అయితే, ఇప్పటి వరకు స్పీకర్, ఎమ్మెల్యేలు ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. దీంతో, విచారణపై ఉత్కంఠ నెలకొంది.



ఢిల్లీ

బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టులో రేపు విచారణ జరగనుంది. జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ అగస్టిన్ జార్జ్ ధర్మాసనం విచారణ చేపట్టనుంది. ఇక, గత విచారణలో ఆపరేషన్ సక్సెస్..పేషంట్ డెడ్ అనే తీరు సరికాదని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు అనర్హత పిటిషన్ల పెండింగ్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అలాగే, ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్, సెక్రటరీ, ఎన్నికల సంఘం, ప్రభుత్వానికి, హైకోర్టు రిజిస్ట్రార్‌కు నోటీసులు ఇచ్చింది. మార్చి 25లోగా నోటీసులకు సమాధానం ఇవ్వాలని సుప్రీంకోర్టు .



Justice Yashwant Varma

## జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారంలో కీలక నిర్ణయం తీసుకున్న 'సుప్రీం!

- జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో భారీగా నోట్ల కట్టలు వెలుగు చూశాయన్న వార్తలు దేశవ్యాప్తంగా సర్వత్రా సంచలనం సృష్టించారు.
- ఈ వ్యవహారంలో సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకున్నది
- జస్టిస్ వర్మను తిరిగి అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది
- ఈ నెల 21న సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని కొలీజియం ఆయనను బదిలీ చేయాలని కేంద్రానికి సిఫారసు చేసిన విషయం తెలిసిందే.


# సంపాదకీయం

## చదవడానికి ఏకాగ్రత అవసరమే..

నేటి డిజిటల్ యుగంలో "లుకింగ్ కల్చర్ పెరుగుతూ, రీడింగ్ కల్చర్ సన్నగిల్లుతోంది". చదవడం అనే కళ క్రమంగా కళావిహీనం అయిపోతున్నది. చదవడం అంటే తెలియని విషయాలను తెలుసుకోవడం, అజ్ఞాన చీకట్ల నుంచి నుంచి జ్ఞాన వెలుగుల వైపు అడుగులు వేయడం. చదవడానికి ఏకాగ్రత కావాలి. చదవడాన్ని అమితంగా ఇష్టపడితే ఏకాగ్రత దానంతట అదే వస్తుంది. స్మార్ట్ ఫోన్ వచ్చాక సామాజిక మాధ్యమాల్లోంచి బయట పడడం అసాధ్యంగా తోస్తున్నది. ప్రతి నెల లేదా సంవత్సరంలో ఇన్ని పుస్తకాలు చదవాలనే నియమం పెట్టుకొండి. పుస్తకాలు కొనడం అలవాటు చేసుకోవాలి. ప్రపంచ పోకడలకు అనుగుణంగా మనం ఎదగడానికి అవసరమైనది చదువు మాత్రమే. విద్యార్థులు పాఠ్య పుస్తకాల చదువుకు తప్పనిసరిగా సమయం ఇస్తారు. వారు ఇతర పుస్తకాలను కూడా చదవడం అలవాటు "స్వానుభవంతో నేర్చుకున్న వారు మూర్ఖులు, ఇతరుల అనుభవాలతో నేర్చుకున్న వారు విజ్ఞానవంతులు" అనే నినాదం విన్నాం. "నేను పుస్తకాలు కొన్న తర్వాత డబ్బు మిగిలితేనే తినుబండారాలు కొంటాను" అనే విధంగా పుస్తకాలు కొనడానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. చదివితే తెలివి పెరుగుతుంది. తెలివితో సరైన ఉద్యోగం దొరుకుతుంది. ఉద్యోగంతో జీవితంలో స్థిరత్వం పెరుగుతుంది. స్థిరత్వంతో సమాజంలో మంచి గౌరవం లభిస్తుంది. పుస్తకాలు కొనడం, చదవడానికి సమయం ఇవ్వడం మంచి ప్రతిఫలాలను ఇస్తుందని తెలుసుకోవాలి. పుస్తకాలు కొని చదవకపోతేనే మనం వెచ్చించిన ధనం వృథా అవుతుంది. ఇంట్లో పుస్తకాలు ఉంటే రోజు ఒక గంటైనా చదవడం మంచిదని గమనించాలి. ప్రతి ఏట వంద లేదా ఆ పైన పుస్తకాలు చదువే విధంగా మన జీవనశైలి ఉండాలి. వారాంత సెలవుల్లో చదవడానికి కొంత ఎక్కువ సమయాన్ని కేటాయించాలి. మీ జీవనశైలిని బట్టి చదవడానికి సమయం కేటాయించాలి. మీరు ఎక్కువగా ప్రయాణాలు చేసినట్లయితే ప్రయాణ సమయాన్ని పుస్తక పఠనానికి కేటాయించవచ్చు. బిడ్డకు పాలు పట్టే తల్లి కూడా పుస్తకాలను చదవవచ్చు. మనం తినేటప్పుడు, కార్యాలయాల్లో, పని ప్రదేశంలో, చివరికి వాష్ రూమ్‌లో కూడా ఆసక్తిగల వారు చదవవచ్చు. వారానికి 6 నుంచి 8 గంటలు చదివే అలవాటు ఉన్న వారు ఏడాదికి దాదాపు వంద పుస్తకాలు చదవవచ్చు. స్మార్ట్ ఫోన్ లేదా ల్యాప్టాప్ తెరలపై సమయాన్ని వృథా చేయడం కన్న పుస్త పఠనానికి సమయం ఇవ్వడం సముచితంగా ఉంటుంది. అందరు అన్ని రకాల పుస్తకాలను చదువలేరు. మనకు ఆసక్తి ఉన్న రంగాలకు సంబంధించిన పుస్తకాలను చదవడం మనకు ఇష్టంగా ఉంటుంది. ప్రముఖుల జీవిత చరిత్రలు, వ్యక్తిత్వ వికాస పుస్తకాలు, సమకాలీన సమస్యల గూర్చి చర్చించే పుస్తకాలు, మనం ఎంచుకున్న రంగానికి లేదా వృత్తికి సంబంధించినవి, ప్రముఖ నవలలు, పేరెన్నికగన్న రచనలు లాంటివి ఏవైనా చదవవచ్చు. కౌమార దశ నుంచే చదవడాన్ని ముఖ్య అలవాటుగా చేసుకోవాలి. విద్యార్థులు పాఠ్య పుస్తకాలతో పాటు ఇతర పుస్తకాలను చదవడం ఒక మంచి కళ. పుస్తకాలు చదివేటప్పుడు ముఖ్యమైన విషయాలను నోట్ చేసుకోవడం మరువరాదు. పాక్షికంగా చదివిన పుస్తకం పేజీని పేపర్ పెట్టి గుర్తుంచుకోండి. మనకు నచ్చిన కొటేషన్లను నోట్ చేసుకోవాలి. చదవడానికి నియమ నిబంధనలు, సరైన సమయం సందర్భం అనేవి ఉండవు. పాఠకుడికి ఆసక్తి ఉంటే ఎడారిలో లేదా ఎండల్లో కూడా చదవవచ్చు. చదవడం వల్ల మనో విస్తృతి పెరుగుతుంది. సమాజం అర్థం అవుతుంది. ఆత్మ విశ్వాసం పెరుగుతుంది. ప్రజాదరణ పెరుగుతుంది. పేరు ప్రఖ్యాతులు సాధిస్తారు. చదివి అర్థం చేసుకున్న విషయాలను ఆచరణలో పెడితే మీ వ్యక్తిత్వం మరింత ఇనుమడిస్తుంది.

పుస్తకం హస్తభూషణమే కాదు మస్తిష్క వికాస సాధనం కూడా అని గుర్తుంచుకోవాలి. చదువును దుకాణంలో కొనడాని వీలు కాదు కాని పుస్తకాన్ని కొని జ్ఞానాన్ని ఆర్జించవచ్చుని మరిచి పోరాదు.

# దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్త గోవారికర్




భారత దేశం గర్వించదగిన శాస్త్రవేత్తలలో గోవారికర్ ప్రముఖులు. ఆయన అంతరిక్ష రంగంలో మరిచి పోలేని విశేష పరిశోధనలు చేసారు. భారత దేశంలో సైన్స్, టెక్నాలజీ శాఖ కార్యదర్శిగా,1991 1993 మధ్యకాలంలో అప్పటి భారత ప్రధాని దివంగత పి.వి.నరసింహారావుకు శాస్త్రీయ సలహాదారుగా వ్యవహరించారు. భారత మాన్సూన్ నమూనా పితామహుడిగా పేరు గాంచిన ఆయన తొలిసారిగా స్వదేశీ పరిజ్ఞానంతో వాతావరణ మార్పులను సూచించే వ్యవస్థను రూపొందించిన తొలి శాస్త్రవేత్త. ఆయన ఇస్రో కు ఛీఫ్ గా తన సేవలందించారు. వాతావరణం, జనాభా రంగాలలో కూడా తన సేవలనందించారు. 'పద్మశ్రీ, పద్మ భూషణ్ అవార్డుల గ్రహీత. వసంత్ రాంచోండ్ గోవారికర్ (1933 మార్చి 25 – 2015 జనవరి 2) పూణేలో లో ఒక బ్రాహ్మణ కుటుంబంలో మార్చి 25, 1933 న జన్మించారు. తరువాత ఆయన మహారాష్ట్ర లోని కోల్హాపూర్ జిల్లాలో ప్రారంభ విద్య, గ్రాడ్యుయేషన్ చేసారు.1950ల ప్రారంభంలో పరిశోధనల నిమిత్తం ఇంగ్లాండు వెళ్లారు. ఆయన ఎం.ఎస్.సి, కెమికల్ ఇంజనీరింగ్ లో పి.హెచ్.డి లను డా.ఎఫ్.హెచ్.గార్నర్ అధ్వర్యంలో చేసారు. ఆయన పరిశోధనల ఫలితం "గార్నర్–గోవారికర్ సిద్ధాంతం". ఈ సిద్ధాంతం ఘన పదార్థాల నుండి ప్రవాహాలకు ఉష్ణము, ద్రవ్యరాశిల బదిలీ గూర్చి విశ్లేషణ చేయబడిన గ్రంథము. 1959 నుండి 1967 వరకు ఇంగ్లాండ్‌లో ఉన్న సమయంలో, ఆయన మొదట హార్వెల్‌లోని (బ్రిటిష్) అటామిక్ ఎనర్జీ రీసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్‌లో, తరువాత సమ్మర్ ఫీల్డ్‌లో పనిచేశారు. ఈ సంస్థ రాకెట్ మోటారుల ఉత్పత్తిలో పేరెన్నిక గన్నది. ఆయన ఆక్స్ఫర్డ్ తో పాటు కేంబ్రిడ్జ్ ఎగ్జామినేషన్ బోర్డ్ యొక్క ఎగ్జామినర్స్ బయటి ప్యానెల్ సభ్యుడిగా మరియు పెర్గామోన్ యొక్క బాహ్య సంపాదకీయ సిబ్బందిగా కూడా పని చేశారు. అక్కడ అనేక శాస్త్రీయ పుస్తకాలను సవరించడంలో సహాయం చేశారు. డాక్టర్ విక్రమ్ సారాభాయ్ సారథ్యంలో, డాక్టర్ గోవారికర్ 1967 లో తిరువనంత పురంలోని తుంబాలోని అంతరిక్ష కేంద్రంలో ప్రొపెల్లెంట్ ఇంజనీర్‌గా చేరారు. తరువాత ఈ కేంద్రం ఇతర అంతరిక్ష పరిశోధన సంస్థలతో కలిసి 1972 లో విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ (వి.ఎస్.ఎస్.సి) గొడుగు కిందకు వచ్చింది. డాక్టర్ గోవారికర్ 1973 లో కెమికల్స్ అండ్ మెటీరియల్స్ గ్రూప్ డైరెక్టర్ అయ్యారు, చివరకు 1979 లో సెంటర్ డైరెక్టర్ అయ్యారు. 1985 వరకు ఆ పదవిలో కొనసాగారు. 1994 – 2000 మధ్య మరాఠీ విజ్ఞాన్ పరిషత్‌కు ఛైర్మన్‌గా ఉన్నారు. భారత దేశంలో మొట్ట మొదటి ప్రయోగ వాహనం ఎస్ఎల్వి 3, వి.ఎస్.ఎస్.సి డైరెక్టర్ గా ఉన్న కాలంలో విజయ వంతమైన విజయాన్ని సాధించింది. భారత దేశం యొక్క ప్రయోగ వాహనాల కోసం క్లిష్టమైన ఘన ఇంధన సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిగా స్వదేశీగా... అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చడంలో డాక్టర్ గోవారికర్ వృత్తి పరమైన నాయకత్వాన్ని అందించారు. ఇస్రో సంబంధిత 'సాలిడ్ ప్రొపెల్లెంట్ స్పేస్ బూస్టర్ ప్లాంట్' అయన నాయకత్వంలో 5,500 ఎకరాలకు పైగా భూమిని ఏర్పాటు చేశారు. ఆయన అంతరిక్ష పరిశోధన, వాతావరణ అంచనా, ఇతర అంశాల పై పరిశోధనలు చేశారు.

గోవారికర్ యూకే అటామిక్ ఎనర్జీ అథారిటీలో కూడా పనిచేశారు. ఆయన శాస్త్ర, సాంకేతిక మంత్రిత్వశాఖ కార్యదర్శిగా పనిచేశారు. ఆయన 1995 నుండి 1998 మధ్య పూణే విశ్వ విద్యాలయ ఉపకులపతిగా పనిచేశారు. ఆయన దేశంలోని మొట్టమొదటి రుతుపవనాల సూచన నమూనా వెనుక ఉన్న వ్యక్తి అయినందున 'ఫాదర్ ఆఫ్ ఇండియన్ మాన్‌సూన్ మోడల్' గా ప్రసిద్ధి చెందారు. 1988 నుండి, ప్రభుత్వ వాతావరణ శాస్త్రవేత్తలు ఈ నమూనాను గోవారికర్ పేరు పెట్టారు. చాలా ఖచ్చితమైన రుతుపవనాల అంచనాలను ముందుగానే ఉపయోగిస్తున్నారు. పౌర సరఫరా, పంట పద్ధతులు, చమురు విత్తనాల దిగుమతి రంగాలలో తగిన సర్దుబాట్లు చేయడానికి ప్రణాళిక దారులకు ఈ నమూనా చాలా సహాయకారిగా నిరూపించ బడింది. దేశ ఉపగ్రహ పరిశోధన కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రఖ్యాత శాస్త్రవేత్తల బృందంలో ఎపిజె కలాం, ఇ.వి. చిట్నిస్, ప్రమోద్ కాలే, యు.ఆర్. రావు వంటి వారి బృందంలో గోవారికర్ ఉన్నారు. ఆయనకు భారత దేశంలో ప్రతిష్టాత్మకమైన పద్మశ్రీ 1984 లో, పద్మభూషణ్ 2008 లో వచ్చాయి. ఆయన జనవరి 2 2015 శుక్రవారం నాడు పుణేలోని దీనానాథ్ మంగేష్కర్ ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచారు.

# చరితార్థుడైన జర్నలిస్టు గణేశ్ శంకర్

భారత స్వాతంత్ర్య పోరాటంలో ఎందరో ఎన్నో త్యాగాలు చేశారు. అందులో కొందరు గుర్తింపు లేకుండా పోయారు. ఆలాంటి వారిని సందర్భం వచ్చినప్పుడల్లా గుర్తు చేసుకోవాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లను ఉరితీసిన రెండు రోజుల తరువాత, మరొక అమర వీరుడు భారత దేశం కోసం తన ప్రాణాలను అర్పించాడు. 40ఏళ్ల వయసులో ఒక లక్ష్యం కోసం ప్రాణాలను పోగొట్టుకున్న అసలు సిసలైన దేశ భక్తుడు. అయితే దురదృష్ట వశాత్తూ చాలామంది ఆయనను, ఆయన త్యాగాన్ని మరచి పోయారు. ఆయన భగత్ సింగ్ లాంటి విప్లవ వీరులతో కలిసి పోరాడిన స్వాతంత్ర్య పోరాట యోధుడు, పాత్రికేయుడు, భారత జాతీయ కాంగ్రెస్ నాయకుడు, జాతీయోద్యమ కారుడు. అనువాదకుడు, ముఖ్యంగా హిందీ వార్తాపత్రిక "ప్రతాప్" వ్యవస్థాపక సంపాదకుడిగా సుపరిచితుడు. ఒక వార్తా పత్రిక వేదికగా,18 సంవత్సరాల పాటు బ్రిటిష్ వలస పాలనపై రాజీ లేని పోరు సల్పి పోరాడిన దమ్మున్న ఎడిటర్. విద్యార్థి ఆయనే గణేశ్ శంకర్ విద్యార్థి. అరుదైన వ్యక్తిత్వం కలిగిన గణేష్ శంకర్ తనకు తానే తన పేరు చివర "విద్యార్థి" (జ్ఞానాన్ని కోరేవాడు) అనే పదాన్ని చేర్చుకున్నాడు. గణేశ్ శంకర్ విద్యార్థి (26 అక్టోబర్ 1890– 25 మార్చి 1931) ఫతేపూర్ జిల్లా హాథ్‌గావ్ అనే గ్రామంలో ఒక క్షత్రియ కుటుంబంలో జన్మించాడు. మంగోలి అనే గ్రామంలో ఒక మాధ్యమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసే తండ్రి జయ నారాయణ్ శిక్షణలో ప్రాథమిక విద్యను అభ్యసించి తర్వాత మంగోలి, విదిశలలో హైస్కూలు విద్య చదివాడు. పేదరికం కారణంగా చదువు కొనసాగించ లేక గుమాస్తాగా, అధ్యాపకునిగా కాన్పూరులో పనిచేశాడు. ప్రజా జీవితం పట్ల, జర్నలిజం పట్ల ఆసక్తి కలిగివుండి జాతీయోద్యమం పట్ల ఆకర్షితుడయ్యాడు. విప్లవ భావాలను ప్రచారం చేస్తున్న కర్మయోగి, స్వరాజ్య అనే హిందీ ఉర్దూ పత్రికలకు ఆయన పంపిణీ దారుగా పనిచేస్తూ క్రమేపీ ఆ పత్రికలలో రచనలు చేయడం ప్రారంభించాడు. ఆ క్రమంలో "విద్యార్థి" అనే కలం పేరును పెట్టు కున్నాడు. ఆయన ప్రతిభ చూసి



పండిట్ మహావీర్ ప్రసాద్ ద్వివేది 1911లో తన హిందీ సాహిత్య మాసపత్రిక "సరస్వతి"లో ఉప సంపాదకునిగా ఉద్యోగం ఇచ్చాడు. అయితే సాహిత్యం కంటే వర్తమాన విషయాలు, రాజకీయాలలో ఉన్న ఆసక్తితో హిందీ రాజకీయ వారపత్రిక "అభ్యుదయ"లో ఉప సంపాదకునిగా ఆయన చేరాడు. 1913లో కాన్పూరుకు తిరిగి వచ్చి పాత్రికేయుడిగా, స్వాతంత్ర్య సమర యోధుడిగా తన జీవితాన్ని మలుచు కున్నాడు. "ప్రతాప్" అనే విప్లవాత్మక వారపత్రికను స్థాపించి తను మరణించే వరకు 18 సంవత్సరాలపాటు నడిపాడు. ఆ పత్రిక అనతి కాలంలోనే అన్నిరకాల అణచివేతలు వ్యతిరేకంగా పోరాడే పత్రికగా గుర్తింపు పొందింది. ఆ పత్రిక ద్వారా గణేష్ శంకర్ రాయబరేలీ రైతుల పక్షాన, కాన్పూరు మిల్లు కార్మికుల పక్షాన నిలిచి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాడు. ఫలితంగా పలుమార్లు న్యాయస్థానాలలో అభియోగాలను ఎదుర్కొని భారీ జరిమానాలను చెల్లించాడు. ఐదు సార్లు జైలుకు వెళ్ళి వచ్చాడు. 1916లో లక్నోలో మహాత్మా గాంధీని ఆయన తొలిసారి కలిసి జాతీయోద్యమంలో చేరాడు. 1917–18లలో హోమ్ రూల్ ఉద్యమానికి నాయకత్వం వహించాడు. కాన్పూర్ జౌళీ కార్మికుల మొదటి సమ్మెను ముందుకు నడిపించాడు. 1920లో ప్రతాప్ దినపత్రిక ఎడిషన్‌ను ఆరభించాడు. అదే ఏడాది రాయ్‌బరేలీ రైతాంగ పోరాటంలో అరెస్ట్ అయ్యి రెండేళ్ళు కఠిన కారాగారశిక్ష అనుభవించాడు. 1922లో విడుదలైన వెంటనే ఫతేగఢ్‌లో ఒక సభలో రాజ్య ద్రోహాన్ని ప్రేరేపించే విధంగా ప్రసంగించాడనే కారణంతో తిరిగి వెంటనే అరెస్టు చేశారు. ఫతేగఢ్‌లో జరిగిన ప్రావిన్షియల్ పొలిటికల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడిగా శంకర్‌కు దేశద్రోహ ప్రసంగానికి జైలు శిక్ష విధించ బడింది. 1924లో భగత్‌సింగ్‌కు సన్నిహితుడై ఆయన భగత్‌సింగ్‌తో కలిసి పోరాడాడు. తరువాత చంద్రశేఖర్ అజాద్‌కు కూడా సన్నిహితుడయ్యాడు. 1925లో స్వరాజ్ పార్టీ తరఫున ప్రావెన్షియల్ శాసన సభలకు జరిగిన ఎన్నికలలో కాన్పూర్ నుండి శాసన సభ్యుడిగా ఎన్నికై 1929 వరకు కొనసాగాడు. 1929లో కాంగ్రెస్ పార్టీలో చేరాక తన సభ్యత్వానికి రాజీనామా చేశాడు. 1928లో మజ్దూర్ సభను స్థాపించి మరణించే వరకూ నాయకత్వం వహించాడు. 1929లో యునైటెడ్ ప్రావిన్స్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నియమించ బడ్డాడు. ఆ ప్రాంతంలో సత్యాగ్రహ ఉద్యమానికి నాయకత్వం వహించాడు. 1930లో గోరఖ్ పూర్, న్యూ ఢిల్లీలలో జరిగిన హిందీ సాహిత్య సమ్మేళనాలకు హాజరయ్యాడు. అదే సంవత్సరం తిరిగి అరెస్టయి జైలుకు వెళ్ళాడు. గాంధీ – ఇర్విన్ సంధి ప్రకారం 1931 మార్చి 9న విడుదలయ్యాడు. కరాచీలో జరిగే కాంగ్రెస్ సమావేశాలకు హాజరు కావాలని తయార వుతుండగా అదే సమయంలో కాన్పూరులో మత ఘర్షణలు చెలరేగాయి. గణేశ్ శంకర్ విద్యార్థి అల్లరి మూకల మధ్య నిలబడి వారిని వారించి వేలాది మంది అమాయకుల ప్రాణాలను కాపాడాడు. వారిలో హిందువులు, ముస్లిములు కూడా ఉన్నారు. ఈ ప్రయత్నంలో ఆయనను ఒక అల్లరి మూక దారుణంగా పొడిచి చంపింది. అలా మత పరమైన ఘర్షణలు అడ్డుకునే క్రమంలో 1931 మార్చి 25న అమరుడు అయినాడు.

# న్యాయబద్ధంగా పునర్విభజన ప్రక్రియ

2026వ సంవత్సరం సమీపిస్తున్న కొద్దీ పార్లమెంటు, అసెంబ్లీ నియోజక వర్గాల పునర్విభజన సమస్య ప్రజల దృష్టిని ఆకర్షిస్తూ వివాదాస్పదంగా మారుతున్నది. నియోజక వర్గాలను స్తంభింపచేసిన గడువు ముగిసే సంవత్సరం ఇదే. 2026 తర్వాత నిర్వహించే తొలి జనాభా లెక్కలతో తదుపరి దఫా పునర్విభజన తప్పక చేపట్టవలసి వుంటుంది. 1976 ఎమర్జెన్సీలో ఆమోదించిన 42వ రాజ్యాంగ సవరణ ఈ విధంగా స్తంభింప చేయాలని తొలుత నిర్ణయించింది. తరువాత వాజ్‌పేయి హయాంలో ఈ స్తంభనను 2026 వరకూ పొడిగించారు. నియోజకవర్గాల పునర్విభజనలో రెండు అంశాలున్నాయి. 1. ప్రతి పదేళ్లకోసారి జరిగే జనాభా లెక్కల తర్వాత అక్కడ నమోదైన జనాభాను జాతీయ జనాభాతో పోల్చి ఆ నిష్పత్తి ఆధారంగా ప్రతి రాష్ట్రానికి వచ్చే పార్లమెంటరీ సీట్ల సంఖ్య, అలాగే అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్యను పున:పరిశీలన చేయడం. 2. జనాభా రీత్యా సాపేక్షంగా సమాన స్థాయిలో వుండేలా పార్లమెంటరీ అసెంబ్లీ నియోజకవర్గాల ప్రాదేశిక సరిహద్దులను పున:నిర్ణయించడం. 1976 రాజ్యాంగ సవరణ, తత్పర్యవ సానంగా వాజ్‌పేయి ప్రభుత్వం 2001లో చేసిన సవరణ కారణంగా 1981, 1991, 2001 దశాబ్దాల జనాభా లెక్కల తర్వాత పునర్విభజన కమిషన్లేవీ ఏర్పాటు కాలేదు. ఈ స్తంభన 2026తో ముగుస్తుంది గనక రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఈ సమస్య ముందుకొచ్చింది. తాజా జనాభా ఆధారంగా పునర్విభజన జరిపితే దక్షిణాది రాష్ట్రాలు పార్లమెంటులో రాజకీయ ప్రాతినిధ్యం తగ్గిపోతుందనేది ఇక్కడ ప్రాథమికంగా వస్తున్న అభ్యంతరం. రాష్ట్రాల జనాభా పెరుగుదల రేట్లలో హెచ్చు తగ్గులే ఈ వ్యత్యాసానికి కారణం అవుతున్నాయి. కొన్ని రాష్ట్రాలు సమర్థవంతమైన జనాభా నియంత్రణ చర్యలతో పెరుగుదల రేట్లు బాగా తగ్గించగలిగాయి. అదే సమయంలో కొన్ని రాష్ట్రాలలో ఇది చెప్పుకోదగినంతగా పెరిగింది. దీని ఫలితమేమంటే జనాభాను అదుపు చేయడంలో జయప్రదమైన రాష్ట్రాలకు శిక్ష విధించబడుతుంది. మరో వంక ఆ పని చేయని వాటికి ఎక్కువ సీట్లను బహూకరించి నట్లవుతుంది. పంజాబ్, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాలు కూడా కొన్ని సీట్లు కోల్పోతాయని అంచనా వేస్తున్నారు. జనాభా నియంత్రణకు నాయకత్వం వహించిన దక్షిణాది రాష్ట్రాలు పునర్విభజనకు జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోవడాన్ని అందుకే వ్యతిరేకిస్తున్నాయి. మీడియాలో కథనాలు వస్తున్నట్టుగా మొత్తం లోక్‌సభ సీట్ల సంఖ్యను ఇప్పుడున్న 543 నుంచి 848కి పెంచినా జనాభా ప్రాతిపదికన అయితే అయిదు దక్షిణాది రాష్ట్రాలకు 40 సీట్లు మాత్రమే పెరుగుతాయి. అదే మరోవైపున ఉత్తరప్రదేశ్ ఒక్కదానికే 63 సీట్లు, బీహార్‌కు 39 సీట్లు పెరుగుతాయి. ఈ విధంగా సీట్ల పంపిణీలో ఈ అసమానతలనే దక్షిణాది రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయి. తాజా జనాభా లెక్కల ప్రాతిపదికన పునర్విభజన ప్రక్రియ చేపట్టడం పట్ల వ్యక్తమవుతున్న ఈ వ్యతిరేకతకు సమాధానం గానే కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ ఏ దక్షిణాది రాష్ట్రానికీ సీట్లు తగ్గబోవనీ పైగా నిష్పత్తి సూత్రంతో పెరుగుతాయనీ పేర్కొన్నారు. అయితే ఈ ప్రకటన కూడా అస్పష్టమైందిగానే వుంది. ఎందుకంటే నిష్పత్తి సూత్రం ప్రస్తుత జనాభా లెక్కల ప్రకారం తీసుకుంటారా లేక ప్రస్తుత సీట్ల నిష్పత్తి ప్రకారమా అనే స్పష్టత లేదు. జనాభా ప్రకారమే అయ్యేట్టయితే అప్పుడు ఉత్తరాది రాష్ట్రాలకు సీట్లలో నిష్పత్తికి మించి వాటా వస్తుంది. ప్రస్తుత పరిస్థితిలో అనుసరించదగిన అత్యుత్తమ పద్ధతి ఏమంటే ప్రస్తుతం ఒక్కో రాష్ట్రానికి వున్న సీట్ల నిష్పత్తికి అనుగుణంగా పెంపుదల చేయడం. దీనివల్ల ప్రజలకు ప్రాతినిధ్యం వహించేందుకు మొత్తం సీట్ల సంఖ్య పెంచడంతో పాటు రాష్ట్రాల మధ్యలో ప్రస్తుతం వున్న సీట్ల నిష్పత్తిని కాపాడినట్లవుతుంది. జనాభా పెరుగుదల ప్రకారంగాక ఇప్పుడున్న సీట్ల కేటాయింపు మేరకే ప్రతి రాష్ట్రం అదనంగా సీట్లు పొందుతుంది. ఉదాహరణకు మొత్తం సీట్లు 800కు పెంచితే అప్పుడు తమిళనాడుకు వున్న 39 స్థానాలకు మరో 18 తోడై 57కు చేరుతుంది. ఆ విధంగా మొత్తం సీట్ల సంఖ్యలో ఇప్పుడున్న నిష్పత్తి అలాగే వుంటుంది. ఇదే ఫార్ములా ప్రకారం చేస్తే కేరళకు తొమ్మిది సీట్లు ఎక్కువగా పెరిగి 29కి చేరతాయి. ఇప్పుడు 80 స్థానాలున్న ఉత్తరప్రదేశ్‌కు 38 పెరిగి 118 అయితే...25 సీట్ల పెంపుతో బీహార్‌కు 79 అవుతాయి. ఇవి ఇప్పుడు వాటికి వున్న దామాషా కొనసాగింపే అవుతాయి. కనుక మరింత మెరుగైన ప్రాతినిధ్యం కోసం మొత్తం సీట్ల సంఖ్యను పెంచే సందర్భంలో ఏ రాష్ట్రం కూడా వున్న సీట్లను కోల్పోకుండా చూసినట్లు అవుతుంది. ఏమైనా ఈ పద్ధతిపై ఏకాభిప్రాయం కుదరని పక్షంలో వుండే ఒకే ఒక ప్రత్యామ్నాయం పునర్విభజన ప్రక్రియను మరో పాతికేళ్లు వాయిదా వేయడమే. ఈ సమస్య చర్చించేందుకూ ఒక ఉమ్మడి వైఖరికి వచ్చేందుకుగాను తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మార్చి 22న దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులూ పంజాబ్, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్ నుంచి ప్రధాన పార్టీలనూ ఆహ్వానించారు. ఈ సంయుక్త సమావేశంలో తీసుకునే వైఖరితో పునర్విభజన సమస్యకు పరిష్కారం వేగం పుంజుకోవాలి.

# సాటిలేని మేటి సంపాదకులు



మానికొండ చలపతిరావు (1908 –1983) పత్రికా రచయిత, సంపాదకుడు, గ్రంథకర్త, సాహితీవేత్త, మానవతా వాది. నిర్భయమైన, నిష్పాక్షికమైన శక్తివంతమైన, పాఠకులను ఎంతగానో ఆకట్టుకునే రచనలకు చలపతి రావు, భారత దేశంలోనే ఇంగ్లీష్ జర్నలిజంలో గొప్ప సంపాదకులుగా మిగిలి పోయారు. భారతదేశ ప్రభుత్వం ప్రెస్ కమిషన్ ఏర్పాటు చేయడానికి ఆయనే ప్రధాన కారకులు. మానికొండ చలపతి రావు1908 సంవత్సరంలో విశాఖపట్నంలో జన్మించారు. బాల్యం నుండి ఆయన జర్నలిస్టు కావాలని అనుకోలేదు. అయితే వార్తా పత్రికలను మొదటి నుండి చివరి వరకు ఆసాంతం ఇష్టంగా చదివే అలవాటు చేసుకున్నారు. ఎం.ఏ., బి.ఎల్. పట్టాలను పొంది కొంతకాలం న్యాయవాదిగా పని చేశారు. ఆయన విశాఖ పట్నంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ అధ్యక్షతన "ఎథేనియం" అనే పేరుతో సాహిత్య సాంస్కృతిక సంస్థను నెలకొల్పి తాను కార్యదర్శిగా పనిచేశారు. తర్వాత "పీపుల్స్ వాయిస్", "వీక్ ఎండ్", "హిందూస్థాన్ టైమ్స్" పత్రికలలో వేర్వేరు కాలాలలో సహాయ సంపాదకులుగా పనిచేశారు. జవహర్‌లాల్ నెహ్రూ 1938లో స్థాపించారు. జవహర్ లాల్ నెహ్రూ 1938 లో లక్నో నుండి ప్రారంభించిన "నేషనల్ హెరాల్డ్" దినపత్రికకు చలపతి రావు ను సహాయ సంపాదకునిగా నియమించారు.

అయన చిత్తశుద్ధితో, అంకిత భావంతో, రాజీ లేని, ఒత్తిళ్ళకు లొంగని శక్తివంతమైన సంపాదకీయాలు, వ్యాసాలు రాశారు. దేశంలో కొద్దిమంది జర్నలిస్టులు అటువంటి శక్తితో వ్రాయ గలిగారు, అతి తక్కువ మంది ఆయన అనుసరించిన పదబంధాలను, భాషపై పట్టును కలిగి ఉండేవారు.

నేషనల్ హెరాల్డ్ మూసి వేయడం ద్వారా ది హిందూస్తాన్ టైమ్స్‌లో అసిస్టెంట్ ఎడిటర్‌గా పని చేయడానికి ముందు స్వాతంత్ర్య పోరాటంలో ప్రెస్ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. 1946 లో అప్పటి ప్రభుత్వం మూసివేసిన తరువాత తిరిగి తెరిచినప్పుడు ఆయన నేషనల్ హెరాల్డ్ ఆఫ్ లక్నోకు సంపాదకులు అయ్యాడు. అదే పత్రికకు సంపాదకులుగా 1946 నుండి 1978 వరకు కొనసాగి నెహ్రూకు సన్నిహిత మిత్రుడై భారత దేశం లోని ప్రముఖ పత్రికా సంపాదకులుగా పేరుపొందారు. శక్తివంతమైన సంపాదకీయాలు మరియు వ్యాసాలు రాశారు. దేశంలో కొద్దిమంది జర్నలిస్టులు మాత్రమే అటువంటి శక్తితో వ్రాయ గలిగారు, తక్కువ మంది ఆ పదబంధాన్ని కలిగి ఉండేవారు. యునెస్కో ప్రెస్ నిపుణుల కమిటీలో సభ్యుడిగా పని చేశారు. ఆయన 1955 లో యుఎస్ఎస్ఆర్, పోలాండ్ మరియు యుగోస్లేవియాలో పర్యటించిన జవహర్ లాల్ నెహ్రూతో కలిసి వచ్చిన ఇండియన్ ప్రెస్ ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించారు. 1958 లో, ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో భారత దేశానికి ప్రాతినిధ్యం వహించారు. చలపతి రావు ఇంటర్నేషనల్ ప్రెస్ ఇన్స్టిట్యూట్ ఇనిషియేటింగ్ కమిటీ సభ్యులు కూడా. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (Indian Fedration of Working Journalists అనే సంస్థను వ్యవస్థీకరించి దానికి మొదటి అధ్యక్షులై, ఆ సంస్థను 1950 నుండి 1955 వరకు ట్రేడ్ యూనియన్ పద్ధతిలో నడిపి దేశంలోని పత్రికా రచయితలకు మేలైన స్థితిగతులను కల్పించడానికి ఎంతగానో పాటు పడ్డారు. 1952 లో చైనాకు భారత ప్రభుత్వ గుడ్విల్ మిషన్ సభ్యులు. ఆయన జవహర్ లాల్ నెహ్రూ, గోవింద వల్లభ పంత్ ల జీవిత్ర చరిత్రలను ఆంగ్లంలో రచించారు. ది ప్రెస్ ఇన్ ఇండియా (The Press in India) అనేది ఆయన ప్రసిద్ధిచెందిన గ్రంథం. ఆయన1983 మార్చి 25 తేదీన పరమ పదించారు.

# గడ్డం కేశవమూర్తిని సన్మానించిన ప్రెస్ క్లబ్ బాధ్యులు




హనుమకొండ, మార్చి 24(వుదయం జిల్లా ప్రతినిధి): గోవాలో జరిగిన 47వ భారత మాస్టర్స్ (వెటరన్) నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ పూర్వ అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తిని ప్రెస్ క్లబ్ బాధ్యులు సన్మానించారు. నేషనల్ బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్స్ వెటరన్ విభాగంలో 55 ప్లస్ లో గడ్డం కేశవమూర్తి గుజరాత్ , రాజస్థాన్ , జట్టు క్రీడాకారులను సునాయాసంగా ఓడించారు. జాతీయస్థాయి మెయిన్ డ్రాలో ప్రవేశించి ఝూర?ండ్ జట్టు క్రీడాకారులపై 21-13, 21-11 స్కోరుతో విజయం సాధించారు. ఆరుపదుల వయసులో మాటల్లోనే కాకుండా క్రీడల్లో కూడా అద్భుత ఫాంతో పథకం సాధించిన గడ్డం కేశవమూర్తిని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బోళ్ల అమర్ లు శాలువాకప్పి, జ్ఞాపిక అందించి సత్కరించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు మాట్లాడుతూ పూర్వ అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి సలహాలు, సూచనలు క్లబ్ కు అవసరమని, నిరంతరం జర్నలిస్టుల పక్షాన నిలుస్తూ తన వాధ్దాటితో తప్పొప్పులను నిర్భయంగా వెల్లడించే గొప్పననసున్న నాయకుడు కేశవమూర్తి అని కొనియాడారు. ఎంతో క్రమశిక్షణతో ఉంటే తప్ప 59 ఏళ్ల వయస్సులో షటిల్ ప్లేయర్ గా రాణించడం సాధ్యం కాదన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గోకారపు శ్యాం, బొడిగె శ్రీను, ఈసీ మెంబర్ దిలీప్, జర్నలిస్ట్ యూనియన్ నాయకుడు కక్కెర్ల అనిల్ కుమార్ లు పాల్గొన్నారు.

## అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్



నారాయణపేట టౌన్ మార్చ్ 24 (వుదయం ప్రతినిధి)జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ప్రారంభించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ప్రజల కోసం రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు అంబలి ఏర్పాటు చేయడం పట్ల రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. వేసవిలో వడదెబ్బ తగలకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణి కి వచ్చే ప్రజలు, మిగతా వాళ్ళు అందరూ వేసవిలో చల్లదనానికి అంబలి తాగాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో జయసుధ, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కె. సుదర్శన్ రెడ్డి, లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు ఆత్మారాం ఏడ్కే, కన్న జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా ర్యాలీ




మధిర మార్చి 24 (వుదయం ప్రతినిధి) ప్రపంచం క్షయ వ్యాధి దినం పూరష్కరించు కొని తెలంగాణ టీబీ నివారణ సంస్థ మరియు జిల్లా క్షయ నివారణ సంస్థ తరుపున జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ బానోతు కళా వతి బాయ్ ఆదేశాలు మేరకు సోమవారం ఉ దయం పీహెచ్ సి దెందుకు రు వైద్య లు డాక్టర్ పృథ్వీ రాజ్ నాయక్ మరియు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వీ వెంకటేశ్వర్లు పారా మెడికల్ సిబ్బంది సమూయుక్తఆధ్వర్యంలో పీ హెచ్ సి పరిధి లో టీబీ నివారణ ర్యాలీ నిర్వహించిప్రజలుకు అవగాహన కలిగించి కరపత్రికలు అందజేశారు ఎంతో విలువైన మందులు కేంద్రం రాష్ట్ర ప్రభుత్వం లు ద్వారా స్థానిక ఆరోగ్య సిబ్బంది ద్వారా టీబీ వ్యా ధి చోకినా వెక్తి కీ సంపూర్ణ వైద్య ము ఉచితం గా అందిస్తారని వైద్య సిబ్బంది తెలిపారు ఈ కార్యక్రమం లో పీహెచ్ సి రెండవా వైద్య రాలు డాక్టర్ దివ్య శృతి మరియు ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు

## బయోమెట్రిక్ హాజరు ప్రకారమే సిబ్బందికి వేతన చెల్లింపులు చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి మార్చి 24(వుదయం ప్రతినిధి)బయోమెట్రిక్ హాజరు ప్రకారమే సిబ్బందికి వేతన చెల్లింపులు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో అన్ని శాఖల అధికారులతో బయోమెట్రిక్ హాజరు విధానంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగుల సమయ పాలన మరింత క్రమబద్ధంగా ఉండేలా చేయడం కోసం బయోమెట్రిక్ హాజరు విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. అన్ని ప్రభుత్వ శాఖల సిబ్బంది తప్పనిసరిగా ఉదయం మరియు సాయంత్రం నిర్దేశిత సమయం ప్రకారం బయోమెట్రిక్ హాజరు నమోదు చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు తమ కార్యాలయాల్లో సిబ్బంది యొక్క బయోమెట్రిక్ హాజరును పర్యవేక్షించి, విధిగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమయాన్ని కచ్చితంగా పాటిస్తూ పనితీరును మెరుగుపరిచే విధంగా ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు. సమయ పాలన పాటించడం వలన ప్రజలకు మరింత పారదర్శకత సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో నీటి ఎద్దడి రాకుండా నివారణ చర్యలు చేపట్టండి.

**మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కె విజయ భాస్కర్.**



పరకాల మార్చి 24 (వుదయం ప్రతినిధి): జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని గ్రామాలలో రానున్న వేసవి కాలంలో ఏలాంటి నీటి ఎద్దడి రాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని పరకాల మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కె విజయ భాస్కర్ అన్నారు. పరకాల మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రత్యేక అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులు ఆర్ డబ్ల్యు యస్, విద్యుత్ శాఖ అధికారులతో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో ఎండలు విపరీతంగా పెరిగి నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉ న్నందున పంచాయతీ కార్యదర్శులు మరియు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఏలాంటి నీటి సమస్య రాకుండా చూడాలని ఆదేశించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు మాట్లాడుతూ బోర్లు చెడిపోయినా విద్యుత్ సరఫరా సమస్యలు ఉన్నా ముందస్తుగా సమాచారం ఇచ్చినట్లైతే పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళి సమస్య పరిష్కారం చేయడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యు యస్ డిప్యూటీ ఈఈ మధుకుమార్, పంచాయతీ రాజ్ డిప్యూటీ ఈఈ జయశంకర్, విద్యుత్ శాఖ ఏఈ, అన్ని గ్రామాల ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు..

# రెడ్డి సంక్షేమ సంఘం సేవలు అభినందనీయం

**: కమిషనర్ సంపత్ కుమార్, అదనపు ఎస్సై చంద్రశేఖర్**





మధిర మార్చి 24 (వుదయం ప్రతినిధి) మధిరలో వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న రెడ్డి సంక్షేమ సంఘం సేవలు అభినందనీయమని మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, మధిర టౌన్ అదనపు ఎస్సై చంద్రశేఖర్ అన్నారు. మధిర ఆర్ వి కాంప్లెక్స్ ఎదురుగా మధిర రెడ్డి సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు జంగా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని బాటసారులకు తాగునీరు అందించేందుకు రెడ్డి సంక్షేమ సంఘం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి తమ సేవా దృక్పథాన్ని చాటుకున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు జంగా నరసింహారెడ్డి టీవీ రెడ్డి, జంగా ప్రవీణ్ రెడ్డి, లక్కిరెడ్డి సుధాకర్ రెడ్డి, జంగా శ్రీనివాస్ రెడ్డి, జేవి రెడ్డి, తూమాటి నవీన్ రెడ్డి, ఎల్వి రెడ్డి,గుజ్జుల మస్తాన్ రెడ్డి,ఓబుళప్రతాపరెడ్డి లక్కిరెడ్డి శ్రీనివాస రెడ్డి ఉప్పెల సాంబిరెడ్డి, కటికల శివారెడ్డి, జొన్నల శివారెడ్డి, బొగ్గుల వెంకటనారాయణ రెడ్డి, తల్లపురెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, గంగవరపు వీరారెడ్డి, గుండా వీరారెడ్డి, బొగ్గుల భరత రెడ్డి, వేమిరెడ్డి రవీందర్ రెడ్డి, ముక్కెర రాజశేఖర్ రెడ్డి, బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, నాగం బ్రహ్మారెడ్డి లక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి శీలం జ్యోతిరెడ్డి, కృష్ణవేణి, తలపురెడ్డి సరస్వతి, నరెడ్ల భార్గవి, బొగ్గుల పద్మ, శీలం పద్మ వేమిరెడ్డి శివ లీల బుగత గంగ తదితరులు పాల్గొన్నారు.

# క్షయవ్యాధి నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**భీష్మరాజ్ ఫౌండేషన్ అధినేత రాజ్ కుమార్ రెడ్డి**



నారాయణపేట టౌన్ మార్చ్ 24 (వుదయం ప్రతినిధి) క్షయ వ్యాధి నివారణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె. రాజ్ కుమార్ రెడ్డి సూచించారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా నారాయణపేట జిల్లా వైద్య, ఆరోగ్య కేంద్రంలో సోమవారం క్షయ వ్యాధి రోగులకు వ్యాధి నివారణకు సంబంధించిన కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణకు ప్రభుత్వంతో పాటు అందరూ కృషి చేయాలని అన్నారు. క్షయ వ్యాధి బారినపడిన వారు ఎప్పటికప్పుడు వైద్యుల సలహాలు తీసుకుంటూ వ్యాధి నయం అయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అంతకుముందు రాజ్ కుమార్ రెడ్డిని డి.ఎం.హెచ్.ఓ. డాక్టర్ కె.సౌభాగ్యలక్ష్మి, వైద్యులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాఘవేందర్ రెడ్డి, సూర్యకాంత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ప్రసాద్, అధిక సంఖ్యలో పారామెడికల్ సిబ్బంది, రోగులతో పాటు కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, హన్మంత్, శ్రీనివాస్ రెడ్డి, వై.సంతోష్, నర్సింహులు, ఎం.సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# క్షయ నిర్మూలనలో అందరూ సహకరించాలి

## క్షయ రహిత జిల్లాగా చేయడమే వైద్య సిబ్బంది లక్ష్యం.




నాగర్ కర్నూల్ మార్చి24 (వుదయం ప్రతినిధి) సోమవారం నాడు జిల్లా పరిషత్ కార్యాలయ ( పాత కలెక్టరేట్) ఆవరణలో నేడు ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినం సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి గారు ప్రపంచ టిబి నిర్మూలన దిన అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. తదినంతరం అందరిచే క్షయ నిర్మూలనయే ప్రతి ఒక్క వైద్య సిబ్బంది జీవిత ఆశయమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డి. ఎం. హెచ్. ఓ గారు మాట్లాడుతూ క్ష వ్యాధి లక్షణాలు అయిన రెండు వారాల నుంచి ఎడతెరిపిలేని దగ్గు, సాయంత్రం పూట జ్వరం రావడం, బరువు మరియు ఆకలి తగ్గిపోవడం, కళ్ళేలో రక్తం పడడం తదితర లక్షణాలు, సంపూర్ణచికిత్స గురించి క్షేత్రస్థాయి వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కలిగిస్తున్నారు. ప్రధానమంత్రి టి.బి.ముక్త్ భారత్ అభియాన్ వందరోజుల నిక్షయ్ శివిర్ లో 250 క్యాంపులు నిర్వహించి 1,37,325 అనుమానితులను(మధుమేహ వ్యాధిగ్రస్తులు, పొగ తాగేవారు, క్షయవ్యాధిగ్రస్తుల కుటుంబ సభ్యులు, మద్యపానం చేసే వారు తదితర) పరీక్షించి, ఎక్స్ రే 7717 , సీబీ నాట్ కళ్లె పరీక్షలు 2061, మైక్రోస్కోపిక్ కళ్ళే పరీక్షలు 250 మందికి జరిపి కొత్తగా 511 క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి, వెంటనే చికిత్స ప్రారంభించారు. క్షయ వ్యాధి సంపూర్ణ చికిత్సతో పూర్తిగా నయమవుతుంది,క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రతినెల మంచి పౌష్టికాహారం తీసుకోవాలనీ ప్రతినెల వారి బ్యాంక్ అకౌంట్ లో వెయ్యి రూపాయలు జమ చేస్తున్నాము. కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద అపోలో హాస్పిటల్ వారు, నాట్కో ఫార్మసూటికల్ కంపెనీ వారు నిక్షయ మిత్ర గా జిల్లా కలెక్టర్ గారితో ఒప్పందం చేసుకున్నారు. ఈ రెండు సంస్థల వాళ్ళు ప్రతినెల క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్టును అందజేస్తున్నారు. వీటిని వాడడం వల్ల క్షయ వ్యాధిగ్రస్తులు తొందరగా కోలుకుంటారు. ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్య సంస్థ -అవును మనము టి .బి ని అంతం చేయగలం- అనే అంశాన్ని ప్రతిపాదించింది. ఈ వందరోజుల నిక్షయ్ శివిర్ కార్యక్రమంలో ఉత్తమ ఎస్ టి ఎల్ ఎస్ గా రాజ్ కుమార్ నాగర్ కర్నూల్ జిల్లా నుండి రీజినల్ డైరెక్టర్ డాక్టర్అనురాధ మరియు జాయింట్ డైరెక్టర్ రాజేశం గారి నుండి అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ వెంకట దాస్, ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రవికుమార్, వైద్యాధికారులు డాక్టర్ సంతోష్ అభిరామ్, డాక్టర్ వాణి, డి పి ఒ రేణయ్య,ఎం ఎల్ హెచ్ పి లు, పర్యవేక్షణ సిబ్బంది, ఎస్ టి ఎస్ శ్రీను, ఆరిఫ్ ఖాన్, ముక్తార్, ఎస్ టి ఎల్ ఎస్ రాజ్ కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ సత్యారెడ్డి, ఎన్.ఎం.లు పాల్గొన్నారు

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఉద్యమకారుల చైతన్య యాత్ర..



పరకాల మార్చి 24 (వుదయం ప్రతినిధి) తెలంగాణ ఉద్యమకారుల ఫోరం టి యు ఎఫ్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు పెద్దకోడెపాక మాజీ సర్పంచ్ ఇమ్మడిశెట్టి రవీందర్ పర్యవేక్షణలో తెలంగాణ ఉ ద్యమకారుల చైతన్య యాత్ర పరకాల నియోజకవర్గం లో రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ చీమ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొనగా స్వాగతం పలికి అంబేద్కర్ సెంటర్ నుండి అమృతం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి ఒక్క ఉద్యమకారుడికి 250 చదరపు గజాల భూమి మరియు 25 వేల రూపాయల పెన్షన్ ఇచ్చేలా రేవంత్ రెడ్డి ప్రస్తుత అసెంబ్లీ సమావేశంలో ఖచ్చితమైన ప్రకటన చేయాలని కోరారు. తెలంగాణ సాధనలో ప్రాణాలకు తెగించి ఉద్యమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కార్డలను జారీ చేయాలి. అంతేకాకుండా తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ ఉద్యమకారులు ఇమ్మడిశెట్టి రవీందర్ వరంగల్ జిల్లా కో- కన్వీనర్ దామెర మొగిలి ఆలేటి రవీందర్ అసుల సంజీవయ్య బొచ్చు కుమారు గజ్జి శంకర్ గిద్దె నూరి సురేష్ పల్లెబోయిన సారయ్య నరసింహా రాములు ఆరే సాంబ రెడ్డి గిద్దె నూరి రామన్న చల్ల శ్రీనివాసరెడ్డి రంగు మహేందర్ ఎండి రఫీ అడప ప్రభాకర్ పలువురు పాల్గొన్నారు.

## ప్రజావాణికి (56) ఫిర్యాదులు



రంగారెడ్డి జిల్లా మార్చి23(వుదయం ప్రతినిధి): సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించినప్రజావాణి కార్యక్రమానికి (56) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్సి. నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసంనిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధితశాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలనుపెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలనిఅధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ 25, ఇతర శాఖలకు 31, మొత్తం 72 దరఖస్తులు అందాయి. అనంతరం జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి జిల్లా అధికారులతో మాట్లాడుతూపదవ తరగతి పరీక్షలు ముగిసిన అనంతరం హాస్టల్స్, సంక్షేమ వసతి గృహాలలో ఉండేపిల్లలను జాగ్రత్తగా వారి ఇండ్లకు పంపించే విధంగా చర్యలు చేపట్టాలనిజిల్లా విద్యాశాఖ మరియు జిల్లా ఇంటర్మీడియట్ అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వేగవంతం చేయాలని పిడి హౌసింగ్ కు తెలిపారు. గ్రామాలలో, మున్సిపాలిటీల పరిధిలో తాగునీటి కొరత ఏర్పడకుండా చూడాలనిడీపీఓకు, మున్సిపల్ కమిషనర్లకు, మిషన్ భగీరథ అధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూఅధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండలతహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధగయాకు బయలుదేరిన బౌద్ధులు

ఆదిలాబాద్, మార్చి23(వుదయం ప్రతినిధి): నార్నూర్ మండలంలోని బౌద్ధులు సోమవారం బీహార్ రాష్ట్రంలోని బుద్ధగయాకు భారీ ఎత్తున బయలుదేరారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న మహాబోధి మహావిహార్ ను బౌద్ధ సమాజానికి తిరిగి అప్పగించాలని కోరుతూ జరుగుతున్న ముక్తి ఆందోళనానికి మద్దతుగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో సోంబాయి, రుక్మాబాయి, మీనాబాయి, కొండుబాబు, లోనాబాయి, గుణబాయి, గుణవంతరావు, శంకర్, దేవిదాస్ తదితరులున్నారు.

## అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

బోథ్, మార్చి23(వుదయం ప్రతినిధి): ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కారమయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ శ్యామలాదేవి అన్నారు. సోమవారం ఆదిలాబాద్ లోని కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె పాల్గొని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అర్జీలను పరిశీలించిన అదనపు కలెక్టర్ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

## ఫోన్ ద్వారా ప్రజల ఫిర్యాదులను స్వీకరించిన కలెక్టర్

నిర్మల్, మార్చి23(వుదయం ప్రతినిధి):అధిక ఉష్ణోగ్రతల కారణంగా నిర్మల్ జిల్లాలోని మారుమూల ప్రాంతాల ప్రజల సహాయార్థం సోమవారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన టెలిఫోన్ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రజల ఫిర్యాదులను స్వీకరించారు.

జిల్లాలోని పలువురు మారుమూల ప్రాంతాల ప్రజలు టెలిఫోన్ ప్రజావాణికి కాల్ చేసి తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవించారు.

## రేచినీలో ఇల్లు దగ్ధం

ముధోల్, మార్చి23(వుదయం ప్రతినిధి): తాండూర్ మండలంలోని రేచిని గ్రామంలో దండే మల్లన్నకు చెందిన గూనపెంకల ఇల్లు సోమవారం దగ్ధమైంది సంఘటన స్థలానికి ఫైర్ ఇంజన్ వచ్చి మటన్ ఆపివేసింది. మంటల్లో సామాను, నగదు బంగారం కాలిభూడిదయ్యాయి. ఇంట్లో ఎవరు లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. కట్టు బట్టలతో కుటుంబం. రోడ్డున పడిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, , దాతలు ఆదుకోవాలని బాధిత కుంటంబం వేడుకుంటున్నారు.

## రేషన్ కార్డు లేకున్నా అవకాశం కల్పించాలి



జయశంకర్ భూపాలపల్లి మార్చి 24(వుదయం ప్రతినిధి)తెలంగాణ ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకంలో రేషన్ కార్డు లేకున్నా అవకాశం కల్పించాలని బిజెపి పార్టీ మహాదేవపూర్ మండల అధ్యక్షుడు రాంశెట్టి మనోజ్ సోమవారం ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు. అర్హులైన నిరుద్యోగ యువతకి ఇబ్బంది లేకుండా మార్పులు చేర్పులు చేసి రాజీవ్ యువ వికాస పథకాన్ని అమలు చేయాలని కోరారు రేషన్ కార్డులలో అనేకమంది యువతీ యువకులు పేర్లు లేకుండా ఉ న్నారని రేషన్ కార్డుకు సంబంధం లేకుండా నిరుద్యోగ యువతీ యువకులకు రాజీవ్ యువ వికాసం పథకం కింద రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు అలాగే రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు రేషన్ కార్డులు మంజూరు చేయని తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టే సంక్షేమ పథకాలకు రేషన్ కార్డును పరిగణంలోకి తీసుకోవద్దని కోరారు.

## 10 పరీక్షలకు 99. 8% విద్యార్థుల హాజరు

సంగారెడ్డి, మార్చి23(వుదయం ప్రతినిధి):దవ తరగతి ఆంగ్లం పరీక్షకు 99. 8% హాజరైనట్లు జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు. మొత్తం 22, 406 మందికి 22, 362 62 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. జిల్లా పరిశీలకురాలు ఉషారాణి ఐదు, డీఈవో వెంకటేశ్వర్లు మూడు, అసిస్టెంట్ కమిషనర్ పండరీ నాయక్ ఒక పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసినట్లు పేర్కొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సర్వీస్ అవార్డు అందుకున్న కృష్ణ.



పరకాల మార్చి 24 (వుదయం ప్రతినిధి): కేఎంసిలో హనుమకొండ జిల్లా టిబి ఆఫీసర్ హిమబిందు ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ సందర్భంగా ఉత్తమ సర్వీస్ చేసినందుకుగాను రేడియోగ్రాఫర్ రసమల్ల కృష్ణ కి హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అభినందిస్తూ ఉత్తమ సర్వీస్ అవార్డు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా డి ఎం హెచ్ అప్పయ్య మరియు లలిత దేవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి (99) ఫిర్యాదులు

వేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మార్చి23(వుదయం ప్రతినిధి): ప్రజావాణిలోనే కాకుండా ఎప్పుడైన అర్జీలు ఇవ్వడానికి వచ్చే దరఖాస్తుదారలతో గౌరవంగా వ్యవహారించి దరఖాస్తులు స్వీకరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం జిల్లా అధికారులకు సూచించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు స్వీకరించారు. వేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (99) ఫిర్యాదులు అందాయన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్ ప్రజావాణిలోనే ప్రజాభవన్ లో నిర్వహించిన ప్రజావాణి దరఖాస్తులను కూడా వెంటనే పరిష్కరించాలని అధికారులను కలెక్టరు ఆదేశించారు. జిల్లా అధికారులు జాప్యం లేకుండా దరఖాస్తులను పరిష్కరించి దరఖాస్తుదారునికి సమాచారం తెలియపరచాలని జిల్లా అధికారులను కలెక్టరు ఆదేశించారు. వివిధ శాఖలలో ప్రజా సమస్యలను



సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం కల్పించడం తో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు

రాయపర్తి మార్చి 24 (వుదయం ప్రతినిధి ): మండలం, కొలన్ పల్లి,గ్రామస్తులు గత కొద్ది రోజుల క్రితం ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి కి ,తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరగా, కోలన్ పల్లి గ్రామ చిరకాల కోరికను నెరవేరుస్తూ కొల్లన్ పల్లి గ్రామం నుండి హన్మకొండ వరకు ఆర్టీసీ బస్సు పునరుద్ధరణ కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి కలిసి ప్రారంభించారు. తమ గ్రామాల నుండి బస్సు సౌకర్యం అందించినందున పణ్య నాయక్ తండా,కృష్ణపురం,వాంగ్డోత్ తండా, కాట్రపల్లి, బురహాన్ పల్లి, జయరామ్ తండా, కోలన్పల్లి ఆరెగూడెం కేశవపురం మీదుగా హన్మకొండ పట్టణం వరకు గ్రామస్తులందరూ స్థానిక ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి , తెలంగాణ రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా,బ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్ మండల పార్టీ అధ్యక్షులు,ఈదులకంటి రవీందర్ మాట్లాడుతూ గ్రామస్తుల చిరకాల స్వప్నాన్ని ఎంతోకాలంగా గ్రామస్తులు,రైతన్నలు,విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను చూసి,వారి అవసరాలు రీత్యా



బస్సు సౌకర్యాన్ని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అందించడం పట్ల గ్రామస్తులు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన స్వల్ప కాలంలోనే,ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ,అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికీ ఊతమిచ్చిందని, మహిళ సాధికారకు మొదటి ప్రాధాన్యతనిస్తూ మహాలక్ష్మి వంటి పథకాలతో ఉచిత బస్సు సౌకర్యాన్ని, అందించడమే కాకుండా, రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి, బస్సు సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ ప్రత్యేక బస్సు మండలంలోని పలు గ్రామల గుండా హన్మకొండ చేరుతుంది అని, విద్యార్థులు,దిన సరి కూలీలు ప్రజల%శీ%దురు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోపాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ టిఎం కృష్ణమాచార్యులు, మండల నాయకులు రాజేశ్వర్, గిరిగాని రాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు గుజే సుధాకర్,గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు చిలుముల్ల రాజు , గ్రామ పార్టీ యూత్ అధ్యక్షులు చిలుముల్ల రాజా శేఖర్ గ్రామ ముఖ్య నాయకులు ముక్కెర సంతోష్, గర్వందుల భాస్కర్, గౌని యాకయ్య, గాజుల నరేందర్, పొగాకు యాకన్న, కోసన సోమిరెడ్డి, గోలి వెంకట్ రెడ్డి, పోస్ట్ సోమిరెడ్డి, కాసు కుమారు, మద్దెల కొమురయ్య, చేదలు బిక్షపతి , తూల యాదగిరి, తూల బిక్షపతి, తుళ్ళ రాజు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ టిబి డే సందర్భంగా ర్యాలీ



గద్వాల మార్చి 24 (వుదయం ప్రతినిధి)జోగులంబ గద్వాల జిల్లాలో ఈరోజు విజయవంతమైన వరల్డ్ టిబి డే సందర్భంగా సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ నిజెండా ఊపి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారి డాక్టర్ ఎస్ కే సిద్దప్ప, ప్రోగ్రాం ఆఫీసర్ జి రాజు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ర్యాలీ కృష్ణవేణి చౌక్ నుండి పాత బస్టాండ్ వరకు వైద్య సిబ్బంది,

నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు, మనందరి పంతం– టీబి అంతం అని నినాదాలు ఇస్తూ ప్రజలకు టీబీ వ్యాధి నిర్మూలన గురించి అవగాహన కల్పిస్తూ పాత బస్టాండ్ వరకు కొనసాగించారు.

తదనంతరం పాత బస్టాండ్ సర్కిల్ లో టీబీ వ్యాధిపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వైద్యాధికారి, వైద్య సిబ్బంది, నర్సింగ్ కాలేజీ విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. తదనంతరం టీబీ వ్యాధి తగ్గించడంలో కృషి చేసిన వైద్యాధికారులకు వైద్య సిబ్బందికి, పాత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో మెమొంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. టీబీ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్,

ఆర్ ఎమ్ ఓ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం ఆఫీసర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ల వైద్య సిబ్బంది, మెడికల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు, అర్బన్ హెల్త్ సెంటర్ సిబ్బంది, టిబి ఎస్టిఎస్ సూపర్వైజర్లు, నర్సింగ్ కాలేజ్ స్టాఫ్, నర్సింగ్ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## టీజీబీ కిష్టాపూర్ శాఖ ద్వారా పది లక్షల రూపాయల భీమా చెక్కు అందజేత.



జన్నారం,మార్చ్ 24(వుదయం విలేకరి) జన్నారం మండలంలోని దేవునిగూడెం గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్, కిష్టాపూర్ శాఖ ఆద్వర్యంలో సోమవారం రోజున పది లక్షల రూపాయల ప్రమాద భీమా చెక్కును అందజేశారు. దేవునిగూడ గ్రామానికి చెందిన అజ్మీర రామ్ సింగ్ గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో ప్రమాదవశాత్తు మృతిచెందాడు. మృతుడు రామ్ సింగ్ భార్య అజ్మీరా రంగి కి పది లక్షల రూపాయల బీమా చెక్కును ఆదిలాబాద్ రీజనల్ మేనేజర్ దాముక ప్రభుదాస్ చేతుల మీదుగా అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిష్టాపూర్ గ్రామీణ బ్యాంకులో అకౌంట్ కలిగి ఉండి ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ 500 రూపాయలు కట్టడం వలన మృతుని కుటుంబానికి పది లక్షల రూపాయలు అందజేయడం జరిగిందని అర్హులైన ప్రతి ఖాతాదారులు ఇన్సూరెన్సులు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి రీజియానల్ మేనేజర్ తో పాటు ఎస్బిఐ జనరల్ మేనేజర్ సమీర్,తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కిష్టాపూర్ శాఖ మేనేజర్ రమణ చైతన్య,ఎ పి ఎం బుచ్చన్న, బ్యాంకు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## లక్షెట్టిపేట మున్సిపాలిటీలో తీరని సమస్యలు

### నాలుగో వార్డ్ లో డ్రైనేజీ సమస్య

### దుర్వాసనలో కాలనీవాసులు

### పట్టించుకోని అధికారులు



లక్షెట్టిపేట, మార్చి 24 (వుదయం ప్రతినిధి) నాలుగో వార్డు మహాలక్ష్మి వాడలో డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా మారింది. మురికి కాలువల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో కాలనీ వాసులకు జ్వరాలు వస్తున్నాయి. నాలుగో వార్డ్ లో కొన్ని సంవత్సరాలుగా పూడిక తీయకపోవడం వలన మురుగు నీటి ప్రవాహం ఎక్కడిక్కడే నిలిచి పోయింది. మురికి కాల్వ నుండి ఇళ్లల్లోకి, రోడ్లపైకి, తాగే బావిలో కూడా మురుగునీటి ప్రవాహం వస్తున్నాయి. దోమలకు ఆవసంగా మారింది. మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని కాలనీ ప్రజలు



ఆరోపిస్తున్నారు.



డ్రైనేజీ క్లీన్ చేయండి

బొంగోని రవి గౌడ్

డ్రైనేజ్ వ్యవస్థ అద్వానంగా మారింది. నాలుగో వార్డులో గత కొన్ని సంవత్సరాల నుండి పూడిక తీయడం లేదు. ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. పిల్లలు జ్వరాలు బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

అధికారులు సమస్య పరిష్కరించాలి

దండే వేణి గంగమ్మ

కాలనీ వాసి లక్షెట్టిపేట

పిల్లలకు జ్వరాలు వస్తున్నాయి. వాసనతో భరించలేకపోతున్నాం. కాలనీ వదిలి వెళ్లి పోయే పరిస్థితి దాపురించింది. అధికారులు స్పందించాలి.

## క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నారాయణపేట టౌన్ మార్చ్ 24 (వుదయం ప్రతినిధి) క్షయు వ్యాధిని సమూలంగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. సోమవారం ప్రపంచ క్షయు వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లోని వీసీ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్షయ నారాయణ పేటను వ్యాధి రహిత జిల్లాగా మార్చడానికి మనమంతా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో 14,707 పరీక్షలు నిర్వహించగా 903 కేసులు నమోదు కాగా వాటిలో 185 టార్గెట్ ఉన్నాయని అందులో 183 కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. టీబీ వ్యాధిని అంతం చేసేందుకు అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి సౌభాగ్య లక్ష్మి,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిష్టమ్మ సూపరింటెండెంట్ సులోచనమ్మ శ్రీధర్, భీష్మ రాజ్ ఫౌండేషన్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## 25 శాతం రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

జయశంకర్ భూపాలపల్లి మార్చి 24(వుదయం ప్రతినిధి)

ఎల్ ఆర్ ఎస్ కింద దరఖాస్తు చేసుకున్న వారికీ 25 శాతం రాయితీ ఉందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మహాదేవపూర్ మండల పంచాయతీ అధికారి ఏ. ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు మండలం లని మహాదేవపూర్, కాళేశ్వరం, మెట్ పల్లి, అంబటిపల్లి గ్రామాల ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎల్ ఎస్ ఆర్ పథకం లో పలువురు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు ఇంటి స్థలం క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకున్న వారు ఈనెల 31వ తేదీ లోపు క్రమబద్ధీకరణ చేసుకుంటే 25 శాతం రాయితీ అవకాశం ఉందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మృతునికి నివాళులుర్పించిన మాజీ సర్పంచ్, ఎంపీటీసీ

దేవరకొండ, మార్చి23(వుదయం ప్రతినిధి): చిట్యాలలో సోమవారం మాజీ సర్పంచ్ జిట్ట నగేష్, మాజీ ఎంపీటీసీ మెంబర్ గుండెబోయిన సైదులు తమ బాల్య స్నేహితుడు ఇమ్మడి శ్రవణ్ కుమార్ (50) అనారోగ్యం కారణంగా మరణించటం పట్ల సోమవారం తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. శ్రవణ్ కుమార్ మృతదేహంపై పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## కోనో కార్పస్ మొక్కలను తొలగించాలని కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన వాకర్స్ అసోసియేషన్ సభ్యులు




అలంపూర్ మార్చి 24 (వుదయం ప్రతినిధి)అయిజ మండల కేంద్రంలో ఉన్న కోనో కార్పస్ విషపు చెట్లను తొలగించాలని అయిజ మున్సిపాలిటీ కమిషనర్ సైదులు కు వాకర్స్ సభ్యులు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ చెట్ల వలన చాలా ప్రమాదకరమైన ఊపిరితిత్తుల వ్యాధులు, అస్తమా లాంటి భయంకరమైన వ్యాధులు వస్తాయని పర్యావరణవేత్తలు తెలుపుతున్నారు. గతంలో పచ్చదనం కోసం పర్యావరణం కోసం ఆ మొక్కలను అయిజ మండలంలోని రోడ్ల వెంట వెంచర్లలో ఈ చెట్లను నాటడం జరిగింది. ఈ చెట్ల నుంచి వచ్చే వాయువు ప్రమాదకరంగా ఉంటుందని వీటిని వెంటనే తొలగించవలెనిందిగా పట్టణంలోని వాకర్స్, పట్టణ ప్రజలు అఖిలపక్ష కమిటీ నాయకులు ఈరోజు స్థానిక కమిషనర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఏప్రిల్ నెలలో పూర్తిగా తొలగిస్తామని కమిషనర్ పట్టణ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగర దొడ్డి వెంకట రాములు, ఎస్పీ హనుమంతు, వాగ్ గడ్డ విష్ణు వర్ధన్ రెడ్డి, వీర శేఖర్ శెట్టి, చరణ్ రెడ్డి, తిరుపతి, నేష కొండ, నాగర్ దొడ్డి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్స్ లో ర్యాంక్ సాధించిన విద్యార్థిని సన్మానించిన బాదావత్ పూర్ణ చందర్ నాయక్



ఖానాపూర్,మార్చ్ 24(వుదయం విలేకరి) ఖానాపూర్ నియోజకవర్గం,కడం మండలంలోని చిన్న బెల్లాల్ గ్రామానికి చెందిన కిషన్ నాయక్–యమున దంపతుల కుమారుడు భూక్య శేశీ కుమార్ నాయక్ ఇటీవల వెలువడిన గ్రూప్ 2,గ్రూప్ 3 రెండు ఉద్యోగాలు సాధించడం పట్ల బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బాదావత్ పూర్ణ చందర్ నాయక్ అభినందనలు తెలియజేశారు. గ్రూప్ 3 ఎస్టి విభాగంలో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించారు. కాగా సోమవారం మధ్యాహ్నం హైదరాబాద్ వారి కార్యాలయంలో శశి కుమార్ ను శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా కష్టపడితే సరైన ఫలితం దక్కుతుందని తెలిపారు. ఖానాపూర్ నియోజకవర్గం నుండి వచ్చిన యువకుడు కొలువులు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.

## నాగార్జునసాగర్ ప్రాజెక్టు సమాచారం

నాగార్జునసాగర్, మార్చి23(వుదయం ప్రతినిధి): నాగార్జునసాగర్ ప్రాజెక్టు సమాచారాన్ని అధికారులు సోమవారం వెల్లడించారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 520.60 అడుగులుగా ఉంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతం 150.3730 టీఎంసీల నీటి నిల్వ ఉందని సోమవారం అధికారులు తెలిపారు. సాగర్కు ఇన్ఫ్లో 23183 క్యూసెక్కులు వస్తుండగా అవుట్ఫ్లో 14711 క్యూసెక్కులు ఉన్నట్లు అధికారులు వివరించారు.

## రికార్డ్ స్థాయిలో మరికల్ తై బజార్ వేలంపాట



మరికల్ మండల మార్చి23(వుదయం ప్రతినిధి): కేంద్రంలోని సోమవారం గ్రామపంచాయతీ దగ్గర తై బజార్ సోమవారం వేలంపాట నిర్వహించారు గ్రామ కార్యదర్శి శ్యామ్ సదర్ మరికల్ ఎంపిఓ పావని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు మరికల్ గ్రామానికి చెందిన 8 మంది ఈ వేలం పాటలో పోటీ పడగా వేలం పాటలో కొండేటి తిరుమలయ్య మరికల్ 11 లక్షల 50 వేల రూపాయలు వేలంపటలో దక్కించుకున్నాడు గత సంవత్సరం నాలుగు లక్షల 30 వేల రూపాయలు కాగా ఈ సంవత్సరంలో రికార్డ్ స్థాయితైవాజర్ వేలంపాట పొటా పోటీలు పాడుతూ అధికంగా కొండేటి తిరుపతయ్య దక్కించుకున్నాడు కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ యశ్వంత్ మరియు గ్రామస్తులు మహేందర్ శ్యామలప్ప చిన్నయ్య ఆంజనేయులు గోప చెన్నయ్య ఎల్లప్ప సీమ శ్రీనివాసులు సీమ చిన్న రాములు తో పటు తో పటు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఆర్ట్స్ కళాశాల లైబ్రరీకి గడియారాలు బహూకరణ!



హనుమకొండ, మార్చి 24(వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల గ్రంథాలయం( లైబ్రరీ)కి రెండు గడియారాలు బహుకరణ చేశారు. గడియారాలను లైబ్రరీలో ప్రారంభించిన కళాశాల లైబ్రేరియన్ నరసయ్య , ఆర్ట్స్ కళాశాల ఎన్జీవో సంగం అధ్యక్షుడు రాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో పనిచేసి మృతి చెందిన ఇమ్మడి ఎల్లయ్య జ్ఞాపకార్థం తన కుమారుడు రవీందర్ తన తండ్రి జ్ఞాపకార్థం లైబ్రరీ స్టాక్ రూములో, విద్యార్థుల రీడింగ్ హాల్లో వేరువేరుగా రెండు గడియారాలను బహుకరించారన్నారు. గ్రంథాలయానికి వచ్చిపోయే విద్యార్థులు, అధ్యాపకులకు టైం చూసుకోవడానికి గడియారాలు ఎంతగానో ఉపయోగపడతాయని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గడియారాలు బహుకరించిన రవీందర్ ను అధ్యాపకులు డాక్టర్ ఆదిరెడ్డి, డాక్టర్ సతీష్, బోధ నేతర సిబ్బంది సంఘం ప్రధాన కార్యదర్శి సుశీల్, ఐలయ్య ప్రకాష్, వివేక్, సుధాకర్, భాస్కర్, నిజాముద్దీన్ తదితరులు అభినందించారు.

## వాటర్ షెడ్ యాత్ర ను విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి మార్చి 24(వుదయం ప్రతినిధి) ఈ నెల 29వ తేదీన జిల్లాలో నిర్వహించే వాటర్ షెడ్ యాత్ర ను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు మందిరంలో వివిధ శాఖల అధికారులతో వాటర్ షెడ్ యాత్ర నిర్వహణపై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేసవిలో నీటి వినియోగం, భూగర్భ జలాలు పెంపొందించేందుకు ఈ నెల 22 న అదిలాబాదు లో మొదలైన యాత్ర 29వ తేదీన మన జిల్లాలో కొనసాగుతుందని తెలిపారు. జిల్లాలోని రేగొండ, పలిమల, మల్హర్ మండలాల్లోని మండలానికి రెండు గ్రామాల చొప్పున ఈ యాత్రను నిర్వహించడం జరుగుతుందన్నారు. నీటి



పరిరక్షణ, సాగునీటి వనరుల పునరుద్ధరణ లక్ష్యంగా "వాటర్ షెడ్ యాత్ర" చేపట్టడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. నీటి నిల్వలను మెరుగుపరచడం,

భూగర్భజలాలను రీఛార్జ్ చేయడం, రైతులకు నీటి సదుపాయం అందించడమే ఈ యాత్ర ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఈ వాటర్ షెడ్ యాత్రలో లైన్ డిపార్ట్ మెంటు అధికారులతో పాటు వ్యవసాయ శాఖ, విద్యాశాఖ, పంచాయితీ రాజ్, ఉద్యానవనశాఖ, భూగర్భ జల శాఖ, నీటి పారుదల శాఖ, ఆర్ డబ్ల్యూఎస్ శాఖల అధికారులు పాల్గొనాలని సూచించారు. ప్రజలలో నీటి వినియోగం గురించి అవగాహన కల్పించడం కోసం ప్రచారరథం కేటాయించిన గ్రామాలలో తిరగడం జరుగుతుందని తెలిపారు. వాటర్ షెడ్ యాత్ర నిర్వహించే గ్రామాలలో నీటి వినియోగం పై ఫోటో ఎగ్జిబిషన్,మహిళ సంఘాల ద్వారా తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన ఉంటుందని, మొక్కలు నాటడం, ఇంకుడు గుంతల నిర్మాణం, పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి పలు శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# "క్షయ" రహిత దేశం కోసం పాటుపడాలి.. డాక్టర్ శ్వేత



తుంగతుర్తి/ శాలిగౌరారం, మార్చ్ 24, (వుదయం ప్రతినిధి): ప్రపంచ టీబి (క్షయ)వ్యాధి దినోత్సవం సందర్భంగా ప్రజలలో అవగాహన కల్పించేందుకు శ్వేత, వెంకటేష్, వాసవి డాక్టర్ల ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా, శాలిగౌరారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందితో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్స్ మాట్లాడుతూ.. టీబి అనేది సైలెంట్ కిల్లరని, దీనిపై అవగాహన కల్పించినట్లయితే ప్రజలు అప్రమత్తంగా ఉంటారని, దీనిని నిర్మూలించి టీబి రహిత దేశంగా నిర్మించాలన్నది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ రాములమ్మ ,సూపర్ వైజర్ దయామని , నోడల్ పర్సన్ భాస్కర్ , హెల్త్ అసిస్టెంట్ వెంకట నారాయణ , ఏఎన్ఎంలు,సుమతి ,సువర్ణ , జయమ్మ , ఉపేంద్ర , సునిత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివపార్వతుల కళ్యాణం



నిర్మల్ జిల్లా మార్చి23(వుదయం ప్రతినిధి): నిర్మల్ పట్టణంలోని శ్రీ దత్తాత్రేయ, శివ పంచాయతన, శ్రీ యంత్రోద్ధారక ఆంజనేయ ఆలయ ప్రథమ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వేద పండితులు శివపార్వతుల కళ్యాణం, విశేష పూజలు, హోమాలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



జన్నారం, మార్చ్ 24(వుదయం విలేకరి) జన్నారం మండలంలోని తపాల్పూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో, తిమ్మాపూర్ యుపిఎస్ పాఠశాలలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా టీబీ వ్యాధి ఎలా వ్యాపిస్తుంది వ్యాధి లక్షణాలు ,రాకుండా నివారణ మార్గాలు వ్యాధి నిర్ధారణ పరీక్షలు, వ్యాధి వచ్చిన తర్వాత తీసుకోవాల్సిన మందులు పౌష్టిక ఆహార%శీ% గురించి విద్యార్థులకు తెలియజేసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సందీప్, కొల్లూరి ఆరోగ్య కార్యకర్త కమలాకర్, దుంపల తిరుపతి, తుంగూరిగోపాల్, శ్రీనివాస్, రాజిరెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆలయ స్వాగత తోరణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్ , సొంత నిధులతో నిర్మాణం



సంగారెడ్డి జిల్లా, అమీన్పూర్ మున్సిపాలిటీ మార్చి23(వుదయం ప్రతినిధి): పటాన్చెరు నియోజకవర్గంలో నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని వందనాపురి కాలనీలో గల శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం స్వాగత తోరణాన్ని సోమవారం ఉదయం ఆయన ప్రారంభించారు. సొంత నిధులతో ఆలయ ముఖద్వారం నిర్మించడం సంతోషకరంగా ఉందని ఆయన తెలిపారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు రమేష్ గౌడ్, ప్రమోద్ రెడ్డి, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్, ల, 94వ వర్ధంతి సందర్భంగా కొవ్వొత్తుల ర్యాలీ



దమ్మపేట, మార్చి23(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం ఆదివారం రాత్రి 7 గంటలకు దమ్మపేట పట్టణంలో సిపిఎం పార్టీ దమ్మపేట మండల కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్ గురు. సుఖదేవ్. ల. 94. వ వర్ధంతి సందర్భంగా కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు అంతకుముందు పార్టీ కార్యాలయం సుందరయ్య భవనంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు అధ్యక్షతన భగత్ సింగ్ రాజ్గుల్ సుకుదేవుల చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా జిల్లా కమిటీ మాజీ సభ్యులు దొడ్డ లక్ష్మీనారాయణ మొరంపూడి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ తెల్లదొరలను గడగడలాడించిన భగత్ సింగ్ స్ఫూర్తితో భవిష్యత్తు ఉద్యమాలు నిర్వహించాలని ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు రావుల శోభన్ బాబు, కొప్పుల శ్రీనివాసరావు, భోగ్యం నరసింహారావు, కొలిక్కిపోగు శ్రీనివాసరావు, మోటేపల్లి ధర్మయ్య,చెన్నుబోయిన బ్రహ్మయ్య, దాట్ల అశోక్ కుమార్, నారపోగు అనిల్ కుమార్ కొలికి పోగు ప్రశాంత్,సేలం శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు

# డంప్ యార్డు లేక పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తం

## –ధర్మపురిలో తక్షణమే డంప్ యార్డు ఏర్పాటు చేయాలి



ధర్మపురి మార్చి 24(వుదయం విలేకరి):ప్రాచీన పుణ్యక్షేత్రం నవ నారసింహ క్షేత్రాలలో ఒకటైన ధర్మపురి పుణ్యక్షేత్రంలో డంప్ యార్డ్ లేక పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని తక్షణమే డంప్ యార్డు ను ఏర్పాటు చేసి స్వచ్ఛ ధర్మపురిగా మార్చాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు గాజు భాస్కర్ ప్రభుత్వానికి సూచించారు. సోమవారం ధర్మపురి బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో అధ్యక్షుడు గాజు.భాస్కర్ డంప్ యార్డు ఏర్పాటు చేయాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రాన్ని అందజేశారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మపురి పట్టణానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తుంటారని, పట్టణంలో పెద్ద ఎత్తున చెత్త సేకరణ చేసినా దానినీ డంప్ చేసేందుకు డంప్ యార్డు లేకపోవడంతో పట్టణంలో ఎక్కడికక్కడ చెత్త నిల్వ తో దుర్గంధం వెదజల్లుతుందని ఒకవైపు కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ పేరుతో పర్యావరణ పరిరక్షణ కొరకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. తక్షణమే డంప్ యార్డు ఏర్పాటు చేసి ధర్మపురిని స్వచ్ఛ ధర్మపురి గా మార్చాలని వారు డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ బండారి లక్ష్మణ్ బెజ్జారపు లవన్ కుమార్,నలుమాసు వైకుంఠం, తిరుమందాస్ సత్యనారాయణ, దీవిటి శ్రీధర్, మండలోజి సూరజ్, బాకీ అనిల్, కాశెట్టి హరీష్, పిల్లర్ల సురేందర్, రాయల్ల రవికుమార్ సిందే, పాత నాగరాజు, ధర్మపురి పట్టణంలోని 4 ,12 డివిజన్ ప్రజలు పాల్గొన్నారు

# శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కళ్యాణోత్సవం



గుమ్మడిదల మార్చి23(వుదయం ప్రతినిధి): మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి వీరన్నగూడెంలో భద్రకాళి సమేత వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం తెల్లవారుజామున అగ్నిగుండాలు నిర్వహించగా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు.

మధ్యాహ్నం స్వామివారి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. మంగళవాయిద్యాలు, వేద మంత్రాలతో ఆలయ పరిసరాలు మారుమ్రోగాయి. ప్రత్యేక అలంకరణలో స్వామివారు భక్తులను కటాక్షించారు. భక్తుల కోసం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నూతన కమిటీ ఛైర్మన్ ప్రతాప్ రెడ్డి, కార్యదర్శి శశిధర్, ఇతర డైరెక్టర్లు వేడుకలను విజయవంతంగా నిర్వహించారు.

స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తసాంద్రతతో వీధులన్నీ హర్షధ్వానాలతో నిండిపోయాయి. ఈ పవిత్ర వేడుకను తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. స్వామివారి కృపతో గ్రామాభివృద్ధికి అన్నివిధాలా మేలు కలగాలని భక్తులు ఆకాంక్షించారు.

# ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### *బిజెపి జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్. రామచంద్రారెడ్డి*



అలంపూర్ మార్చి 24 (వుదయం ప్రతినిధి) గత పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా అయిజ పట్టణానికి విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క తన సోదరుడు మల్లు రవిని గెలిపిస్తే అయిజ పట్టణానికి విద్యాసంస్థలు, వసతి గృహాలు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఆ హామీని ఇప్పటివరకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కానీ, ఎంపీ మల్లు రవి కాని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కానీ ఎక్కడ అమలుకు ప్రయత్నాలు చేయులేదని అర్థమవుతుంది. అయిజ పట్టణంలో విద్యాసంస్థలు మరియు బాలుర పోస్ట్ మెట్రిక్ హాస్టల్ (కళాశాల వసతి గృహం) ఏర్పాటయితే సుమారు 500 మంది కాలేజీ విద్యార్థులు అయిజ పట్టణంలోని ఉండి చదువుకునే అవకాశం ఏర్పడుతుంది. అలాగే బాలికలకు కూడా పోస్టుమెట్రిక్ హాస్టల్ (కళాశాల వసతి గృహం) ఏర్పాటు చేసినట్లయితే బాల్య వివాహాలు తగ్గుతాయి. ఆడపిల్లలు చదువుకునే అవకాశాలు పెరుగుతాయి. ఒకసారి ఆలోచించండి అన్న "విద్యా దానం–మహాదానం"ఒక వెయ్యి మంది విద్యార్థులు విద్యార్థినులు చదువుకుంటే ఒక వెయ్యి పేదకుటుంబాలు బాగుపడతాయి. అయిజ పట్టణ ప్రజలకు హామీలు ఇచ్చి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడికొండ భీమ్ సేన్ రావు, మండలం బీజేపీ అధ్యక్షులు గోపాల కృష్ణ, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ప్రతీప్ స్వామి, నాగరాజు, గడిగే రఘు, లక్ష్మణ్ ఆచారి, తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాల పరిశీలన

మునుగోడు, మార్చి23(వుదయం ప్రతినిధి): దేవరకొండ పట్టణంలోని పదవ తరగతి పరీక్షా కేంద్రాలను సోమవారం ఆర్డిఓ రమణారెడ్డి పరిశీలించారు. ప్రభుత్వ బాలుర పాఠశాల, కృష్ణవేణి స్కూల్లో పరీక్ష కేంద్రాలను పరిశీలించి అక్కడి వసతులను, భద్రతను పరిశీలించారు. ఆయన వెంట సిఐ నరసింహులు తహశీల్దార్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# స్వయం శక్తితో వృద్ధిలోకి రావాలి

## బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగూరావ్ నామాజీ



నారాయణపేట టౌన్ మార్చ్ 24 (వుదయం ప్రతినిధి) యువత స్వయం శక్తితో వృద్ధిలోకి రావాలని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ,అంబాత్రక్షేత్ర స్వామి డాక్టర్ ఆది పరాశ్రీ అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో మాజీ కౌన్సిలర్ సుజాత కృష్ణ మోటార్ వాషింగ్ సెంటర్ ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగురావు నామాజీ మాట్లాడుతు యువకులు తమ కాళ్లపై తాము నిలబడే వృత్తిని ఎంచుకోవాలని అన్నారు. స్వయం ఉపాధికి కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ముద్ర యోజన కింద రుణాలు ఇస్తున్నదని అన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆది పరాశ్రి స్వామీజీ మాట్లాడుతు ప్రతి మనిషి తన స్వయం శక్తిని నమ్ముకోవాలని అన్నారు. అప్పుడే దైవశక్తి అండగా నిలుస్తుందని అభివృద్ధిలోకి వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కే. రతంగ్ పాండు రెడ్డి,జిల్లా బిజెపి అద్యక్షుడు సత్య యాదవ్,దళిత మోర్చ అధికార ప్రతినిధి ఎస్. విజయ్ కుమార్,రాష్ట్ర నాయకుడు టి. ఆశప్ప,జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములు,మున్సిపల్ మాజీ చైర్మన్ నందు నామాజీ , బిజెపి నాయకులు మిర్చి వెంకటయ్య,శ్యామ్ సుందర్ గౌడ్ ,పోశల్ వినోద్ కుమార్,సాయిబన్న,, లప్ప అశోక్,గోపాల్ యాదవ్,నక్క సత్యనారాయణ, ప్రభంజన్ తదితరులు

# దోబీ ఘూట్ స్థలంలో పార్కు ఏర్పాటు చేయాలి...



కుత్బుల్లాపూర్, మార్చి 24,(వుదయం ప్రతినిధి ),చింతల్ భగత్ సింగ్ నగర్ సర్వే నె.148 లో ఉన్న దోబీ ఘూట్ (మొగుళ్ళకుంట) ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్ను అక్రమంగా ఆక్రమించుకుని, గత సంవత్సరం నవంబర్ నుండి దాదాపు 2,000 గజాల స్థలంలో కాంగ్రెస్, టీఆర్ఎస్ నాయకుల సహకారంతో కొనుగోలు,అమ్మకాలు జరగడం, అలాగే రూముల నిర్మాణం చేపట్టడం జరిగిందని ఈ అక్రమ నిర్మాణాలపై గతంలో ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్లో ఉన్న ఈ అక్రమ నిర్మాణాలను తక్షణమే తొలగించి ఆ ప్రదేశంలో పార్కు ఏర్పాటు చేయాలని, జగద్గిరిగుట్ట పైప్లైన్ నుండి వచ్చే 30 ఫీట్ల నాలాను పునరుద్ధరించి అందమైన ప్రదేశంగా తీర్చిదిద్దాలని చింతల్ కాలనీ ప్రజలతో కలిసి డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డికి ఫిర్యాదు చేసారు. ఈ వారంలో చర్యలు తీసుకోకపోతే హైడ్రా కమిషనర్కు డిప్యూటీ కమిషనర్పై ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతల్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు సదానంద, ఆకుల సతీష్, నల్ల జై శంకర్ గౌడ్, మాజీ అధ్యక్షులు పత్తి సతీష్, డివిజన్ అధ్యక్షులు రాజేష్ చారి, జీడిమెట్ల డివిజన్ మాజీ అధ్యక్షులు పులి బలరామ్, జితేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, బిజెవైఎం అసెంబ్లీ కో–కన్వీనర్ శ్యామ్, బిజెవైఎం నాయకులు ఈశ్వర్ రెడ్డి, ఆదిత్య, రామ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్



సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు మార్చి23(వుదయం ప్రతినిధి): ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ గ్రామంలో గల శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం వార్షికోత్సవ కార్యక్రమంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన దేవాలయాల నిర్మాణాలకు సహకారం అందిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ దైవభక్తిని పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, దశరథ్ రెడ్డి, నరేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, చిన్న రాములు, గ్రామ పుర ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



సత్తుపల్లి మార్చ్ 24 (వుదయం ప్రతినిధి) వేంసూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయము వేంసూర్ నందు మండలస్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశం కార్యక్రమం నిర్వహించారు.

ఈ కమిటి ఏర్పాటుకు బాలల పరిరక్షణ విభాగము నుండి సోషల్ వర్కర్ హరిప్రసాద్ మాట్లాడుతూ 0–18 సం పిల్లలకు గాను సంబందించిన అంశములు అనగా బడి బయట పిల్లలు, బాల కార్మికులు,బాల్యవివాహములు,భిక్షాటన, దత్తత చట్టపరంగా తీసుగొనుటకు గల నియమ నిబంధనలు , అక్రమ దత్తత వల్ల కలిగే చట్టపరమైన చర్యలు గురించి తెలియ చేసారు. సీడీపీఓ కనకదుర్గ మాట్లాడుతు బాల్య వివాహం నివారణకు గాను ప్రతి గ్రామంలో అవగాహన నిర్వహిస్తున్నామని అంగన్వాడీ కేంద్ర పరిధిలో నిర్వహించే సమావేశాల్లో కూడా అవగాహన కల్పిస్తున్నామని ప్రతి ఇంటిని సందర్శిస్తు తల్లితండ్రుల వద్ద 18 సం. నిండకుండా బాలికకు వివాహము జరిపించబోము అని తెలిపారు. ఎంపీడీఓ రాజారావు మాట్లాడుతూ పంచాయతి సెక్రెటరీ లకు కూడా అవగాహన కల్పించినచొ గ్రామ స్థాయిలో ఏదేని పిల్లల ఇష్యూ ఉంటే వెంటనే అడ్రస్ చేయవచ్చు అని తెలియ చేసారు. తాసిల్దార్ బాబ్జి ప్రసాద్ మట్లాడుతు దత్తత గురించి విస్తృత ప్రచారము చేమగలరని అలాగే స్వయం సహాయక బృందంతో కూడా ఈ విషయాలు తెలిసేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజారావు తాసిల్దార్ బాబ్జి ప్రసాద్ , ఎస్సై వీరప్రసాద్ , మెడికల్ ఆఫీసర్ ఇందు ప్రియ, ఎంఈఓ వెంకటేశ్వరరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ భవాని, వసంత, కమల సార్లు మిగతా సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



గుమ్మడిదల మార్చి23(వుదయం ప్రతినిధి): మున్సిపల్ పరిధిలోని బొంతపల్లి వీరన్నగూడెం లో ప్రసిద్ధ శైవక్షేత్రం శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం నవహ్నిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులతో వేద ఆశీర్వచనం అందించి, స్వామివారి అనుగ్రహం భక్తులందరికీ లభించాలని ఆకాంక్షించారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రార్థించారు. అనంతరం అయన మాట్లాడుతూ, దేవస్థానం అభివృద్ధికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. భక్తుల సౌకర్యాల కోసం ఆలయ అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ప్రతాపరెడ్డి, ఆలయ ఈవో శశిధర్, షేక్ హుస్సేన్, స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితర భక్తులు పాల్గొన్నారు.

# ఎట్టికెలకు దమ్మపేటకు తాసిల్దార్

## బాధ్యతలు చేపట్టిన చందా నరేష్



దమ్మపేట, (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం తహసిల్దారిగా చందా నరేష్ బాధ్యతలు చేపట్టారు కొంతకాలంగా దమ్మపేట మండలంలో తాసిల్దార్ లేక రైతులు చదువుకునే విద్యార్థులు చాలా ఇబ్బందులు పడటం జరిగింది కొన్ని రోజుల క్రితం తాసిల్దార్ కార్యాలయాన్ని మంత్రి శ్రీనివాసరెడ్డి తనిఖీ నిర్వహించడంతో అనేక ప్రశ్నల మధ్య కొన్ని రోజులు డిప్యూటీ తాసిల్దార్ బాధ్యతలు నిర్వహించిన అనేక పత్రికల్లో జరిగిన అక్రమాలపై కథనాలు రావడంతో కొంతకాలం తాసిల్దారు డిప్యూటీ తాసిల్దారు లేకపోవడంతో ప్రజలు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు సోమవారం రోజు తిరిగి తాసిల్దారుగా చందా నరేష్, బాధ్యతలు చేపట్టడంతో ప్రజలకు కొంత ఉపశమనం కలిగిందని ప్రజలు చర్చించుకుంటున్నారు

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి..

## ప్రజావాణి ఫిర్యాదులు :32

## జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్




జగిత్యాల మార్చి 24 (వుదయం ప్రతినిధి) ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు వినతులను అదనపు కలెక్టర్ బిఎస్ లత తో కలసి కలెక్టర్ స్వయంగా స్వీకరించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 32 ఫిర్యాదులు వినతులు వచ్చాయని వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు అదనపు కలెక్టర్ బిఎస్ లత ఆర్డీఓ శ్రీనివాస్ కలెక్టరేట్ ఏఓ హకీమ్ వివిధ జిల్లా అధికారులు తహసీల్దార్లు కలెక్టరేట్ పర్యవేక్షకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వరి పంట మొక్కలతో కలెక్టర్ కార్యాలయం వద్ద ఆర్డీఎస్ రైతులు ధర్నా



గద్వాల మార్చి 24 (వుదయం ప్రతినిధి) అలంపూర్ నియోజకవర్గంలోని ఆర్డీఎస్ (రాజోలిబండ డైవర్షన్ స్కీం ) పరిధిలోని రైతులు వరి పంటకు సాగు నీరందక సుమారు 15,000 ఎకరాలు ఎండి పోయే పరిస్థితి ఉందని సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్ద ఎండిన వరి పంట మొక్కలతో రైతులు ధర్నాకు దిగారు. గత పదిహేను రోజులుగా వరి పంటకు కాలువల ద్వారా సాగు నీరు అందడం లేదని, సాగు నీరు లేక వరి పంట ఎండిపోయే పరిస్థితి నెలకొందని రైతులు తెలిపారు. సుమారు పన్నెండు గ్రామాల నుండి రైతులు ధర్నాలో పాల్గొన్నారు. ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకున్న పాపాన పోలేదని కనీసం జిల్లా కలెక్టర్ స్పందించి ఆర్డీఎస్ కాలువల ద్వారా సాగునీరు అందించేందుకు ప్రయత్నం చేయాలని రైతులు కోరారు. కర్ణాటక ఎగువ ప్రాజెక్ట్ నుంచి సుమారు మూడు టీఎంసీల నీరు ఆర్డీఎస్ కెనాల్ కు వదిలితే పూర్తి పంటకు సరిపోతుందని రైతులు కోరారు. లేకుంటే మాకు ఉరే శరణ్యం అంటూ రైతులు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ బియం. సంతోష్ కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నాగర్ దొడ్డి వెంకట్రాములు, కుర్వ పల్లయ్య, సీపీఐ ఆంజనేయులు, ప్రభాకర్, ఆర్డీఎస్ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన కల్లెడ రాజశేఖర్



ధర్మపురి, మార్చి 24(వుదయం విలేకరి):ధర్మపురి పురపాలక సంఘం నూతన కమిషనర్ గా కల్లెడ రాజశేఖర్ సోమవారం మున్సిపల్ కార్యాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన కమిషనర్ ఏసీబి అధికారులకు చిక్కడంతో పెగడపెల్లి ఎంపిడివో శ్రీనివాస్ రెడ్డి కి ఇన్చార్జి కమీషనర్ భాధ్యతలు అప్పగించగా ఇప్పుడు పూర్తి స్దాయి కమిషనర్ గా లక్షెట్టిపెట్ కు చెందిన కల్లెడ రాజశేఖర్ ను ప్రభుత్వం ధర్మపురి మున్సిపాలిటీ కమిషనర్ గా నియమించింది.

# నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావన...

## ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



కోరుట్ల మార్చి 24 (వుదయం ప్రతినిధి) ప్రతిసారి అసెంబ్లీలో విజ్ఞప్తి చేస్తున్న కోరుట్ల నియోజకవర్గం లోని పాఠశాల హాస్పిటల్స్ గురించి పట్టించుకోవడంలేదని కాంగ్రెస్ నాయకులు నవ్వుతున్నారని ఎప్పుడో చూసిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ స్కూల్స్ హాస్పిటల్ గురించి మాట్లాడుతున్నాడని నలుగుతున్నారని తెలిపారు మెట్పల్లి పట్టణంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ మీడియం పాఠశాల పనులు మధ్యలోనే ఆగిపోయాయని మిగతా నిధులు మంజూరు చేస్తే పూర్తిచేయాలని కోరారు

అలాగే మెట్పల్లి కోరుట్ల పట్టణాలలో గల ప్రభుత్వ ఆసుపత్రుల నిర్మాణం మధ్యలోనే ఆగిపోయిందని ప్రతిసారి అసెంబ్లీలో వివరిస్తున్న దానికి సరిపడా నిధులు మంజూరు చేయడం లేదని ఇప్పటికైనా నిధులు మంజూరు చేసి హాస్పిటల్ భవనాలను పూర్తి చేయాల్సిందిగా కోరారు కోరుట్ల మెట్పల్లి పట్టణాల్లో ఇంటిగ్రేటెడ్ మార్కెట్స్ 80 శాతం పూర్తయ్యాయని మిగతా పనులు తొందరగా పూర్తి చేయాలని కోరారు అలాగే రాష్ట్రంలోనే మొదటిసారిగా మెట్పల్లి కోరుట్ల పట్టణాలలో గల జర్నలిస్టులకు గత భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రభుత్వం ఇళ్లను నిర్మించామని అవి ఇంకా అలాట్మెంట్ కాలేదని వాటిని తొందరగా అలాట్మెంట్ అయ్యేలా చూడాలని రెవెన్యూ మినిస్టర్ను కోరినట్లు తెలిపారు ఉర్దూ మీడియం జూనియర్ లెక్చరని పోస్టులు 59 ఖాళీగా ఉన్నాయని అటెండర్ రూల్స్ 22 హెచ్2లో ఆ సీడ్స్ రిసర్వ్ అయ్యి ఉన్నాయని అవి డివిజన్ చేస్తే ఓపెన్ కేటగిరీలో మైనార్టీ సోదరులకు ఉపయోగపడతాయని తెలిపారు

# నూతన మున్సిపల్ కమిషనర్ గా మారుతి ప్రసాద్




కోరుట్ల మార్చి 24 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నూతన మున్సిపల్ కమిషనర్ గా సోమవారం మారుతి ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు

# ప్రజలకు జవాబుదారీగా పోలీస్ లు పనిచేయాలి

## జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు



గద్వాల మార్చి 24 (వుదయం ప్రతినిధి) ప్రజలకు పోలీస్ అధికారులు, సిబ్బంది జవాబుదారీగా ఉంటూ బాధ్యతతో పనిచేయాలని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన 10 మంది ఆర్జీ దారుల నుంచి డిఎస్పి మొగిలయ్య, గద్వాల్ ,ఆలంపూర్, శాంతినగర్ సర్కిల్ అధికారుల సమక్షంలో ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో పోలీస్ స్టేషన్ ఎస్సై లతో ఫోన్లో మాట్లాడి, సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని, ప్రతి కేసుపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు సమస్యలతో పోలీసు స్టేషన్ వచ్చినప్పుడు తక్షణమే స్పందించి, జవాబుదారీ గా ఉంటూ న్యాయం జరిగేలా చేసినప్పుడే పోలీసులపై నమ్మకం కలుగుతుందని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# క్షయ వ్యాధి నిర్మూలనకు వైద్యులందరూ కృషి చేయాలి!

## – జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య




హనుమకొండ, మార్చి 24(వుదయం జిల్లా ప్రతినిధి ) : క్షయ వ్యాధి నిర్మూలనకు సకాలంలో క్రమం తప్పకుండా వైద్యచికిత్స పొందడం, మందులు వాడడం ద్వారా వ్యాధిని నివారించవచ్చునని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య తెలిపారు. మార్చి,24 ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవంను పురస్కరించుకొని కాకతీయ మెడికల్ కళాశాల సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఐదు గ్రామాలను క్షయ వ్యాధి రహిత గ్రామాలుగా ప్రకటించడం జరిగిందని ఆమె తెలిపారు, క్షయ వ్యాధి నిర్మూలనకు గాను డాక్టర్లు సిఫారసు చేసిన ప్రకారం క్రమం తప్పకుండా మందులు నియోగించడంతో పాటు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించడం ద్వారా వ్యాధిని పూర్తిగా నివారించవచ్చని ఈ వ్యాధి ప్రాణాంతకమైన వ్యాధికాదని కలెక్టర్ తెలిపారు. (అవును మనం టీబి ని అంతం చేయగలం) భాగస్వాములు అందరూ సంకల్పంతో కృషి చేయడం, లోపాలను గుర్తించి సరిదిద్దడం ,మెరుగైన సేవలు అందించడం ద్వారా 2025 నాటికి టీ బి రహిత తెలంగాణ , భారతదేశం కోసం కృషి చేయడం జరుగుతున్నది. హనుమకొండ జిల్లాలోని 26 ప్రభుత్వాసుపత్రులను కలుపుకొని సేవలు అందించేందుకు గాను మూడు ట్రీట్మెంట్ యూనిట్స్ గా హనుమకొండ ,ముల్కనూరు, పరకాల లో పనిచేస్తున్నాయి వ్యాధి నిర్ధారణ, ఫాలో అప్ సేవల కోసం జిల్లాలో 6 డిజిగ్నేటెడ్ మైక్రోస్కోపిక్ కేంద్రాలు పనిచేస్తున్నాయి. జిల్లా క్షయ నివారణ కేంద్రంలో సిబి నాట్ ,ట్రూ నాట్ మిషన్స్, వ్యాధి నిర్ధారణ కోసం కాకతీయ వైద్య కళాశాలలో టీబీ కల్చర్ డిఎస్టి లేబరేటరీ పని చేస్తున్నది. ప్రతి టీబి వ్యాధిగ్రస్తునికి మంచి పోషకాహారం తీసుకు నేనెందుకు నెలకు రూపాయలు వెయ్యి రూపాయల నగదు,చికిత్స కాలంలో అతని ఖాతాలోకి జమ చేయబడుతున్నది అలాగే ఖరీదైనటువంటి మందులు పూర్తిగా ఉచితంగా అందించడం జరుగుతున్నది. 2022లో టీబి కేసుల నమోదు గతంతో పోలిస్తే 40 శాతం తగ్గినందుకుగాను జిల్లాకు సిల్వర్ మెడల్ అందించడం జరిగింది . 2024లో టీబీలక్షణములు ఉన్న 22770 మందికి గాను 20956 (92%) పరీక్షలు నిర్వహించడం జరిగింది.. టీబీ వ్యాధి నిర్ధారించిన 1848 మందికి చికిత్స అందించడం జరిగింది (హనుమకొండ ట్రీట్మెంట్ యూనిట్ పరిధిలో 1088,పరకాల ట్రీట్మెంట్ యూనిట్ పరిధిలో 237,ముల్కనూరు పరిదిలో 208)అలాగే 774 మందికి నిక్షయ్ పోషణ ద్వారావారి చికిత్స కాలంలో నెలకు వెయ్యి రూపాయల చొప్పున వారి ఖాతాలో జమ చేయడం జరిగింది .2025 జనవరి నుండి ఇప్పటివరకు 363 కేసులు గుర్తించడం జరిగింది. డాక్టర్తో పాటు వారి సహాయకులు పూర్తిగా స్వచ్ఛందంగా సేవలు అందించాలని, క్షయ నిర్మూలన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగ స్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ ప్రపంచ క్షయ వ్యాధి దినం సందర్భంగా 24 మార్చ్ సోమవారం రోజు జిల్లా కలెక్టర్ గారి ఆదేశాలకు అనుగుణంగా ఉదయం 9 గంటలకు భద్రకాళి టెంపుల్ ఆర్చ్ నుండి కాకతీయ వైద్య కళాశాల వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది.

అనంతరం వ్యాధిగ్రస్తులకు స్వచ్ఛందంగా సేవలు అందిస్తామని ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య, వైద్యదికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక



లక్షెట్టిపేట, మార్చి 24 (వుదయం ప్రతినిధి): పట్టణంలోని గురునానక్ ఫంక్షన్ హాల్లో ప్రెస్ క్లబ్ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా కొండపర్తి ప్రసన్న వ్యవహారించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యలతో పాటు జర్నలిస్టుల ఐక్యతకు, హక్కుల రక్షణకు కృషి చేయాలన్నారు. నిరంతరం ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ముందుండాలని దిశా, నిర్దేశం చేశారు. అనంతరం ప్రెస్ క్లబ్ నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా ప్రసన్నకుమార్, అధ్యక్షులుగా అల్లంపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శిగా చీకటి తిరుపతి, ఉపాధ్యక్షులుగా భైరం లింగన్న, సుద్దపల్లి వేణుగోపాల్, కోశాధికారిగా మేడి భాను చందర్, ప్రచార కార్యదర్శులుగా ఖాదీర్ ఖాన్, బోరె రమేష్, కట్ల శంకర్, సంయుక్త కార్యదర్శులుగా పెండెం రాజశేఖర్, ఫయాజోద్దీన్, శ్రీనివాస్ చీకటి సాయి కిరణ్, కోనేటి రాజు, సభ్యులుగా ఏనుముల తిరుపతి, మధు చారి, కోల సత్యం, తొగరు రాజుతో పాటు మరో పది మందిని సభ్యులుగా ఎన్నుకున్నారు.

# ప్రజావాణికి 38 ఫిర్యాదులు



గద్వాల మార్చి 24 (వుదయం ప్రతినిధి) ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వివిధ సమస్యల పరిష్కారం కోసం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు సమర్పించిన దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావులతో కలిసి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజల నుంచి మొత్తం 38 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలి



గద్వాల మార్చి 24 (వుదయం ప్రతినిధి) సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సభలో మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి దిశగా ఎదగాలని, ఉన్నత లక్ష్యాలను సాధించాలని, ఆర్థిక స్వావలంబన కలిగి ఉండాలని, పొదుపు సంఘాల మహిళలు ప్రభుత్వం అందించే అవకాశాలను పథకాలను సద్వినియోపరుచుకొని జీవితంలో ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలు సాధికారత సాధించాలని అన్నారు. ఈ సందర్భంగా మహిళలు ఆర్థికంగా బలపడాలని, వారి యొక్క చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ నర్సింగరావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు సంగీత, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాలను అకస్మిక తనిఖీ

## జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్



జగిత్యాల మార్చి 24 (వుదయం ప్రతినిధి) సోమవారం జగిత్యాల పట్టణంలోని సూర్య గ్లోబల్ ప్రైవేట్ హై స్కూల్లో జరుగుతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు పరీక్ష కేంద్రాల్లోని ఆయా రూములను సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయి పరీక్షల నిర్వహణ సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు జిల్లా విద్యా శాఖ అధికారి రాము ఎమ్మార్వో రామ్మోహన్ తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# 37వ సారీ రక్తదానం చేసిన కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు )

వరంగల్ మార్చి24 ( వుదయం ప్రతినిధి ) : బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) 37వ సారీ రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు.వరంగల్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న వరంగల్ జిల్లా ఖానాపురం మండలం రాగంపేట గ్రామానికి చెందిన కన్నె కుమారస్వామి – రామనీల దంపతులు పెద్ద కుమారుడు వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు)బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ గా ఎన్నో స్వచ్ఛంద ,సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు.రక్తదాన చైతన్య యుద్ధంలో నేను సైతం అంటూ స్వతంత్ర సమరయోధులు షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి పురస్కరించుకొని సంవేదన –2లో భాగంగా నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్ట్స్ ఆక్టివిటీస్ (నిఫా), యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో మార్చి 23, 2025 ఆదివారం యం.జి.యం హాస్పిటల్ వరంగల్ లో మెగా రక్తదాన శిబిరం లో 37వ సారి (స్విమ్మర్ రాజు) రక్తదానం చేశారు. ఈసందర్భంగా రాజు మాట్లాడుతూ

ఆలకిద్దాం , ఆలోచిద్దాం , ఆచరిద్దాం , ఆదుకుందాం , జీవిస్తూ , రక్తదానం చేద్దాం , ప్రాణదానం కల్పిద్దాం , మరణిస్తూ , నేత్రదానం చేద్దాం , ఇద్దరి అందులకు చూపునిద్దాం , శరీరదానం చేద్దాం , వైద్య విద్యకు తోడ్పడుదాం , బ్రెయిన్ డెడ్ తో అవయవదానం చేసి అభాగ్యులకు ప్రాణం పోద్దాం , రక్తదానం చెయ్యండి , ప్రాణదాతలు అవ్వండి నేను చేస్తున్న ఈ రక్తదాన చైతన్య యుద్ధ కార్యక్రమంలో భాగంగా మీ అందరి సహాయ సహకారాలతో గత 20 సంవత్సరాలు నుండి నేను స్వయంగా 37 సార్లు రక్తదానం చేయడం జరిగింది. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ , కర్ణాటక , ఢిల్లీ హర్యానా ఈ 5 రాష్ట్రాలలో 1,00,000 మందికి పైగా రక్తదానం పై అవగాహన కల్పించడం జరిగింది. నేను ఇప్పటి వరకు అత్యవసర సమయంలో ఉన్న వారి కోసం, తలసేమియా వ్యాధి తో బాధపడుతున్న చిన్నారుల కోసం ఇప్పటివరకు 69 రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది. వివిధ అత్యవసర సమయంలో ఉన్న వారికి రక్తదాతల అందరి సహకారంతో 18,035 మంది కీ ఉచితంగా రక్తం అందించడం జరిగింది. అదేవిధంగా (కోవిడ్ – 19) కరోన వ్యాధి సమయంలో ప్లాస్మాదానం పై అవగాహన కల్పించి, కరోన బారిన పడిన వారికి 235 మందికి ఉచితంగా ప్లాస్మా అందించడం జరిగింది. ఇప్పటి వరకు అవయవదానం పై 3 అవగాహన కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరిగింది.

నేను 37 సార్లు రక్తదానం చేసినందుకు గాను నా యొక్క గురువులు, వరంగల్ పోలీసు ఉన్నత అధికారులు, రాగంపేట గ్రామ ప్రజలు, నా యొక్క మిత్రులు, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులు అభినందనలు తెలియజేశారు. నాకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ, ప్రోత్సహిస్తున్న నా యొక్క కుటుంబ సభ్యులకు, వరంగల్ పోలీస్ డిపార్ట్మెంట్ అధికారులకు, నా యొక్క గురువులకు, నా యొక్క యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులకు , రక్తదాతలకు , మిత్రులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# కామ్రేడ్ బేబక్క ఆశయాలను కొనసాగిద్దాం!

## సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మండల వెంకన్న





కొత్తగూడ మార్చి 24 (వుదయం ప్రతినిధి ):సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సీనియర్ నాయకురాలు కామ్రేడ్ బేబక్క రెండవ వర్ధంతి సభ ఇడంపాక శ్రీశైలం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కొత్తగూడ సబ్ డివిజన్ కార్యదర్శి అధ్యక్షతన సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కామ్రేడ్ బేబక్క స్థూప నిర్మాణ శంకుస్థాపన గుండంపల్లి గ్రామంలో మండల వెంకన్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రజెండా నాటి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ బేబక్క సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీలో క్రియాశీలకమైన పాత్రను పోషించి ఆదివాసి గిరిజన పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం తన చివరి శ్వాస వరకు ప్రతిఘటన పోరాటంలో అగ్ర భాగాన నిలిచిందని అన్నారు. కామ్రేడ్ బేబక్క అనేక నిర్బంధాలను శత్రుదాడులను అధిగమించి నమ్మిన సిద్ధాంతం కోసం శ్రమించిన మహోన్నత వ్యక్తి కామ్రేడ్ బేబక్క పార్టీ ప్రజా సంఘాలు నిర్వహించిన ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించి ప్రజలకు పోడు భూములను పంచి, ప్రజా సమస్యలను పరిష్కరించిన చరిత్ర కామ్రేడ్ బేబక్కదని వారు అన్నారు. కామ్రేడ్ బేబక్క ఆశయ సాధనకై అందరూ ఐక్యంగా ప్రతిఘటన పోరాటాలలో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ యొక్క వర్ధంతి సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు, బుర్కా వెంకటన్న,గంగుల దయాకర్, ఎలకంటి రాజేందర్, రవికుమార్, గుండంపల్లి గ్రామస్తులు దానం నారాయణ, దానం వెంకన్న, బిట్ల నరసయ్య, బేబక్క కూతుర్లు, రమాదేవి,చండి రాణి, కృష్ణవేణి,పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం...

## : ఎం చంద్రశేఖర్ ,సిఐటియు జిల్లా నాయకులు




కుత్బుల్లాపూర్, మార్చి 24,(వుదయం ప్రతినిధి ),గత కొంతకాలంగా సిఐటియు ఆధ్వర్యంలో ఆశ వర్కర్స్ వారి సమస్యల పరిష్కారం కోసం అనేక వినతులు, నిరసనలు, ధర్నాలు, దీక్షలు చేసిన ప్రభుత్వం స్పందించకపోవడంతో 24వ తేదీ చలో మెడికల్ డైరెక్టరేట్ ఆఫీస్ ముట్టడి ని తలపెట్టారు. ఈ కార్యక్రమాన్ని భగ్నం చేయాలని పోలీస్ యంత్రాంగం శనివారం ఉదయం నుంచే ఆశలను సిఐటియు నాయకులను ఎక్కడికక్కడ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ లో నిర్బంధించారు. బాచుపల్లి మండలంలోని సిఐటియు జిల్లా నాయకులు ఎం.చంద్రశేఖర్,

ఆశా వర్కర్స్ మీనా, నాగమణిలను తెల్లవారుజామున అరెస్టు చేసి బాచుపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు చంద్రశేఖర్ మాట్లాడుతూ అక్రమ అరెస్టులు, పోలీస్ స్టేషన్ లో నిర్బంధించటం అప్రజాస్వామిక చర్యలకు పాల్పడటాన్ని ఖండించారు. కనీస వేతనం రూ.26,000 నిర్ణయించే వరకు ఈ పోరాటం ఆగదని, ఆశ వర్కర్స్ ను ఉద్యోగులుగా గుర్తించి వారికి ఈఎస్ఐ, పిఎఫ్, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, ప్రస్తుత ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్స్ వారి డిమాండ్స్ సాధన కొరకు ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాడుతున్నా ప్రభుత్వం నిర్బందానికి గురి చేస్తూ నిరంకుశ పోకడలు పోతున్నదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆశ వర్కర్స్ ల న్యాయమైన కోరికలను పరిష్కరించాలని డిమాండ్ చేసారు. అలా చేయని పక్షంలో ఆశలందరిని ఐక్యం చేసి రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# ప్రశాంతమైన వాతావరణంలో 10వ తరగతి పరీక్షలు

జయశంకర్ భూపాలపల్లి మార్చి 24(వుదయం ప్రతినిధి) జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో కొనసాగుతున్నాయని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు జిల్లాలో 3449 విద్యార్థులకు 3435 మంది విద్యార్థులు హాజరైనట్లు వారు తెలిపారు. 7 గురు విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. 7గురు విద్యార్థులకు ప్రభుత్వము ఇంగ్లీష్ పరీక్షకు మినహాయింపు ఇచ్చినట్లు తెలిపారు జిల్లా విద్య శాఖ అధికారి కాటారంలోని ఆదర్శ పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలతో పాటుగా మరియు మహదేవపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు బాలురు మరియు బాలికల పాఠశాలను సందర్శించరాని రెండు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు జిల్లాలోని పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశాయి అని వెల్లడించారు. పరీక్షా కేంద్రాలలో వైద్యము, విద్యుత్తు, రవాణా సౌకర్యము, పోలీసు బందోబస్తు తదితర మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ప్రకటలో తెలిపారు.

# ఘనంగా శివపార్వతుల కళ్యాణం

నిర్మల్ జిల్లా మార్చి23(వుదయం ప్రతినిధి): నిర్మల్ పట్టణంలోని శ్రీ దత్తాత్రేయ, శివ పంచాయతన, శ్రీ యంత్రోద్ధారక ఆంజనేయ ఆలయ ప్రథమ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వేద పండితులు శివపార్వతుల కళ్యాణం, విశేష పూజలు, హెూమాలు నిర్వహించారు.అనంతరం అన్న ప్రసాద వితరణ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆత్మ కమిటీ డైరెక్టర్లు గా ముగ్గురి ఎన్నిక



కొండపాక మార్చి23(వుదయం ప్రతినిధి): ఆత్మ కమిటీ డైరెక్టర్లు గా ఎన్నికైన ముగ్గురు వబ్బోజు వీరబ్రహ్మం, ఆకారం సరోజ, దుంపలపల్లి సరోజ శ్రీనివాస్ లను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొమ్ము విజయకుమార్. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే నియమ నిబద్ధతలకు మారుపేరని, పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు అండగా నిలబడుతుందని, దానికి నిదర్శనమే ఈ ముగ్గురికి ఆత్మ కమిటి లో డైరెక్టర్లుగా పదవులు రావడం అన్నారు. ఈ పదవులు అందించిన పార్టీ అధిష్టానం, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి , మంత్రులు కొండ సురేఖ, పొన్నం ప్రభాకర్ , శ్రీధర్ బాబు , దామోదర రాజానర్సింహా, మైనంపల్లి హనుమంత్ రావు లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపాడు కొమ్ము విజయ్ కుమార్. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు, ఐఎన్ టియుసి జిల్లా అధ్యక్షులు రవీందర్ గౌడ్, ఉపసర్పంచ్ నర్సింగారావు, నాగరాజు, కుంచెం రవి తదితరులు పాల్గొన్నారు.

# చివరి వ్యక్తి వరకు సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



కోదాడ సూర్యాపేట మార్చి 24(వుదయం) ప్రభుత్వ సంక్షేమ పథకాలు చివరి వ్యక్తి వరకు అందేలా అధికారులు నిరంతరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు.ప్రజావాణి లో భూ సమస్యలకి సంబంధించి 22 దరఖాస్తులు,డి ఆర్ డి ఎ కి 9 ధరఖాస్తులు, పంచాయతీ రాజ్ శాఖకి 6 ధరఖాస్తులు 21ధరఖాస్తులు వివిధ శాఖలకి సంబందించి వచ్చాయని మొత్తం 58 దరఖాస్తులు వచ్చాయని తదుపరి పరిశీలనకై అర్జీలను సంబంధిత అధికారులకి అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో డి ఆర్ డి ఎ పిడి వివి అప్పారావు, డి యమ్ హెచ్ ఓ అశోక్, డి పి ఓ యాదయ్య, డి ఈ ఓ అశోక్, సి పి ఓ కిషన్, సంక్షేమ అధికారులు లత, శంకర్, జగదీశ్వర్ రెడ్డి,అధికారులు, ఆశా వర్కర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేణికుంటలో చలివేంద్రం ప్రారంభించిన కార్యదర్శి వెంకటేష్.




యాదాద్రి భువనగిరి/రాజపేట, మార్చి 24 వుదయం ప్రతినిధి: రాజపేట మండలం రేణికుంట గ్రామపంచాయతీ పరిధిలో పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ సోమవారం చలివేంద్రం ప్రారంభించారు. వేసవికాలం తీవ్రతరం అవుతున్న దృష్ట్యా ప్రజల కోసం బాటసారుల కోసం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో రేణిగుంట గ్రామ ప్రజాప్రతినిధులు ప్రజలు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# కమిషనర్ను కలిసి సమస్యలు విన్నవించిన గడ్డపోతారం మున్సిపల్ వాసులు



గడ్డపోతారం మార్చి23(వుదయం ప్రతినిధి): మున్సిపాలిటీ నూతన కమిషనర్ జైత్రం నాయక్ ను గ్రామస్తులు సోమవారం కార్యాలయంలో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మండల సంఘం అధ్యక్షుడు నారా బోయిన శ్రీనివాస్ గ్రామస్తులతో కలిసి కమిషనర్ దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చి చర్చించారు. మున్సిపాలిటీలోని పలు గ్రామాలలో సీసీ కెమెరాలు మరమ్మతులకు గురయ్యాయని, అదేవిధంగా వీధిలైట్లు పనిచేయడం లేదని తెలిపారు. వేసవికాలం రావడంతో గ్రామాల్లో నీటి ఎద్దడి సమస్య నెలకొందని సమస్య పరిష్కారానికి టాంకర్లు పెట్టి నీటి సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపాలిటీలో అనుమతులకు విరుద్ధంగా చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు మద్దూరి కార్తీ క్ కరుణాకర్ గౌడ్ రాములు బాబు అశోక్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ కార్మికుల వేతనాలు 18 వేలకు పెంచాలి...

## : బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కుత్బుల్లాపూర్, మార్చి 24,(వుదయం ప్రతినిధి ),అసెంబ్లీ వేదికగా చేపట్టిన తెలంగాణ బడ్జెట్ సమావేశాల్లో పారిశుద్ధ కార్మికుల జీతభత్యాలపై టిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కార్మిక పక్షపాతిగా, మా బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ఎంతో దాతృత్వంతో నాడు పారిశుద్ధ కార్మికుల జీతాలను 7000 నుంచి 12 వేలకు పెంచగా, 2023 ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నూతన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 18 వేల రూపాయలు ఇస్తామని కార్మికులకు హామీ ఇచ్చారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే పారిశుద్ధ కార్మికుల జీతాలను 18 వేల రూపాయలకు పెంచాలని, రోడ్లను యంత్రాల ద్వారా ఊడిచేందుకు రామ్కీ సంస్థకు పనులను అప్పజెప్పినా అది ఆచరణలో సాధ్యం కాలేదు. ప్రస్తుతం రోడ్లను కార్మికులే ఊడుస్తున్నా బిల్లులు మాత్రం రాంకీకి చెల్లిస్తున్నారని తెలిపారు.

# ఉచితంగా మంచినీరు అందించడం అభినందనీయం

ఆందోల్, మార్చి23(వుదయం ప్రతినిధి): వేసవిలో ప్రజలకు ఉచితంగా మంచినీరును అందించడం అభినందనీయమని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. వాసవి మా ఇల్లు సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మంచినీటి ట్యాంకర్ ను సోమవారం ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఏడాది ఉచితంగా మంచినీరును అందిస్తున్నారని చెప్పారు.

వ్యవస్థాపకులు తోపాజి అనంత కిషన్ మాట్లాడుతూ సంగారెడ్డి, సదాశివపేట పట్టణంలో వంద రోజుల పాటు ఉచిత నీటిని అందిస్తామన్నారు.

# అసెంబ్లీలో రాజపేట మండలానికి నీటిని అందించటం కోసం ప్రస్తావించిన ప్రభుత్వ విప్ బీర్లఐలయ్య



యాదాద్రి భువనగిరి/రాజపేట, మార్చి 24 వుదయం ప్రతినిధి:రాజపేట మండలం లోని గ్రామాలకు సాగు నీటినందించేందుకు అసెంబ్లీలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రస్తావించారని కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగ పెంటయ్య గౌడ్ తెలిపారు. మల్లన్నసాగర్ నుండి రాజపేట మండలంలోని 20 గ్రామాలకు సుమారు 8 కిలోమీటర్ దూరం కాల్వను పూర్తి చేసి సాగునీరు, తాగునీరు అందించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసి కాల్వలు పూర్తిచేయాలని అసెంబ్లీ లో ప్రస్తావించినట్లు అందుకు ప్రభుత్వ విప్ ఆలేరు యం.యల్.ఏ. బీర్ల ఐలయ్య కి రాజపేట మండలం తరుపున ధన్యవాదాలు చెప్పారు. అసెంబ్లీ లో రేషన్ డీలర్ల సమస్యల పై , గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణం పై,అదేవిధంగా పలు కాల్వల మరమ్మతులు పైన లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడారన్నారు.తాగు,సాగు,నీటికోసం గంధమల్ల నిర్మాణం పనులు త్వరితగతిన ప్రారంభించాలని, ప్రసాగింస్తూ ఆలేరు నియోజకవర్గం అత్యంత వెనుకబడిన కరువు పీడిత ప్రాంతం ఇక్కడ ఎలాంటి ఉపాధి అవకాశాలు లేక అందరూ వ్యవసాయంపైనే ఆధారపడి జీవనం కొనసాగిస్తారనీ అన్నారు. సాగునీటికి తాగునీటికి తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న నేపథ్యంలో తలాపునే ఉన్న తపాసు పల్లి ,నవాబుపేట రిజర్వాయర్ నుండి రాజపేట,గుండాల మండలాలకు శాశ్వత ప్రతిపాదికన నీటి కేటాయింపు చేసి కాలువలకు మరమ్మతులు చేసి సాగునీరు అందించాలని కోరారు. ఆలేరు నియోజకవర్గానికి వరప్రదయిని అయిన గంధమల్ల రిజర్వాయర్ కు ఈ ఆర్థిక సంవత్సరంలో నిధులు కేటాయించి రిజర్వాయర్ ను తొందరగా పూర్తి చేయాలని కోరారు.రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలి.: ఎలక్షన్స్ ముందు తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్లకు హామీ ఇచ్చిన విధంగా ప్రతి డీలర్కు 5000 రూపాయల వేతనము, క్వింటాలుకు 3000 కమిషన్ ను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెల్లిస్తామని మాట ఇవ్వడం జరిగింది మేనిఫెస్టోలో పెట్టిన విధంగా వారికి ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ఈ సందర్భంగా ప్రజల పక్షాన బుడిగ పెంటయ్య గౌడ్ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు చెప్పారు.

# బిఎల్ఓల గౌరవ వేతనం వెంటనే విడుదల చేయాలి.

## ఆర్డీఓ కార్యాలయంలో ఏవోకు వినతిపత్రం. బిఎల్ఓల సంఘం అధ్యక్షుడు కుమారస్వామి.



ఖానాపురం మార్చి 24 వుదయం ప్రతినిధి.మండలంలోని 20 గ్రామ పంచాయతీల పరిధిలోని పనిచేస్తున్న బిఎల్ఓల పెండింగ్ వేతనాన్ని వెంటనే విడుదల చేయాలని ఆర్డీఓ కార్యాలయంలో ఏవో శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేసినట్లు బిఎల్ఓల సంఘం అధ్యక్షుడు కత్తి కుమారస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 14 నెలలుగా బిఎల్ఓలకు వేతనాలు చెల్లించకుండా ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తుందని తెలుపుతూ వెంటనే బిఎల్ఓల పెండింగ్ వేతనాన్ని విడుదల చేయాలని ఆర్డీఓకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేయడానికి వెళ్లగా ఆర్డీఓ సమయానికి కార్యాలయంలో లేనందున ఏఓకు వినతిపత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో బిఎల్ఓల సంఘం కార్యదర్శి కాసు యాకయ్య, ఉపాధ్యక్షులు ఐలుమల్లు సభ్యులు జి.బిక్షపతి, ఏ శ్రీను, ఎస్ రాజు, బి శంకర్, బి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

మంథని, మార్చి23(వుదయం ప్రతినిధి): ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ వేణు సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం పెద్దపల్లి సమీకృత కలక్టరేట్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ వేణు ప్రజల నుండి సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎంఎంటీఎస్ ఘటనలో పాల్పడ్డ నిందితుడికి కఠిన శిక్ష విధించాలి

ముషీరాబాద్, మార్చి23(వుదయం ప్రతినిధి): గాంధీ ఆసుపత్రిలో ఎంఎంటీఎస్ ఘటన బాధితురాలిని సోమవారం మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పరామర్శించి, మహిళా భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. “అందాల పోటీలు కాదు, భద్రత కావాలి” అని వ్యాఖ్యానించారు. బాధితురాలకు మెరుగైన వైద్యం అందించాలని, నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నేరాలను నియంత్రించాలని, బస్, రైల్వే స్టేషన్లలో మరిన్ని సీసీటీవీలు ఏర్పాటు చేయాలని సూచించారు.




# బిజినెస్





## పసిడి ప్రియులకు అలర్ట్.. తగ్గిన బంగారం ధరలు..

పసిడి, వెండి ధరలు పరుగులు పెడుతున్నాయి. కనీవినీ ఎరుగని రీతిలో ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి.. వాస్తవానికి గత కొంత కాలం నుంచి బులియన్ మార్కెట్‌లో బంగారం వెండి ధరలు భారీగా పెరిగాయి.. అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం.. ధరల్లో ప్రతిరోజు మార్పులు, చేర్పులు జరుగుతుంటాయి. పసిడి, వెండి ధరలు పరుగులు పెడుతున్నాయి. కనీవినీ ఎరుగని రీతిలో ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి.. వాస్తవానికి గత కొంత కాలం నుంచి బులియన్ మార్కెట్‌లో బంగారం వెండి ధరలు భారీగా పెరిగాయి.. అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం.. ధరల్లో ప్రతిరోజు మార్పులు, చేర్పులు జరుగుతుంటాయి.. ఒక్కోసారి ధరలు తగ్గితే.. మరికొన్నిసార్లు పెరుగుతూ వస్తుంటాయి. తాజాగా.. బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి.. 24 మార్చి 2025 సోమవారం ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా 22 క్యారెట్ల గోల్డ్ పది గ్రాముల ధర రూ.82,290 ఉండగా.. 24 క్యారెట్ల 10గ్రాముల ధర రూ.89,770 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,00,900 గా ఉంది. బంగారం పది గ్రాములపై రూ.10 మేర.. వెండి కిలోపై రూ.100 మేర ధరలు తగ్గాయి.. అయితే.. ఈ ధరలు ప్రాంతాల వారీగా మారుతుంటాయి. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.82,290, 24 క్యారెట్ల ధర రూ.89,700 గా ఉంది. విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.82,290, 24 క్యారెట్ల ధర రూ.89,700లుగా ఉంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.82,440, 24 క్యారెట్ల ధర రూ.89,970 గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.82,290, 24 క్యారెట్ల ధర రూ.89,770 గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.82,290, 24 క్యారెట్ల రేటు రూ.89,770 గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.82,290, 24 క్యారెట్ల ధర రూ.89,770 గా ఉంది.

## రికార్డు దాటిన టాటా రూఫ్‌టాప్ ఇన్‌స్టాలేషన్లు..



గృహ విద్యుత్తు దాదాపుగా ప్రతి రాష్ట్రంలోనూ వినియోగదారులకు భారంగానే మారుతోంది. ఈ నేపథ్యంలో గృహ వినియోగదారులకు పాతికేళ్ల వరకు పైసా కరెంటు బిల్లు కట్టనవసరం లేకుండా.. ఇంటికి రాయితీపై తక్కువ ఖర్చుతో సౌర విద్యుత్తు వెలుగులు పంచే ఒక పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. దీనికి అనుగుణంగానే టాటా పవర్ వారు తీసుకొచ్చిన సోలార్ పానెళ్లకు ఆదరణ పెరుగుతోంది. తాజాగా వీటి విక్రయాలు రికార్డు స్థాయిని దాటేశాయి. ఎండాకాలం రాగానే ముందుగా గుర్తొచ్చేది.. గుండె గుబేలుమనిపించేది కరెంటు చార్జీలే. దీని నుంచి కాపాడుకునేందుకు చాలా మంది సోలార్ పానెళ్ల వినియోగంపై మొగ్గు చూపుతున్నారు. సోలార్ పానెళ్ల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వాలు సైతం మద్దతునిస్తున్నాయి. అందులో భాగంగానే కేంద్రం సూర్య ఘర్ యోజన పథకాన్ని కూడా తీసుకొచ్చింది. ఇంటిపై సోలార్ పానెళ్లను వినియోగించుకునే వారికి ఏకంగా 30 నుంచి 40 శాతం సబ్సిడీ ఇస్తోంది. ఈ నేపథ్యంలో దీనిపై అవగాహన పెరిగి సోలార్ పానెళ్ల వాడకం కూడా పెరుగుతోంది. తాజాగా టాటా పవర్ సంస్థ సోలార్ పానెళ్ల విక్రయాల్లో రికార్డు క్రియేట్ చేసింది. గృహ వినియోగదారులను సౌర విద్యుత్తు వినియోగం వైపు ప్రోత్సహించి, మామూలు కరెంటు వినియోగాన్ని తగ్గించి వారికి విద్యుత్తు భారం నుంచి ఉపశమనం కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకమే రూఫ్ టాప్ సోలార్ ప్రోగ్రామ్. దీని ద్వారా ఇంటిపైన సోలార్ ప్యానెళ్లు అమర్చి పగలంతా మీరు సౌర విద్యుత్తు ఉపయోగించుకుని రాత్రి పూట మాత్రం డిస్కంలు సరఫరా చేసే విద్యుత్తును ఉపయోగించుకునేలా చేయడమే ఈ పథకం ప్రత్యేకత. టాటా పవర్ భారతదేశంలో రూఫ్‌టాప్ సోలార్ రంగంలో అద్భుతమైన మైలురాయిని సాధించింది. దేశవ్యాప్తంగా 1.5 లక్షలకు పైగా రూఫ్‌టాప్ సోలార్ ఇన్‌స్టాలేషన్లను పూర్తి చేసిన ఈ సంస్థ, మొత్తం 3 గిగావాట్ల సామర్థ్యంతో ఈ రంగంలో అగ్రగామిగా నిలిచింది. 700కు పైగా నగరాల్లో విస్తరించి, సుస్థిర భవిష్యత్తు కోసం భారత్‌ను ముందుకు నడిపిస్తూ, దేశంలోనే నంబర్ వన్ రూఫ్‌టాప్ సోలార్ ప్రొవైడర్‌గా తన స్థానాన్ని సుదృఢం చేసుకుంది. గత 10 ఏళ్లుగా బ్రిడ్జ్ టు ఇండియా గుర్తింపు పొందిన టాటా పవర్, తమ 'ఘర్ ఘర్ సోలార్' కార్యక్రమం ద్వారా ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన (పీఎంఎస్జీవై)కు భారీగా తోడ్పడుతోంది. తమిళనాడులోని అత్యాధునిక ప్లాంట్‌లో సర్టిఫికేషన్ పొందిన సోలార్ ప్యానెళ్లను తయారు చేస్తూ, ఈ పథకానికి సాధికారత కల్పిస్తోంది. ఇంకా, 25 ఏళ్ల వారంటీతో కూడిన అత్యుత్తమ నాణ్యత గల సోలార్ మాడ్యూల్స్, సులభమైన ఫైనాన్సింగ్ ఆప్షన్లతో కస్టమర్లకు అండగా నిలుస్తోంది. టాటా పవర్ సోలార్ రూఫ్‌టాప్ వ్యవస్థలు విద్యుత్ బిల్లులను 80 శాతం వరకు తగ్గించడంతో పాటు, 4-7 ఏళ్లలో పెట్టుబడిని వెనక్కి పొందే అవకాశం కల్పిస్తాయి.

## నాలుగు రోజుల్లో కొత్త బుల్లెట్ బండి లాంచ్..!



భారతదేశంలో రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్స్‌ను బుల్లెట్ బండి అని ముద్దుగా పిలుచుకుంటారు. దేశంలో వయస్సుతో సంబంధం లేకుండా రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్స్ ఫ్యాన్స్ ఉంటారంటే అతిశయోక్తి కాదు. అయితే ఇటీవల కాలంలో ఇతర కంపెనీల నుంచి వస్తున్న పోటీ నేపథ్యంలో రాయల్ ఎన్‌ఫీల్డ్ కూడా ఎప్పటికప్పుడు కొత్త బైక్స్‌ను మార్కెట్‌లో లాంచ్ చేస్తుంది. ఈ నేపథ్యంలో భారతదేశంలో మరో నాలుగు రోజుల్లో రాయల్ ఎన్‌ఫీల్డ్ 650 సీసీ క్లాసిక్ బైక్ లాంచ్ కానుంది. రాయల్ ఎన్‌ఫీల్డ్ మార్చి 27న భారతదేశంలో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న క్లాసిక్ 650ను విడుదల చేయనుంది. 650సీసీ క్రూయిజర్ బైకెన్ 650, సూపర్ మీటియర్ 650, ఇంటర్ సెప్టర్ 650, కాంటినెంటల్ జీటీ 650, బేర్ 650 తర్వాత బ్రాండ్ నుంచి రిలీజ్ అయ్యే బైక్ క్లాసిక్ 650.రాయల్ ఎన్‌ఫీల్డ్ గత సంవత్సరం కొత్త క్లాసిక్ 650ని ఆవిష్కరించింది. డిజైన్ పరంగా ఇది క్లాసిక్ 350లో మాదిరిగానే రెట్రో లుక్‌తో లాంచ్ చేసింది. రాయల్ ఎన్‌ఫీల్డ్ 650 సీసీ క్లాసిక్ బైక్‌లో 647 సీసీ, ఎయిర్/ఆయిల్-కూల్డ్, ప్యారలల్-ట్విన్ ఇంజిన్‌తో వస్తుంది. రాయల్ ఎన్‌ఫీల్డ్ 650 సీసీ క్లాసిక్ బైక్ 46.4 హెచ్‌పీ పవర్, 52.3 ఎన్ఎం గరిష్ట టార్క్ ను ఉత్పత్తి చేస్తుంది. ఈ ఇంజన్ 6 స్పీడ్ గేర్‌బాక్స్‌తో జత చేసి స్లిప్-అండ్-అసిస్ట్ క్లచ్‌తో వస్తుంది. రాయల్ ఎన్‌ఫీల్డ్ 650 క్లాసిక్ ఇంజిన్, అండర్ పిన్నింగ్‌లను షాట్గన్ 650తో పంచుకుంటుంది. ఇది ఒకే ఫ్రేమ్‌తో వస్తుంది. అలాగే ఒకేలాంటి సస్పెన్షన్ సెటప్‌ను ఉపయోగిస్తుంది. రాయల్ ఎన్‌ఫీల్డ్ 650 సీసీ క్లాసిక్ బైక్ సింగిల్ 320 ఎంఎం డిస్క్ బ్రేక్, వెనుక భాగంలో 300 ఎంఎం సింగిల్ డిస్క్ బ్రేక్స్‌తో వస్తాయి. క్లాసిక్ 650 బైక్ డ్యూయల్ ఛానల్ ఏబీఎస్‌తో ఆకట్టుకుంటుంది.

## ఐదవ అతిపెద్ద దేశంగా భారత్..




భారత ఆర్థిక వ్యవస్థ క్రమంగా బలపడుతోంది. గతంతో పోలిస్తే ఆర్థిక వృద్ధి గాడిలో పడింది. కాస్త మందగమనం ఉన్నప్పటికీ.. అనేక విషయాల్లో భారత ఆర్థిక వ్యవస్థ ముందంజలోనే ఉంది. ఈ క్రమంలో ఖీ 25లో భారతదేశ +ఞా వృద్ధి గత 10 సంవత్సరాలలో రెట్టింపు అయింది. జర్మనీ, జపాన్ తర్వాత ప్రపంచంలో +ఞా పరంగా ఐదవ అతిపెద్ద దేశంగా భారత్ నిలిచింది. భారత ఆర్థిక వ్యవస్థ క్రమంగా బలపడుతోంది. గతంతో పోలిస్తే ఆర్థిక వృద్ధి గాడిలో పడింది. కాస్త మందగమనం ఉన్నప్పటికీ.. అనేక విషయాల్లో భారత ఆర్థిక వ్యవస్థ ముందంజలోనే ఉంది. ఈ క్రమంలో ఖీ25లో భారతదేశ +ఞా వృద్ధి గత 10 సంవత్సరాలలో రెట్టింపు అయింది. 2015లో 2.1 ట్రిలియన్ డాలర్లుగా ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థ 2025 నాటికి 4.3 ట్రిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనా వేయడం జరిగింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి (×వీఖీ) విడుదల చేసిన డేటాలో ఈ సమాచారం ఇచ్చారు. ఆర్థిక వ్యవస్థ వేగంగా వృద్ధి చెందడం వల్ల, భారతదేశ +ఞా 2025లో జపాన్, 2027లో జర్మనీ కంటే ముందు వరుసలో నిలవనుంది. (×వీఖీ)డేటా ప్రకారం భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతోంది. ఇది విధాన సంస్కరణలు, బలమైన ఆర్థిక వృద్ధి కారణంగా పేర్కొంది. గత 10 సంవత్సరాలలో భారతదేశం తన స్థూల దేశీయోత్పత్తి (+ఞా )ని రెట్టింపు చేసి 105 శాతం వృద్ధిని నమోదు చేసిందని (×వీఖీ) డేటా తెలిపింది. 2015లో 2.1 ట్రిలియన్ డాటర్ల నుండి 2025లో 4.3 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. గతంలో పోల్చితే, అదే కాలంలో అమెరికా 66 శాతం, చైనా +ఞా 44 శాతం పెరిగాయి. దీంతో, భారతదేశం ఇప్పుడు యునైటెడ్ స్టేట్స్ (30.3 ట్రిలియన్ డాలర్లు), చైనా (19.5 ట్రిలియన్ డాలర్లు), జర్మనీ (4.9 ట్రిలియన్ డాలర్లు), జపాన్ (4.4 ట్రిలియన్ డాలర్లు) తర్వాత ప్రపంచంలో +ఞా పరంగా ఐదవ అతిపెద్ద దేశంగా భారత్ నిలిచింది. (×వీఖీ)డేటా ప్రకారం, గత దశాబ్దంలో జపాన్ +ఞా సున్నాగా పెరగడంతో, భారతదేశం త్వరలో జపాన్‌ను అధిగమించనుంది. గత దశాబ్దంలో యునైటెడ్ కింగ్‌డమ్ జీడీపీ 28 శాతం వృద్ధి చెందగా, ఫ్రాన్స్ జీడీపీలో 38 శాతం వృద్ధిని సాధించింది. 2015లో 2.4 ట్రిలియన్ డాలర్ల నుండి 2025 నాటికి 3.3 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. 50 శాతం కంటే ఎక్కువ +ఞా వృద్ధిని సాధించిన ఇతర అగ్ర ఆర్థిక వ్యవస్థలు రష్యా (57 శాతం), ఆస్ట్రేలియా (58 శాతం), స్పెయిన్ (50 శాతం)గా ఉన్నాయి.

## స్మార్ట్ పెన్షన్ ప్లాన్ ప్రకటించిన ఎల్ఐసీ..

భారతదేశంలో జీవిత బీమా అంటే టక్కున గుర్తు వచ్చేది లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ). దేశంలో జీవిత బీమాకు పర్యాయపదంగా ఎల్ఐసీ ఉందంటే అతిశయోక్తి కాదు. అయితే ఇటీవల కాలంలో చాలా జీవితబీమా కంపెనీలు ఎల్ఐసీకు గట్టి పోటీనిస్తున్నాయి. ముఖ్యంగా పెన్షన్ ప్లాన్స్ విషయంలో ఈ పోటీ మరీ ఎక్కువగా ఉండడంతో ఎల్ఐసీ గత నెలలో స్మార్ట్ పెన్షన్ ప్లాన్‌ను ప్రకటించింది. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ) ఈ సంవత్సరం ఫిబ్రవరిలో ఎల్ఐసీ స్మార్ట్ పెన్షన్ ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. పొదుపు, తక్షణ యాన్యుటీ ప్లాన్‌ల కోసం నాన్-పార్, నాన్-లింక్డ్ ప్లాన్‌గా పిలువబడే ఇది అనేక రకాల యాన్యుటీ ఎంపికలు ఈ ప్లాన్ ద్వారా పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఎల్ఐసీ స్మార్ట్ పెన్షన్ ప్లాన్ మల్టీ యాన్యుటీ ఎంపికలతో పాటు ఏకమొత్తం మరణ ప్రయోజనాలతో పాటు వాయిదాల రూపంలో కూడా పొందే అవకాశాన్ని కల్పిస్తుంది. పాలసీ జారీ చేసిన మూడు నెలల తర్వాత లేదా ఫ్రీ-లాక్ వ్యవధి పూర్తయిన తర్వాత రుణాలు పొందవచ్చు. పాలసీ కింద మంజూరు చేసే గరిష్ట రుణ మొత్తం, రుణంపై చెల్లించాల్సిన ప్రభావవంతమైన వార్షిక వడ్డీ మొత్తం పాలసీ కింద చెల్లించాల్సిన వార్షిక యాన్యుటీ మొత్తంలో 50 శాతానికి మించకూడదు. జాతీయ పెన్షన్ వ్యవస్థకు సభ్యత్వం పొందినవారు తక్షణ యాన్యుటీని పొందవచ్చు. ఇది పదవీ విరమణ ఆదాయానికి సజావుగా మారడానికి వీలు కల్పిస్తుంది. ఈ పథకాన్ని దివ్యాంగుల ప్రయోజనం కోసం నామినీ/ యాన్యుటెంట్‌గా కొనుగోలు చేయవచ్చు.

## ముందస్తు పన్ను చెల్లింపులకు ముగిసిన గడువు..




భారతదేశంలోని పౌరులు నిర్ణీత ఆదాయం దాటాక ఆదాయపు పన్ను చెల్లించడం తప్పనిసరి. అయితే కొంత మంది వ్యాపారస్తులు తమ వ్యాపార టర్నోవర్‌కు అనుగుణంగా ముందస్తు పన్ను చెల్లింపులు చేస్తూ ఉంటారు. కానీ ముందస్తు పన్ను చెల్లింపు గడువు మార్చి 15, 2025తో ముగిసింది. ముందస్తు పన్ను గడువు ముగియడంతో పన్ను చెల్లింపుదారులు జరిమానాలు చెల్లించాల్సి ఉంటుంది. ముందస్తు పన్ను అనేది పన్ను చెల్లింపుదారులు తమ ప్రస్తుత ఆదాయాన్ని అంచనా వేసి వారి పన్ను బాధ్యత ఒక నిర్దిష్ట పరిమితిని మించి ఉంటే ఆర్థిక సంవత్సరం అంతటా వాయిదాల రూపంలో పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ముందస్తు పన్ను గడువును పన్ను చెల్లింపుదారులు దాటితే తక్కువ చెల్లింపు లేదా గడువు తేదీలోపు ముందస్తు పన్ను వాయిదాలను చెల్లించకపోతే సెక్షన్ 234సీ కింద నెలకు 1 శాతం సాధారణ వడ్డీని చెల్లించాల్సి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అదనంగా పన్ను చెల్లింపుదారుడు ఆర్థిక సంవత్సరం చివరి నాటికి (అంటే మార్చి 31) మొత్తం పన్ను బాధ్యతలో కనీసం 90 శాతం చెల్లించడంలో విఫలమైతే వారు సెక్షన్ 234బీ కింద నెలకు మరో 1 శాతం లేదా నెలలో కొంత భాగాన్ని సాధారణ వడ్డీగా చెల్లించాల్సి ఉంటుందని చెబుతున్నారు. సెక్షన్ 234బీ, 234 సీ కింద వడ్డీని తగ్గించడానికి పన్ను చెల్లింపుదారులు ఏదైనా బకాయి ఉన్న పన్నును వీలైనంత త్వరగా చెల్లించాలని నిపుణులు చెబుతున్నారు.

కొన్ని సందర్భాల్లో పన్ను అధికారుల ఆమోదానికి లోబడి చెల్లుబాటు అయ్యే, సహేతుకమైన కారణం ఉంటే వారు వడ్డీ మాఫీ కోసం కూడా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొంటున్నారు. మార్చి 31, 2025 కి ముందు ఒకేసారి ఒకేసారి చెల్లించడం వల్ల సెక్షన్ 234బీ కింద వడ్డీని నివారించవచ్చని పేర్కొంటున్నారు. ఇలా చేస్తే ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు మొత్తం పన్ను బాధ్యతలో 90 శాతం చెల్లించినట్లే అని పేర్కొంటున్నారు. అయితే మిస్డ్ పేమెంట్ వాయిదా, వాస్తవ చెల్లింపు తేదీ మధ్య కాలానికి వడ్డీ ఇప్పటికీ వర్తిస్తుంది. పన్ను చెల్లింపుదారులు ముందస్తు పన్ను గడువును కోల్పోతే వారు సెక్షన్ 234 బీ, 234సీ కింద వడ్డీని పూర్తిగా తప్పించుకోలేరు. కానీ కొన్ని టిప్స్ తీసుకుంటే బాధ్యతను తగ్గించడంలో సహాయపడతాయి. మార్చి 31 తర్వాత సెక్షన్ 234బీ కింద వడ్డీ నెలకు 1 శాతం లేదా దానిలో కొంత భాగాన్ని వసూలు చేస్తారు.

కాబట్టి బకాయి ఉన్న పన్ను మొత్తాన్ని వెంటనే చెల్లించడం వల్ల వడ్డీ బాధ్యతను తగ్గించవచ్చు. ఆదాయపు పన్ను రిటర్న్ (ఐటీఆర్) దాఖలు చేయడానికి ముందు సెక్షన్ 140ఏ కింద స్వీయ-అంచనా పన్ను చెల్లించడం వల్ల సెక్షన్ 234బీ కింద వడ్డీని మరింత పరిమితం చేయవచ్చు. సరైన టీడీఎస్ తగ్గింపులు భవిష్యత్తు ముందస్తు పన్ను వాయిదాలను సకాలంలో చెల్లించడం వల్ల సెక్షన్లు 234బీ, 234సీ కింద భవిష్యత్తులో వడ్డీని నివారించవచ్చు.

# జాతీయం – అంతర్జాతీయం

## వాణిజ్య ఒప్పందాలు వాస్తవం
## యుఎస్‌తో బిటిఎపై విదేశాంగ మంత్రి జైశంకర్



ముంబయి : వాణిజ్య ఒప్పందాలకు సంబంధించి భారత ప్రభుత్వం ప్రస్తుతం మూడు ప్రధాన సంప్రదింపుల్లో పాల్గొంటున్నదని, వాటిలో ఒకటి యునైటెడ్ స్టేట్స్‌తో అని విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ ముంబయిలో 'బిజినెస్ టుడే మైండ్ష్ 2025' సదస్సులో చెప్పారు. 'ప్రపంచ ఆర్థిక వ్యవహారాల సంప్రదింపుల సంగతికి వచ్చినప్పుడు వాణిజ్య ఒప్పందాలు ఎల్లప్పుడూ ప్రధాన స్థానం ఆక్రమిస్తుంటాయి. ఇది ఇప్పుడు మరింతగా ఉన్నది. ఈ వాస్తవాన్ని భారత్ గుర్తించి తీరాలి. ప్రస్తుతం మేము ముఖ్యంగా మూడు ప్రధాన సంప్రంపుల్లో ఉన్నాం యూరోపియన్ యూనియన్ (ఇయు), యునైటెడ్ కింగ్‌డమ్ (యుకె)లతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు (ఎఫ్‌టిఎలు), యునైటెడ్ స్టేట్స్ (యుఎస్) ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బిటిఎ)పై చర్చలు సాగుతున్నాయి. ఈ వారమే మేము న్యూజిలాండ్‌తో కూడా సంప్రదింపులు ప్రారంభించాం.మరి కొన్ని కూడా జరగబోతున్నాయి' అని మంత్రి తెలియజేశారు. ప్రతీకార టారిఫ్‌లు విధిస్తామని యుఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదరించిన తరువాత భారత్ ప్రయోజనాలకే అగ్ర ప్రాధాన్యం ఇస్తామని కేంద్రం పునరుద్ఘాటించింది. సునిశిత టెక్నాలజీలను భారత్ పొందే విషయంలో అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకోవలసి ఉంటుందని జైశంకర్ చెప్పారు. 'భారత్ ప్రథమం' విధానాన్ని తాము అనుసరిస్తామని జైశంకర్ మరొకసారి చెప్పారు. 'వికసిత్ భారత్ లక్ష్యంగా ఈ విషయంలో భారత్ ప్రథమం దృక్పథంతో ముందుకు సాగుతాం. ఈ సంబంధాల్లో ఇప్పటి వరకు అందుకోని సామర్థ్యాలను సాధించే అవకాశం గురించి కూడా ఆలోచనలు ఉంటాయి. ఇంతకు ముందు మా ఎఫ్‌టిఎలలో చాలా వరకు ఆసియా ఆర్థిక వ్యవస్థలతో ఉన్నాయి. వాటిలో అనేకం పోటీ లక్షణంతో ఉన్నాయి. గల్ఫ్, పాశ్చాత్య ఆర్థిక వ్యవస్థలతో సంప్రదింపుల ద్వారా సమతూకం సాధించడం ఆర్థికంగా లాయకీ కావడమే కాకుండా వ్యూహాత్మకం కూడా' అని మంత్రి వివరించారు. పరస్పర ప్రయోజనకర వాణిజ్య ఒప్పందానికి వచ్చేందుకు 'వివిధ స్థాయిల్లో' యుఎస్ ప్రభుత్వంతో భారత్‌తో సంప్రదింపులు సాగిస్తూనే ఉంటుందని విదేశాంగ మంత్రిత్వశాఖ (ఎంఇఎ) అధికార ప్రతినిధి రణ్‌ధీర్‌జైశ్వాల్ శుక్రవారం తెలియజేశారు.



## .అమెరికాలో కాల్పులు
## భారత్‌కు చెందిన తండ్రీ కూతురు మృతి

వర్జీనియా : అమెరికాలోని వర్జీనియాలో ఓ దుండగుడు జరిపిన కాల్పుల్లో భారత్‌కు చెందిన తండ్రీ, కూతురు చనిపోయారు. వీరిని గుజరాత్‌కు చెందిన ప్రదీప్ పటేల్, ఉర్మిగా గుర్తించారు. ఈ క్రమంలో కాల్పులు జరిపిన నిందితుడు ఫ్రేజర్ దేవన్ వార్టన్ (44)ను అదుపులోకి తీసుకున్నట్టు వర్జీనియా పోలీసులు తెలిపారు. ప్రదీప్ పటేల్, ఆయన కూతురు ఉర్మి.. గురువారం వర్జీనియాలోని అకోమాక్ కౌంటీలో డిపార్ట్‌మెంటల్ స్టోర్‌కి వెళ్లారు. వారు స్టోర్‌లో ఉన్న సమయంలో నిందితుడు ఫ్రేజర్ దేవన్ వార్టన్ అక్కడికి వెళ్లాడు. తనకు మందు కావాలని అడగడంతో స్టోర్ సిబ్బందికి, అతడికి మధ్య వాగ్వాదం జరిగింది. అనంతరం, స్టోర్‌లో ఉన్న వర్కర్లపై నిందితుడు విచక్షణారహితంగా కాల్పులు జరిపాడు. ప్రదీప్ కుమార్ ఘటనా స్థలంలోనే మరణించగా, ఉర్మి తీవ్రగాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయినట్టు వైద్యులు తెలిపారు. అనంతరం, కాల్పులు జరిపిన ఫ్రేజర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## కెనడా ప్రధాని
## సంచలన నిర్ణయం



కెనడా : కెనడా ముందస్తు ఎన్నికలకు వెళ్లనున్నట్లు ప్రధాని మార్క్ కార్నీ సంచలన ప్రకటన చేశారు. ఏప్రిల్ 28న ముందస్తు ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన వాణిజ్య యుద్ధం, విలీన బెదిరింపుల నేపథ్యంలో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అధికారి లిబరల్ పార్టీ ఆఫ్ కెనడా, ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన కన్జర్వేటివ్ పార్టీ ఆఫ్ కెనడాల మధ్య ప్రధాన పోటీ నెలకొంది. పార్లమెంట్‌ను రద్దు చేసి ఏప్రిల్ 28న ఎన్నికలు నిర్వహించాలని గవర్నర్ జనరల్‌ను అభ్యర్థించినట్లు కార్నీ తెలిపారు. పొరుగున ఉన్న కెనడాను అమెరికాలో 51వ రాష్ట్రంగా మారుస్తానని ట్రంప్ పదే పదే హెచ్చరిస్తున్నారు. ఈ బెదిరింపులను దృష్టిలో పెట్టుకుని మార్క్ కార్నీ ఈ ముందస్తు ఎన్నికలకు వెళ్లారు. ప్రస్తుతం కెనడాలో లిబరల్ పార్టీకి మెజార్టీ ఉన్నా.. బలమైన ప్రభుత్వం ఏర్పాటు దిశగా కార్నీ ఈ నిర్ణయం తీసుకున్నారు. కెనడా ప్రధానిగా జస్టిన్ ట్రూడో వైదొలిగిన తర్వాత.. ప్రధానమంత్రి బాధ్యతలను ఆర్థిక నిపుణుడైన మార్క్ కార్నీ (60) మార్చి 14న బాధ్యతలు చేపట్టారు.

## మరి 25 ఏళ్ల పాటు
## పార్లమెంటరీ నియోజకవర్గాల స్తంభన




చెన్నై : 1971 జనాభా లెక్కల ప్రాతిపదికపై పార్లమెంటరీ నియోజకవర్గాలపై స్తంభనను మరి 25 సంవత్సరాల పాటు కొనసాగించాలని కేంద్రానికి డిఎంకె నాయకత్వంలోని సంయుక్త కార్యాచరణ కమిటీ (జెఎసి) సమావేశం శనివారం విజ్ఞప్తి చేసింది. పార్లమెంట్ సభ్యులు తమ కోర్కెలపై ఒక ఉమ్మడి వినతిపత్రాన్ని ప్రస్తుత పార్లమెంటరీ సమావేశాల సమయంలోనే ప్రధాని నరేంద్ర మోడీకి సమర్పించాలని జెఎసి సమావేశంలో నిర్ణయించింది. జెఎసి సమావేశంలో ఒక తీర్మానాన్ని కూడా ఆమోదించారు. 'న్యాయమైన రీతిలో డిలిమిటేషన్' జరిగేలా చూడాలని కోరుతూ డిఎంకె నేతృత్వంలో జెఎసిని ఏర్పాటు చేసిన విషయం విదితమే. ప్రజాస్వామ్య వ్యవస్థ 'ఉద్దేశం, లక్షణం' మెరుగుదలకు కేంద్ర ప్రభుత్వ చేపట్టే ఏ డిలిమిటేషన్ ప్రక్రియనైనా పారదర్శకంగా, అన్ని రాష్ట్రాల రాజకీయ పార్టీలు, రాష్ట్ర ప్రభుత్వాలు, ఇతర భాగస్వాములు చర్చించి , దోహదం చేసే రీతిలో నిర్వహించాలని తీర్మానం కోరింది. '42వ, 84వ, 87వ రాజ్యాంగ సవరణల వెనుక శాసనవ్యవస్థ ప్రధానోద్దేశం జనాభా నియంత్రణ చర్యలను సమర్థంగా అమలు జరిపిన రాష్ట్రాలను పరిరక్షించడం/ ప్రోత్సహించడం అయినందున, జాతీయ జనాభా క్రమబద్ధీకరణ లక్ష్యాన్ని ఇంకా సాధించనందున 1971 జనాభా లెక్కల ప్రాతిపదికపై పార్లమెంటరీ నియోజకవర్గాల స్తంభనను మరి 25 సంవత్సరాలు పొడిగించాలి' అని జెఎసి తన తీర్మానంలో సూచించింది. జనాభా నియంత్రణ కార్యక్రమాన్ని సమర్థంగా అమలు జరిపిన, తద్వారా జనాభా వాటా తగ్గిన రాష్ట్రాలను శిక్షించరాదని, ఇందు నిమిత్తం కేంద్రం అవసరమైన రాజ్యాంగ సవరణలు చేయాలని జెఎసి కోరింది. ప్రాతినిధ్య రాష్ట్రాల పార్లమెంట్ సభ్యులతో కూడిన కోర్ కమిటీ పైన పేర్కొన్న సూత్రాలకు భిన్నంగా ఏ డిలిమిటేషన్ ప్రక్రియనైనా చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం చేసే ఏ ప్రయత్నాలనైనా తిప్పికొట్టేందుకు పార్లమెంటరీ వ్యూహాలను సమన్వయం చేస్తుంది. ఎంపిల కోర్ కమిటీ పైన ప్రస్తావించిన విధంగా ఉమ్మడి వినతిపత్రాన్ని ప్రస్తుత పార్లమెంటరీ సెషన్‌లో ప్రధానికి అందజేస్తుంది' అని తీర్మానం తెలియజేసింది. సమావేశంలో ప్రాతినిధ్యం ఉన్న వివిధ రాష్ట్రాల రాజకీయ పార్టీలు ఈ అంశంపై తమ తమ రాష్ట్రాలలో సముచిత శాసనసభ తీర్మానాలు తీసుకువచ్చేందుకు ప్రయత్నించి, కేంద్ర ప్రభుత్వానికి ఆ విషయం నివేదిస్తాయని తీర్మానం తెలిపింది.

## మణిపూర్‌లో శాంతి పునరుద్ధరణలో పురోగతి



ఇంఫాల్ : మణిపూర్‌లో శాంతి పునరుద్ధరణ ప్రక్రియలో పురోగతి సాధించినట్లు, మరింత ముందుకు సాగవలసిన అవసరం ఉన్నట్లు కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ఆదివారం చెప్పారు. మణిపూర్ హైకోర్టు 12వ వార్షికోత్సవం సందర్భంగా ఇంఫాల్‌లో నిర్వహించిన ఒక కార్యక్రమం అనంతరం మేఘ్వాల్ విలేకరులతో మాట్లాడారు. 'ప్రశాంతత పునరుద్ధరణ ప్రక్రియలో మేము పురోగమించాం. ఈ విషయమై మరింత ముందుకు సాగవలసిన అవసరం ఉంది. మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించిన అనంతరం ఈ అంశంపై పార్లమెంట్ ఉభయ సభల్లో చర్చించి, శాంతి పునరుద్ధరణ ఆవశ్యకత గురించి నొక్కిచెప్పాం. అతిత్వరలో రాష్ట్రంలో తిరిగి శాంతిని నెలకొల్పడానికి కేంద్ర ప్రభుత్వం నిబద్ధమై ఉంది' అని మంత్రి తెలిపారు. హైకోర్టు వార్షికోత్సవ సభలో కేంద్ర మంత్రి ప్రసంగిస్తూ, 'మణిపూర్‌లో ప్రస్తుత శాంతి పునరుద్ధరణ ప్రక్రియ వేగం పుంజుకోవాలని ప్రార్థిస్తున్నాను. దీని వల్ల రాష్ట్రం పురోగమించి, వికసిత్ భారత్‌కు తోడ్పడగలదు' అని చెప్పారు. రాష్ట్ర గవర్నర్ అజయ్ కుమార్ భల్లా, సుప్రీం కోర్టు న్యాయమూర్తులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. జస్టిస్ వర్మ నివాసంలో నగదు స్వాధీనం వివాదంపై విలేకరుల ప్రశ్నకు కేంద్ర న్యాయ శాఖ మంత్రి సమాధానం ఇస్తూ 'సుప్రీం కోర్టు ఆ వ్యవహారాన్ని దర్యాప్తు చేస్తోంది. కమిటీ నివేదిక రానివ్వండి ఆ తరువాత మాట్లాడతాం' అని చెప్పారు. జస్టిస్ బిఆర్ గవాయ్ నేతృత్వంలో సుప్రీం కోర్టు న్యాయమూర్తుల ప్రతినిధివర్గం మణిపూర్‌లో రెండు రోజుల పర్యటనలో ఉన్నది. శనివారం వారు సహాయ శిబిరాలను సందర్శించి, అంతర్గత నిర్వాసితులతో సంభాషించారు. ఆ ప్రతినిధివర్గం చురాచంద్‌పూర్ జిల్లా లమ్కాలో మినీ సెక్రటేరియట్‌లో న్యాయ సేవల శిబిరాన్ని, వైద్య శిబిరాన్ని, న్యాయ సహాయ క్లినిక్‌ను వర్చువల్‌గా ప్రారంభించింది. మణిపూర్‌లో శాంతి పునరుద్ధరణకు సంఘటితంగా కృషి చేయవలసిందిగా ప్రజలకు జస్టిస్ గవాయ్ విజ్ఞప్తి చేశారు. ఈ ఈశాన్య రాష్ట్రంలో 'ప్రస్తుత సంక్లిష్ట దశ' కార్యనిర్వాహక వ్యవస్థ, శాసన వ్యవస్థ, న్యాయ వ్యవస్థ సాయంతో త్వరలోనే పరిసమాప్తం కాగలదనే ఆశాభావాన్ని జస్టిస్ గవాయ్ వ్యక్తం చేశారు.

## మత ఆధారిత రిజర్వేషన్లు రాజ్యాంగం ఉల్లంఘనే



బెంగళూరు: ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించాలన్న కర్నాటక ప్రభుత్వం నిర్ణయంపై చర్చ సాగుతున్న నేపథ్యంలో మతం ఆధారిత కోటాను రాజ్యాంగం అనుమతించదని ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హొసబలె ఆదివారం స్పష్టం చేశారు. అటువంటి రిజర్వేషన్లు మన రాజ్యాంగం రూపశిల్పి బిఆర్ అంబేద్కర్‌కు వ్యతిరేకమైనవేనని కూడా ఆయన అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ అత్యున్నత విధాన నిర్ణాయక విభాగం అఖిల భారతీయ ప్రతినిధి సభ (ఎబిపిఎస్) సదస్సు ముగింపు రోజు విలేకరులతో హొసబలె మాట్లాడుతూ, 'మతం ఆధారిత రిజర్వేషన్‌ను బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ఆమోదించడం లేదు. ఆ పని చేస్తున్నవారు ఎవరైనా మన రాజ్యాంగం రూపశిల్పికి వ్యతిరేకంగా వెళుతున్నట్లే' అని వ్యాఖ్యానించారు. ముస్లింల కోసం మతం ఆధారిత రిజర్వేషన్లను ప్రవేశపెట్టేందుకు గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర చేసిన యత్నాలను హైకోర్టులు, సుప్రీం కోర్టు తోసిపుచ్చాయని కూడా ఆయన వెల్లడించారు. అటువంటి కోటా కోసం నిబంధనలను కోర్టులు తిరస్కరించాయని హొసబలె స్పష్టం చేశారు. మహారాష్ట్రలో 17వ శతాబ్దపు మొగల్ చక్రవర్తి ఔరంగజేబు సమాధిపై వివాదం గురించిన ప్రశ్నకు హొసబలె సమాధానం ఇస్తూ, ఔరంగజేబును ఒక ఐకన్‌ను చేశారని, సామాజిక సామరస్యంలో విశ్వాసం ఉన్న అతని సోదరుడు దారా షికోహ్‌ను అలా చేయలేదని చెప్పారు. భారత విలువలకు వ్యతిరేకంగా సాగిన వారిని ఐకన్‌లను చేశారని ఆయన ఆరోపించారు. బ్రిటిష్‌వారిని ప్రతిఘటించినవారిని కాకుండా వారిపై పోరాడినవారిని స్వాతంత్ర్య యోధులుగా పేర్కొన్నారని కూడా ఆయన అన్నారు. మొగల్ చక్రవర్తి అక్బర్‌పై పోరాడినందుకు రాజపుత్రుల రాజు మహారాణా ప్రతాప్ వంటి ప్రముఖులను హొసబలె కొనియాడారు. 'ఆక్రమణ మనస్తత్వం'తో ఉన్నవారు భారత్‌కు ముప్పు కలిగిస్తున్నారని ఆర్‌ఎస్‌ఎస్ నేత అన్నారు. 'భారతీయ విలువలను మన్నించేవారికి మనం దన్నుగా ఉండాలి' అనిహొసబలె సూచించారు.

## అమెరికా చట్టాలకు భారతీయ విద్యార్థులు లోబడి ఉండాలి

న్యూఢిల్లీ: అమెరికా అధ్యక్షునిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టిన తరువాత సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా వలసదారులపై ఆయన ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ నేపథ్యంలో అమెరికాలో చదువుకుంటున్న భారతీయ విద్యార్థులకు కేంద్రం కీలక సూచనలు చేసింది. వీసాలు, వలస విధానాలపై నిర్ణయాలు ఆయా దేశాల విచక్షణాధికారాలకు సంబంధించినవని, వాటిని పాటించవలసిన బాధ్యత విద్యార్థులపై ఉంటుందని ప్రభుత్వం తెలిపింది. అమెరికా చట్టాలకులోబడి అక్కడ చదువుకుంటున్న భారతీయ విద్యార్థులు ఉండాలని కేంద్రం సూచించింది. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా అమెరికాలోని భారత ఎంబసీ, కాన్సులేట్ కార్యాలయాలు సాయం అందిస్తాయని కేంద్రం తెలియజేసింది. విదేశీయులు మన దేశానికి వచ్చినప్పుడు మన చట్టాలు, నిబంధనలకు కట్టుబడి ఉండాలని మనం భావిస్తామని, అదే విధంగా మన పౌరులు విదేశాల్లో ఉన్నప్పుడు ఆయా దేశాల చట్టాలు, నిబంధనలను పాటించాలని విదేశాంగ శాఖ కార్యదర్శి రణ్‌ధీర్ జైశ్వాల్ తెలిపారు. చట్టవిరుద్ధ నిరసనలను అనుమతించే కాలేజీలకు, యూనివర్శిటీలకు ఫెడరల్ నిధులను నిలిపివేస్తామని,

ఆందోళనలకు పాల్పడేవారిని జైలుకు లేదా వారి స్వదేశానికి పంపించడం జరుగుతుందని ట్రంప్ ఇటీవల హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే అక్కడ చదువుకుంటున్న విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం కీలక సూచనలు చేసింది.

## పార్లమెంట్ లో 'జడ్జి నగదు వ్యవహారం'పై వాయిదా తీర్మానం



న్యూఢిల్లీ: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల 9వ రోజు ప్రారంభమైయ్యాయి. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి ఇంట్లో దొరికిన నగదు వ్యవహారంపై కాంగ్రెస్ ఎంపీలు వాయిదా తీర్మాన నోటీసులు ఇచ్చారు. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ తన నివాసం నుంచి నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఆయనపై చర్చ జరపాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ఎంపీలు మాణికం ఠాగూర్, రేణుకా చౌదరి సోమవారం పార్లమెంటులో వాయిదా తీర్మాన నోటీసులు ఇచ్చారు. ఈ విషయంపై ప్రభుత్వం వివరణ, హామీ ఇవ్వాలని వారు తమ నోటీసులో కోరారు. ఈ అంశాన్ని పూర్తిగా చర్చించి,

భారతదేశ ప్రజలకు నిజం వెల్లడించడం చాలా అవసరం అని నోటీసులో పేర్కొన్నారు.జాతీయ న్యాయ నియామకాల కమిషన్ (ఎన్జేఎసి) చట్టంపై ఈరోజు ఉదయం 11.30 గంటలకు సభా నాయకుడు జె.పి. నడ్డా, ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గేతో రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధంఖర్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎన్జేఎసి చట్టంపై నిర్మాణాత్మక చర్చను నిర్వహించనున్నారు. రాజ్యసభలో సోమవారం బ్యాంకింగ్ చట్టాల (సవరణ) బిల్లు %-% 2024ను చేపట్టే అవకాశం ఉంది. నేడు లోక్‌సభలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆర్థిక బిల్లు – 2025ను పరిగణనలోకి తీసుకోవాలని ప్రతిపాదించనున్నారు.

## ముంబయిలోని నివాస భవనంలో అగ్నిప్రమాదం

ముంబయి: ముంబయిలోని విద్యావిహార్ ప్రాంతంలోని 13 అంతస్తుల నివాస భవనంలో సోమవారం ఉదయం అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఒక సెక్యూరిటీ గార్డు మృతి చెందగా, మరొక వ్యక్తి గాయపడ్డాడని ఒక అధికారులు తెలిపారు. విద్యావిహార్ స్టేషన్ ఎదురుగా ఉన్న నాథని రోడ్‌లో ఉన్న తక్షశిల కో–ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలో తెల్లవారుజామున 4.35 గంటలకు మంటలు చెలరేగాయని అగ్నిమాపక అధికారి తెలిపారు. భవనంలోని మొదటి, రెండవ అంతస్తులు మంటల్లో చెలరేగాయని ఆయన తెలిపారు. 15 నుండి 20 మందిని సురక్షితంగా రక్షించినట్లు ఆయన వెల్లడించారు. ఇద్దరు సెక్యూరిటీ గార్డులు గాయపడి రాజవాడి ఆసుపత్రికి తరలించగా, వారిలో ఒకరు ఉదయ్ గంగన్ (43) మరణించినట్లు ప్రకటించారు. మృతుడు 100 శాతం కాలిన గాయాలతో మరణించాడని అధికారి తెలిపారు. మాతో వ్యక్తి సభాజిత్ యాదవ్ (52) 25 నుండి 30 శాతం కాలిన గాయాలతో బాధపడుతున్నాడని, ఆయన చికిత్స పొందుతున్నాడని ఆయన చెప్పారు. మంటలు ఉదయం 7.33 గంటలకు అదుపులోకి తీసుకువచ్చామని అధికారి తెలిపారు. అగ్నిప్రమాదానికి కారణం ఇంకా తెలియరాలేదు.

## అమృత్‌సర్‌లో హిమాచల్ బస్సుల ధ్వంసం

అమృత్‌సర్ : హిమాచల్‌ప్రదేశ్ ఆర్‌టిసి (హెచ్‌ఆర్‌టిసి)కి చెందిన నాలుగు బస్సులను ధ్వంసం చేయడంతోపాటు ఖలిస్తానీ అనుకూల నినాదాలను రాసిన ఘటన పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో శనివారం చోటు చేసుకుంది. అమృత్‌సర్ బస్టాండ్‌లోని ఇంటర్ స్టేట్ బస్ టెర్మినల్‌లో బస్సులు నిలిపిఉన్న సమయంలో ఈ ఘటన జరిగింది. హెచ్‌ఆర్‌టిసి డివిజనల్ మేనేజర్ రాజ్‌కుమార్ పాఠక్ మాట్లాడుతూ ధ్వంసమైన బస్సులు బిలాస్‌పూర్, డెహ్రా, ఉనాకు వెళ్లాల్సి ఉందని చెప్పారు. రాష్ట్రంలోని మొహాలీ జిల్లా ఖరార్‌లో గుర్తుతెలియని వ్యక్తులు హెచ్‌ఆర్‌టిసి బస్సులను ధ్వంసం చేసిన కొన్ని రోజుల తరువాత అదే తరహా ఘటన జరగడం పట్ల హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. తమ ప్రయాణికుల భద్రత, బస్సుల రక్షణకు పంజాబ్ ప్రభుత్వం హామీ ఇచ్చేవరకూ రాత్రి పూట బస్సులను పార్క్ చేయబోమని హిమాచల్ ప్రదేశ్ ఉపముఖ్యమంత్రి ముఖేష్ అగ్నిహోత్రి ప్రకటించారు. కులు జిల్లా మణికరణ్ బారియర్ వద్ద ఇటీవల ఇరు రాష్ట్రాల యువకుల మధ్య వాగ్వాదం తరువాత ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు.

# చక్కని ఆరోగ్యం

## వేసవికాలంలో తమలపాకులు తింటే అనారోగ్యాలు పరార్..!!



భారతీయ హిందూ సంప్రదాయంలో తమలపాకులకు ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. ముఖ్యంగా దేవుడి పూజలో ఎక్కువగా ఉపయోగిస్తారు.. ఆరవ శతాబ్దానికి చెందిన స్కందపురాణంలో కూడా గుండె ఆకారంలో ఉండే ఈ తమలపాకు ప్రస్తావన ఉండడం గమనార్హం.. ఈ తమలపాకు ఎలా ఉద్భవించింది అంటే సముద్ర మంథనం జరిగే సమయంలో దేవతలు, అసురులు అమృతం కోసం ప్రయత్నం చేస్తున్నప్పుడు లక్ష్మీదేవి కంటే ముందు ఈ తమలపాకు బయటకు వచ్చిందని పురాణాలు చెబుతున్నాయి. హిందూ సంప్రదాయంలో తమలపాకులతో చేసే కిల్లీ లు భోజనం తర్వాత ఖచ్చితంగా తీసుకోవాలని చెబుతారు. అందుకే ఎక్కడైనా ఫంక్షన్ లు, పెళ్లిళ్ల ఇతరత్రా కార్యక్రమాలు జరిగినప్పుడు కచ్చితంగా భోజనం తర్వాత తమలపాకులతో తయారుచేసిన కిల్లీ లను ఇస్తూ ఉంటారు.. ఆయుర్వేదం ప్రకారం తమలపాకులు అలాగే తమలపాకులతో తయారుచేసిన కిల్లి తినడం వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు కలుగుతాయి. తమలపాకుల లో అధిక నీటి శాతం ఉండి, తక్కువ కేలరీలు ఉంటాయి. అంతేకాదు కొవ్వులు కూడా తక్కువ స్థాయిలో ఉండి పరిమితమైన ప్రోటీన్లను కూడా కలిగి ఉంటాయి. ఇక తమలపాకుల లో విటమిన్ ఎ , విటమిన్ బి 1, విటమిన్ బి టు, పొటాషియం, ఐయోడిన్, నికోటినిక్ యాసిడ్ వంటి పోషకాలు ఎక్కువగా లభిస్తాయి. వీటిని తినడం వల్ల దగ్గు, తలనొప్పి, కడుపు ఉబ్బరం, కీళ్లనొప్పులు, అనోరెక్సియా వంటి వ్యాధులను దూరం చేసుకోవచ్చు. శరీరంలోని ఏదైనా భాగంలో నొప్పి లేదా వాపు వచ్చినప్పుడు తమలపాకుల వల్ల మంచి ప్రయోజనం కలుగుతుంది. శీతాకాలంలో అలాగే వేసవి కాలంలో వచ్చే కఫం వంటి సమస్యలకు మంచి చికిత్స అని చెప్పవచ్చు. ముఖ్యంగా మనకు క్యాల్షియం, విటమిన్ సి, నియాసిన్ , థయామిన్, రిబోఫ్లేవిన్ వంటి పోషకాలు కూడా పుష్కలంగా లభిస్తాయి. పాన్ లడ్డుగా అయినా తయారు చేసుకొని తినవచ్చు లేదా కిల్లి గా అయినాసరే తయారు చేసుకొని తినవచ్చు. మరీ ముఖ్యంగా వేసవికాలంలో తమలపాకులు తినడం వల్ల అనారోగ్య సమస్యలు కూడా దూరమవుతాయి.

## పచ్చి మామిడికాయలను తప్పనిసరిగా తినాల్సిందే..

### ఎన్నో లాభాలను పొందవచ్చు..!



ప్రతి ఏడాదిలాగానే ఈసారి కూడా వేసవి మండే ఎండలను మోసుకుని వచ్చింది. ఈ క్రమంలోనే వేసవి తాపానికి ప్రజలు అల్లాడిపోతున్నారు.

శరీరాన్ని చల్లబరుచుకునే మార్గాల వైపు చూస్తున్నారు. ఇక వేసవిలో మనకు ముందుగా లభించేవి మామిడికాయలు. ఈ సీజన్‌లో మనకు ఎక్కడ చూసినా ఇవే కనిపిస్తాయి. పసుపు, ఎరుపు రంగుల్లో ఉండే అనేక రకాల వెరైటీలకు చెందిన మామిడి పండ్లు మనకు లభిస్తుంటాయి. అయితే కేవలం మామిడి పండ్లే కాదు.. పచ్చి మామిడి కాయలను కూడా చాలా మంది ఇష్టంగా తింటుంటారు. పచ్చి మామిడి కాయలను తినడం వల్ల కూడా మనకు అనేక లాభాలు కలుగుతాయి. వీటిని తింటే ఎలాంటి ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.

1. వేసవి కాలంలో మన శరీరం డీహైడ్రేషన్ బారిన పడకుండా పచ్చి మామిడి కాయ జ్యూస్ కాపాడుతుంది. మన శరీరం సోడియం క్లోరైడ్ , ఐరన్ ను కోల్పోకుండా ఇది సహాయపడుతుంది. వేసవి కాలంలో ఎండ దెబ్బ వల్ల వచ్చే సమస్యలను తగ్గిస్తుంది. వ్యాయామం చేసిన తరువాత మంచి రిఫ్రెష్‌మెంట్ డ్రింక్‌లా పనిచేస్తుంది. పచ్చిమామిడి కాయ జ్యూస్‌ను తాగితే శరీరంలోని ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. డీహైడ్రేషన్, ఎండదెబ్బ బారిన పడకుండా ఉంటారు. వేసవి తాపం తగ్గుతుంది.

2. పచ్చి మామిడి కాయల్లో విటమిన్ సి, ఇ, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. అందువల్ల వీటిని తింటే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు, జ్వరం సమస్యల నుంచి విముక్తి పొందవచ్చు. వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లు రాకుండా అడ్డుకోవచ్చు.

3. పచ్చి మామిడి కాయల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. అజీర్ణం, మలబద్దకం, గ్యాస్ వంటి సమస్యలు తగ్గుతాయి.

4. పచ్చి మామిడికాయల్లో మాంగిఫెరిన్ అనే యాంటీ ఆక్సిడెంట్‌తోపాటు మెగ్నిషియం అధికంగా ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యాన్ని పరిరక్షిస్తుంది. కనుక హార్ట్ ఎటాక్‌లు రాకుండా గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

5. పచ్చి మామిడి కాయల్లో పాలిఫినాల్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి క్యాన్సర్ రాకుండా చూస్తాయి. వాపులను తగ్గిస్తాయి. కణాలను సురక్షితంగా ఉంచుతాయి.

6. పచ్చి మామిడి కాయల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది దంతాలు, చిగుళ్ల సమస్యలను తగ్గిస్తుంది. చిగుళ్ల నుంచి కారే రక్త స్రావం తగ్గుతుంది. అలాగే రక్తహీనత నుంచి బయట పడవచ్చు. రక్తం బాగా తయారవుతుంది.

7. పచ్చి మామిడి కాయల్లో లుటీన్, జియాజాంతిన్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి కళ్లలోని రెటీనాను సంరక్షిస్తాయి. దీంతోపాటు కంటి చూపును మెరుగు పరుస్తాయి. దీంతో కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి.

8. పచ్చి మామిడి కాయలను తినడం వల్ల శరీరంలో బ్లడ్ క్లాట్స్ ఏర్పడకుండా నిరోధించ వచ్చు. దీంతో హార్ట్ ఎటాక్‌లు రాకుండా ఉంటాయి. అలాగే చర్మానికి, జుట్టుకు మేలు చేసే పోషకాలు కూడా వీటిల్లో ఉంటాయి. దీని వల్ల చర్మం కాంతివంతంగా మారి చర్మ సమస్యలు తగ్గుతాయి. జుట్టు ఒత్తుగా, దృఢంగా పెరుగుతుంది.

9. పచ్చి మామిడి కాయలను తినడం వల్ల లివర్ సమస్యలు తగ్గుతాయి. లివర్ లో ఉండే వ్యర్థాలు బయటకు పోతాయి. శరీరంలోని కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గి లివర్ ఆరోగ్యంగా ఉంటుంది. లివర్ పనితీరు మెరుగు పడుతుంది. లివర్‌లోని కొవ్వు కరుగుతుంది.

10. పచ్చి మామిడికాయల్లో ఉండే ఫైబర్ అధిక బరువును తగ్గించగలదు. కనుక బరువు తగ్గాలనుకునేవారు దీన్ని తింటే ఎంతో మేలు జరుగుతుంది..

## రోజూ గుప్పెడు మెంతి ఆకులను తినండి..

### బోలెడు ప్రయోజనాలు కలుగుతాయి..!



మనకు అందుబాటులో ఉన్న అనేక రకాల ఆకుకూరల్లో మెంతి ఆకు ఒకటి. దీన్ని కొందరు తినేందుకు ఇష్టపడరు. కానీ ఆయుర్వేద ప్రకారం మెంతి ఆకులు ఎన్నో అద్భుతమైన ఔషధగుణాలను కలిగి ఉంటాయి. వీటిల్లో అనేక పోషకాలు ఉంటాయి. కనుక మెంతి ఆకులను రోజువారీ ఆహారంలో భాగం చేసుకుంటే ఎన్నో లాభాలను పొందవచ్చు. మెంతి ఆకులను తినడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.


1. షుగర్ సమస్యతో బాధపడుతున్నవారికి మెంతి ఆకులు వరమనే చెప్పాలి. వీటిని రసంలా చేసి ఉదయాన్నే పరగడుపునే 30 ఎంఎల్ మోతాదులో రోజూ తాగాలి. 30 రోజుల పాటు ఇలా చేస్తే తప్పక గుణం కనిపిస్తుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. అలాగే బీపీ, కొలెస్ట్రాల్ లెవల్స్ కూడా తగ్గుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

2. మెంతి ఆకులను తినడం వల్ల ఎలాంటి జీర్ణ సమస్య అయినా సరే తగ్గిపోతుంది. ముఖ్యంగా మలబద్దకం నుంచి ఉపశమనం లభిస్తుంది. అజీర్ణం నుంచి బయట పడవచ్చు.

3. మెంతి ఆకులను రోజూ తింటే శరీరానికి ఐరన్ బాగా లభిస్తుంది. దీంతో రక్తహీనత నుంచి బయట పడవచ్చు. రక్తం బాగా తయారవుతుంది. అలాగే ఈ ఆకుల్లో ఉండే కాల్షియం ఎముకలను బలంగా మారుస్తుంది.

4. థైరాయిడ్ సమస్య ఉన్నవారు మెంతి ఆకులను తింటే ఎంతో మేలు జరుగుతుంది. ఈ ఆకుల వల్ల అధిక బరువును తగ్గించుకోవచ్చు. రోజూ పరగడుపునే ఈ ఆకుల రసం తాగితే ఎంతో మేలు జరుగుతుంది.

5. శరీరంలోని కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించే గుణాలు మెంతి ఆకుల్లో ఉంటాయి. దీని వల్ల గుండె సురక్షితంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ లు రాకుండా ఉంటాయి.



## కిడ్నీలోని రాళ్లను సులభంగా కరిగించే ఆరోగ్య చిట్కాలివే..?

ప్రస్తుత కాలంలో వయస్సుతో సంబంధం లేకుండా చాలామందిని కిడ్నీలో రాళ్ల సమస్య వేధిస్తోంది. ఈ సమస్య చిన్న సమస్యే అయినప్పటికీ ఈ సమస్య బారిన పడితే ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. ఎవరైతే నీళు తక్కువగా తాగుతారో వాళ్లను ఎక్కువగా ఈ ఆరోగ్య సమస్య వేధిస్తుంది. కిడ్నీలో రాళ్ల సమస్యతో బాధపడేవాళ్లను మూత్ర సంబంధిత సమస్యలు వేధించే అవకాశాలు అయితే ఉంటాయి. మూత్ర విసర్జన సమయంలో మంట లేదా నొప్పి ఉంటే కిడ్నీ స్టోన్స్ సమస్య అయ్యే అవకాశాలు ఉంటాయి. అతి మూత్ర సమస్య వేధిస్తుంటే కూడా అందుకు కిడ్నీ స్టోన్స్ సమస్య కారణమయ్యే అవకాశాలు అయితే ఉంటాయని చెప్పవచ్చు. బరువు తగ్గడం, కడుపులో నొప్పి, తరచూ జ్వరం వస్తున్నా కిడ్నీ స్టోన్స్ సమస్య అయ్యే అవకాశం ఉంటుంది. మూత్రం నుంచి రక్తం వస్తున్నా మూత్రం చుక్కలుచుక్కలుగా వస్తున్నా కిడ్నీలో రాళ్ల సమస్య అయ్యే ఛాన్స్ ఉంటుంది.

కొన్ని చిట్కాలను పాటించడం ద్వారా సులువుగా ఈ సమస్యను దూరం చేసుకోవచ్చు. దానిమ్మ రసం తీసుకోవడం ద్వారా కిడ్నీ స్టోన్స్ కు చెక్ పెట్టవచ్చు. రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడంలో దానిమ్మ రసం ఉపయోగపడుతుంది. మొక్కజొన్న కంకిని ఒలిచే సమయంలో దారాల్లాంటి కార్న్ సిల్క్ ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల కిడ్నీ స్టోన్స్ కు చెక్ పెట్టడం సాధ్యమవుతుంది.

నిమ్మరసం, ఆలివ్ ఆయిల్ మిశ్రమం తీసుకోవడం వల్ల కిడ్నీ స్టోన్స్ సమస్యకు చెక్ పెట్టవచ్చు. నీళ్లు ఎక్కువగా తాగడం వల్ల కిడ్నీ స్టోన్స్ సమస్య దూరమవుతుంది. తులసి ఆకులను ఎండబెట్టి ఆ ఎండబెట్టిన పొడితో చేసిన టీ తాగడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయని చెప్పవచ్చు. తులసి ఆకులు కడుపులోని ఎసిటిక్ యాసిడ్‌ను విచ్ఛిన్నం చేసే అవకాశాలు ఉంటాయి.

## పుచ్చకాయ వేసవిలో అద్భుతమైన పండు ఇవి ప్రయోజనాలు



వేసవిలో పుచ్చకాయ తినని వారు తక్కువ. పుచ్చకాయ దాని తీపి మరియు రిఫ్రెష్ రుచి కారణంగా ప్రసిద్ధ వేసవి పండు. ఉష్ణోగ్రత పెరిగినప్పుడు, చాలామంది తమ ఆకలిని కోల్పోతారు మరియు డీహైడ్రేషన్ సమస్యలతో బాధపడుతున్నారు. మీరు అలాంటి సమస్యలను ఎదుర్కొంటే పుచ్చకాయ ఒక ఆదర్శవంతమైన చిరుతిండి. ఇందులో 90–92% నీరు మరియు పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. పుచ్చకాయ సహజ యాంటీఆక్సిడెంట్ల యొక్క గొప్ప మూలం. ఇందులోని లైకోపీన్, ఆస్కార్బిక్ యాసిడ్ మరియు సిట్రులిన్ గుండె జబ్బుల నుండి క్యాన్సర్ వరకు అనేక దీర్ఘకాలిక వ్యాధుల నుండి మిమ్మల్ని రక్షిస్తాయి. వేసవిలో పుచ్చకాయ తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఇక్కడ ఉన్నాయి.

పుచ్చకాయ యొక్క ఆరోగ్య ప్రయోజనాలు విటమిన్లు, ఖనిజాలు మరియు సేంద్రీయ సమ్మేళనాలతో సహా దాని ప్రత్యేక పోషకాల నుండి తీసుకోబడ్డాయి. ఇందులో గణనీయమైన మొత్తంలో విటమిన్ ఎ, విటమిన్ బి6 మరియు విటమిన్ సి ఉన్నాయి, అలాగే కాల్షియం, మెగ్నీషియం మరియు పెద్ద మొత్తంలో పొటాషియం వంటి ఖనిజాలు ఉన్నాయి. ఇందులో వివిధ రకాల యాంటీఆక్సిడెంట్లు, అమైనో ఆమ్లాలు, ఫైటోన్యూట్రియెంట్లు మరియు లైకోపీన్ కూడా ఉన్నాయి. ఇందులోని లైకోపీన్ మరియు ఫైటోన్యూట్రియెంట్లు మీ చర్మం, గుండె మరియు ఎముకల ఆరోగ్యానికి చాలా అవసరం.

పుచ్చకాయలోని పొటాషియం మరియు కాల్షియం కిడ్నీలోని టాక్సిన్స్‌ను బయటకు పంపడంలో ప్రభావవంతంగా పనిచేస్తాయి. అదనంగా, అవి రక్తంలో యూరిక్ యాసిడ్ సాంద్రతను తగ్గించడంలో ఉపయోగపడతాయి, ఇది మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. నీటిలో కొంత భాగం సాధారణ మూత్రవిసర్జనను ప్రేరేపిస్తుంది మరియు ఇది మూత్రపిండాలను శుభ్రపరుస్తుంది. పుచ్చకాయలో లైకోపీన్ మరియు కెరోటినాయిడ్ ఫైటోన్యూట్రియెంట్ సమ్మేళనం యొక్క అధిక కంటెంట్ ఇటీవలి సంవత్సరాలలో చాలా ప్రాముఖ్యతను సంతరించుకుంది, ఇది క్యాన్సర్ నివారణతో ముడిపడి ఉంది. లైకోపీన్ ప్రోస్టేట్, రొమ్ము, పెద్దప్రేగు, ఊపిరితిత్తులు మరియు ఎండోమెట్రియల్ క్యాన్సర్‌ల ప్రమాదాన్ని అద్భుతంగా తగ్గిస్తుందని తేలింది. విటమిన్ సి యొక్క యాంటీఆక్సిడెంట్ శక్తితో పాటు, లైకోపీన్ పుచ్చకాయను అద్భుతమైన యాంటీ–క్యాన్సర్ ఫ్రూట్‌గా చేస్తుంది. పుచ్చకాయలో పొటాషియం మరియు మెగ్నీషియం ఉన్నాయి, ఇవి రక్తపోటును తగ్గించడంలో సహాయపడతాయి. పుచ్చకాయలోని కెరోటినాయిడ్స్ ధమనులు మరియు సిరలను గట్టిపరచడంలో సహాయపడతాయి, తద్వారా రక్తపోటు మరియు గుండెపోటును తగ్గిస్తుంది.

## రక్తంలోని చక్కెర స్థాయిలను అదుపులో ఉంచే టీ 'ఇది'!



మన బరువు తగ్గడానికి మరియు ఆరోగ్యంగా ఉండటానికి మన వంతు ప్రయత్నం చేస్తాము. అయితే దీనికి పరిష్కారం మీ వంటగదిలో ఉంటుందని మీకు తెలుసా? అవును. అంటే సాధారణంగా ప్రతి ఇంటి వంటగదిలో మెంతులు దొరుకుతాయి. దీని అర్థం ఇది చాలా సులభంగా అందుబాటులో ఉంటుంది. ఈ మెంతులు ఆహారపు రుచిని పెంచడమే కాకుండా శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి.

మెంతులు శరీరంలోని వేడిని దూరం చేస్తుందని చాలా మందికి తెలుసు. కానీ అంతకు మించి, మెంతులు అనేక ప్రయోజనాలతో నిండి ఉన్నాయి. ఈ సాధారణ వంటగది మసాలా మధుమేహం వంటి మీ ప్రధాన ఆరోగ్య సమస్యలను పరిష్కరించగలదు మరియు బరువు తగ్గడంలో మీకు సహాయపడుతుంది. మీరు వంటలో మెంతులు మాత్రమే జోడించవచ్చు, కానీ దానితో టీ కూడా చేయవచ్చు. మీరు మెంతులు టీ ఎలా తయారు చేయాలో తెలుసుకోవాలనుకుంటున్నారా? మెంతి టీ తాగడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి మరింత తెలుసుకోవడానికి ఈ కథనాన్ని చదవండి.

ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, మెంతి గింజలు అని కూడా పిలువబడే మెంతులు ప్రకృతి ప్రయోజనాలతో నిండి ఉన్నాయి. ఇది ఇన్సులిన్ నిరోధకతను నియంత్రించడం ద్వారా చక్కెర స్థాయిలను నిర్వహించడానికి సహాయపడుతుంది. మరియు ఇది చాలా బాధ్యతాయుతంగా మరియు సున్నితమైనది. మీ రెగ్యులర్ టీ లేదా కాఫీని ఈ ఆరోగ్యకరమైన మల్లేడ్ టీకి మార్చడం వల్ల మీరు ఊబకాయాన్ని నియంత్రించడంలో మరియు

ఇన్సులిన్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇంకా, దాని సహజ క్రిమినాశక లక్షణాలు జీవక్రియ రేటును మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఇది బరువు నష్టం నిర్వహణను మరింత సులభతరం చేస్తుంది. మీ రెగ్యులర్ టీని మల్లేడ్ టీతో భర్తీ చేయడం వల్ల మీ జీవక్రియ రేటు పెరుగుతుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది, అయితే గుండెల్లో మంట, అసిడిటీ, మలబద్ధకం మొదలైన మీ కడుపు వ్యాధులను సరిచేయడానికి మెంతి టీ సహాయపడుతుందని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు.


## మహిళ క్యాటరింగ్ చేయడం ఏంటి? అన్నారు

సంతోషిణి పెద్దగా చదువుకోలేదు. చిన్నతనంలో తల్లి వెంట ఉండి వంటలన్నీ నేర్చుకున్నారు. దాంతో పదమూడేళ్లకే పదుల మందికి వండి పెట్టింది. అదే తన జీవితాధారం అయ్యింది. క్యాటరింగ్ చేస్తూ కుటుంబాన్ని నెట్టుకొచ్చారు. దాంటో వంద మందికి ఉపాధి కల్పించి, 74 ఏళ్ల వయస్సులో కూడా కష్టపడుతూ ఆదర్శంగా నిలిచారు. జైపూర్‌లోని సంబల్‌పూర్ ఆమెది. ముప్పై ఆరు సంవత్సరాల క్రితం సంతోషిణి మిశ్రా తన కుటుంబ పోషణ కోసం క్యాటరింగ్ ప్రారంభించారు. ఈ రంగంలో పురుషుల తప్ప మహిళలు నిర్వహించేవారు కాదు. పెద్ద కుటుంబంలో పుట్టి, పెరిగిన ఆమెకి ఈ విషయంలో ఎన్నో అడ్డంకులు ఎదురయ్యాయి. ఆమె వాటిని దాటుకుంటూ వ్యాపారం సాగించారు.

మొదట్లో 'ఆడ కూతురు క్యాటరింగ్ చేయడం ఏంటి?', ఎంత అవమానం, మగవాళ్లతో మాట్లాడాలి, ఊళ్లు తిరగాలి, ఇన్ని నీవు చేయలేవు' అంటూ నిరుత్సాహపరిచారు. అలా తన చుట్టూ ఉన్న వారంతా తనని క్యాటరింగ్ చేయొద్దని బంధువులే వాదించారు. 'నేను తప్పకుండా చేయాలి' అనే సంకల్పం ఆమెలో బలపడింది. ఈ క్యాటరింగ్ రంగంలో తనకంటూ ఓ గుర్తింపు సంపాదించుకోవాలి అనుకుంది.

ఆమె చిన్న వయసులో ఉన్నప్పుడు భర్త గోపాల్ కృష్ణ గుండె జబ్బుతో అనారోగ్యానికి గురయ్యాడు. దాంతో ఆమె కుటుంబ పోషణ కోసం ఈ రంగాన్ని ఎంచుకున్నారు. తనకు వచ్చిన రకరకాల వంటలను విందు భోజనాల్లో వండుతూ కష్టపడ్డారు. భర్తని చూసుకుంటూ, పిల్లల్నీ చదివించారు. ఆమె వంటల రుచి నచ్చినవారు ఒకరికి ఒకరు చెప్పడంతో ప్రచారం పొంది.. క్యాటరింగ్‌కి ఎక్కువ ఆర్డర్లు రావడం మొదలయ్యాయి. చుట్టు పక్కల గ్రామాల్లో జరిగే పెళ్లిళ్లు, అంత్యక్రియలు, పుట్టినరోజు శుభకార్యాలకు సంతోషిణికి ఆర్డర్ ఇచ్చేవారు. అలా ఆమెకి మంచి పేరు రావడంతో అక్కడ ఉన్న క్యాటరింగ్ మగవాళ్లు ఆమె ఇంటికి వచ్చి అవమానించారు. ఈ ఫీల్డ్ వదిలేయమని బెదిరించారు. అయినా ఆమె ఏ మాత్రం వెనకడుగు వేయలేదు. నలుగురు, ఐదుగురుతో క్యాటరింగ్ ప్రారంభించిన ఆమె, సిబ్బందిని పెంచుకుంటూ రోజులో మూడు, నాలుగు ఆర్డర్లు తీసుకున్నారు. ఇప్పుడు 100 మంది సంతోషిణి క్యాటరింగ్‌లో పనిచేస్తున్నారు. జైపూర్‌లోని సంబల్‌పూర్ పట్టణంలో ఆమె క్యాటరింగ్ ఏజెన్సీకి మంచి పేరు ఉంది. ఆమె కష్టాన్ని చూసి కొడుకులిద్దరూ పనిలో సహాయం చేసేవారు. భర్తకి గుండె ఆపరేషన్ చేయించింది. కొడుకుల కోసం మంచి ఇల్లు కట్టించింది. పిల్లలకి మంచి చదువులు చెప్పించింది. కానీ ఆమె క్యాటరింగ్ నిర్వహణ గురించి తెలిసి, కొడుకులకు ఆడ పిల్లల్నిచ్చేందుకు ఎవరూ ముందుకు రాలేదు. అప్పుడు ఆమె చాలా బాధపడింది. కానీ ఆమె మాత్రం తన వృత్తిని వదులుకోలేదు. పదేళ్ల క్రితం భర్త మరణించారు. భర్త లేని వాళ్లు శుభకార్యాలకు వంటలు చేయకూడదని చాలా మంది అడ్డు చెప్పారు. కానీ చాలామంది ఆమె వంటలోని రుచిని, పనిలోని నబద్ధతను మాత్రమే చూసి, ప్రోత్సహించారు. చాలా అడ్డంకులు ఎదురైని వాటన్నిటిని దాటుకుంటూ ఈ వయసులో కూడా సుభాషిణి కష్టపడుతూ ఎంతో మందికి ఉపాధి చూపుతున్నారు.

# సినిమా



## మెరూన్ డ్రెస్సులో మెరిసిపోతున్న జాన్వీ కపూర్

## శివబాలాజీ, మధుమిత క్రేజీ కాంబో..

### గోదారికే సోగ్గాన్నే సాంగ్

టాలీవుడ్‌లో మంచి గుర్తింపు సంపాదించుకున్న సెలబ్రిటీ కపుల్స్‌లో ముందు వరుసలో ఉంటారు శివ బాలాజీ-మధుమిత. ఈ రియల్ లైఫ్ కపుల్ కాంబో క్రేజీ పాటతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. గోదారికే సోగ్గాన్నే అనే జానపద గీతంలో నటించడం విశేషం. సోషల్ మీడియాలోని ఇన్‌ఫ్లూయెన్సర్ టాలెంట్‌ను వెలికితీయాలనే ఉద్దేశంతో ఈ మ్యూజికల్ ఆల్బమ్‌ను మొదలుపెట్టారని చెప్పింది మధుమిత. గోదారి యాసలో సాగే ఈ మ్యూజికల్ ఆల్బమ్ 8 నిమిషాల కంటెంట్‌తో ఉంటుంది. మేమిద్దరం సింగిల్ టేక్‌లో చేశామని శివబాలాజీ అన్నాడు. ఈ ఆల్బమ్‌ను మంచు విష్ణు హోంబ్యానర్ అవా ఎంటర్‌టైన్‌మెంట్‌పై రూపొందించారు. గోదారికే సోగ్గాన్నే పాటపై మీరూ ఓ లుక్కేయండి.







## నో అప్డేట్స్.. అభిమానులకు నిరాశ తప్పదేమో!

ప్రస్తుతం రామ్ చరణ్, అల్లు అర్జున్ పాన్ ఇండియా హీరోలుగా ఫుల్ క్రేజ్ సంపాదించారు. చరణ్ ప్రస్తుతం ఓ మూవీ చేస్తున్నాడు. మరో మూవీ లైనులో ఉంది. బన్నీ కూడా రెండు సినిమాల కోసం సిద్ధమవుతున్నాడు. సరిగ్గా ఇలాంటి టైంలో ఓ బ్యాడ్ న్యూస్ అభిమానుల మధ్య చర్చకు కారణమవుతోంది. హీరోలన్నాక సినిమాలు చేస్తుంటారు. మంచి రోజులు చూసుకుని అప్డేట్స్ ఇస్తుంటారు. ఇక పుట్టినరోజున గ్లింప్స్, పోస్టర్స్ లాంటివి రిలీజ్ చేస్తుంటారు. త్వరలో చరణ్ (మార్చి 27), బన్నీ (ఏప్రిల్ 8) బర్త్ డేలు రాబోతున్నాయి. దీంతో కొత్త మూవీ అప్డేట్స్ కోసం ఫ్యాన్స్ వెయిట్ చేస్తున్నారు. కానీ ఈసారి అలాంటివేం ఉండవని తెలుస్తోంది. చరణ్-బుచ్చిబాబు సినిమాకు ఏఆర్ రెహమాన్ సంగీత దర్శకుడు. కొన్నిరోజుల క్రితం ఈయన గుండెల్లో నొప్పి రావడంతో ఆస్పత్రిలో చేరారు. డిశ్చార్జ్ కూడా అయిపోయి ప్రస్తుతం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. అయితే గ్లింప్స్ విజువల్స్ రెడీ అయిపోయినా సరే మ్యూజిక్ బాకీ ఉండటంతో చరణ్ పుట్టినరోజు దీన్ని రిలీజ్ చేయడం కష్టమేనని మాట్లాడుకుంటున్నారు. మరోవైపు అల్లు అర్జున్ కొత్త మూవీస్ కి సంబంధించి పుట్టినరోజున అనౌన్స్ మెంట్స్ ఉండొచ్చని అనుకున్నారు. కానీ బన్నీ నానమ్మ ప్రస్తుతం వెంటిలేటర్ పై ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కొత్త సినిమాల ప్రకటన సరికాదని, వాయిదా వేసుకున్నట్లు సమాచారం. ఈ రూమర్స్ బట్టి చూస్తే త్వరలో మంచి రోజు చూసుకుని చరణ్, బన్నీ మూవీస్ అప్డేట్స్ రిలీజ్ చేస్తారనిపిస్తుంది.

## థియేటర్స్‌లో ఈ సినిమాలు అట్టర్ ఫ్లాప్.. ఓటీటీలో మాత్రం రచ్చో రచ్చః

ఈ మధ్య కాలంలో ఎత పెద్ద హిట్ అయిన సినిమా అయిన రిలీజ్ అయిన కొద్ది రోజుల వ్యవధిలోనే థియేటర్స్‌లోకి వచ్చేస్తుంది. సినిమా హిట్ అయితే రెండు నెలల్లో ఓటీటీలో సందడి చేస్తుంది. అదే యావరేజ్ అయితే నెల కాకముందే ఓటీటీలో స్ట్రీమ్ అవుతుండడం మనం చూస్తూనే ఉన్నాం. అయితే కొన్ని సినిమాలు థియేటర్స్‌లో పెద్దగా హిట్ కాకపోయిన ఓటీటీలో మాత్రం సందడి చేశాయి. థియేటర్లలో బొక్క బోర్లా పడ్డ పడి డిజిటల్ ప్లాట్ ఫామ్స్ లో ఆ రెండు సినిమాలు ట్రెండింగ్ లో దూసుకుపోతున్నాయి. ఈ ఏడాది ఒకే రోజు థియేటర్లలో విడుదలైన సినిమాలు థియేటర్స్‌లో పెద్దగా అలరించలేకపోయాయి. కాని ఓటీటీ ట్రెండింగ్ లో దూసుకుపోతున్నాయి. అవి మరేవో కాదు ఎమర్జెన్సీ.. ఆజాద్. బాలీవుడ్ కాంట్రవర్సీ క్వీన్ కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో వచ్చిన హిస్టారికల్ పొలిటికల్ డ్రామా ఎమర్జెన్సీ చిత్రం ఈ ఏడాది జనవరి 17న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇందులో కంగనా ఇందిరా గాంధీ పాత్రలో కనిపించి అలరించింది. అయితే దాదాపు రూ.60 కోట్ల బడ్జెట్ తో నిర్మించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ.22 కోట్ల కలెక్షన్స్ మాత్రమే రాబట్టింది. కాకపోతే నెట్‌ఫ్లిక్స్ లో ఓటీటీలో స్ట్రీమ్ అవుతున్న ఈ చిత్రం టాప్ 3 ట్రెండింగ్ ప్లేస్ లో ఉంది. అంతేకాదు ఈ చిత్రానికి ఐఎమ్డీబీ 5.2 రేటింగ్ ఇచ్చింది.



# రేవంత్ రెడ్డి ఫ్లయిట్ మోడ్ ముఖ్యమంత్రి



**హైదరాబాద్ :** రేవంత్ రెడ్డి ఫ్లయిట్ మోడ్ సీఎం అని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. గత 15 నెలల్లో 40 సార్లు ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణకు సాధించుకొచ్చింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో పాలన హైదరాబాద్ కేంద్రంగా నడుస్తోందా లేదా ఢిల్లీ కేంద్రంగా నడుస్తోందా అని నిలదీశారు. ఈ ముఖ్యమంత్రి ఏం చేయాలన్నా, ఏ నిర్ణయం తీసుకోవాలన్న ఢిల్లీకి వెళ్లి పర్మిషన్ తీసుకోవాలని అన్నారు. రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా బాన్సువాడలోని జామా మసీద్‌లో ఏర్పాటు చేసిన దావత్ – ఏ –ఇఫ్తార్ లో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ , బాన్సువాడ వైస్ చైర్మన్ జుబైర్ తో కలిసి ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని తెలిపారు. మైనారిటీలకు వ్యతిరేకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏ నిర్ణయం తీసుకున్నా కొట్లాడటానికి బీఆర్ఎస్ పార్టీ ముందుంటుందని తేల్చిచెప్పారు. మైనారిటీల అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్ పార్టీతో మాత్రమే సాధ్యమని స్పష్టం చేశారు.

**సీఎం రేవంత్ రెడ్డికి ఆ సోయి లేదు**

కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న పదేళ్లలో ఒక్కటంటే ఒక్క మత ఘర్షణ కూడా జరగలేదని, కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో నెలకు ఒకటి చొప్పున మత ఘర్షణలు చోటు చేసుకున్నాయని ఎమ్మెల్సీ కవిత ఆందోళన వ్యక్తం చేశారు. కానీ ముఖ్యమంత్రి ఏ ఒక్కరోజు ఈ ఘటనలపై సమీక్షించడం లేదని, జైనూర్ లో మూడు నెలలు ఇంటర్నెట్ బంద్ పెట్టారని, అక్కడ హిందూ ముస్లింల ఇండ్లను దహనం చేసినా ముఖ్యమంత్రికి వాటిపై సమీక్షించేంత తీరిక లేదని విమర్శించారు. బాధితులకు కనీసం పరిహారం ఇవ్వలేదని, బాధ్యులపై చర్యలు తీసుకోలేదని ఎండగట్టారు. "తెలంగాణ రాష్ట్రంలోని పేదలందరికి మంచి చేయాలనే సంకల్పంతో కేసీఆర్ పని చేశారు. ఆ సోయి ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేదు. ముస్లింలకు ఇచ్చే రంజాన్ తోఫాను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం బంద్ పెట్టడం దారుణం. మైనార్టీల కోసం పెట్టిన బడ్జెట్ లో 25 శాతం నిధులు కూడా ఖర్చు చేయలేదు. ముస్లిం యువత, మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు తీసుకువచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పట్టించుకోవడం లేదు' అని వ్యాఖ్యానించారు.

**పోచారం ఏం సలహాలు ఇస్తున్నారని.. అడ్వైజర్ పదవి**

బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఈద్ ముబారక్ చెప్పేందుకు వస్తారని, మైనార్టీల బడ్జెట్ ఎందుకు ప్రభుత్వం ఖర్చు చేయడం లేదని ఆయనను ప్రశ్నించండని ఎమ్మెల్సీ కవిత పిలుపునిచ్చారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ లో చేరి ప్రభుత్వానికి అడ్వైజర్ అయ్యారని, ఆయన ఏం సలహాలు ఇస్తున్నారో ప్రశ్నించాలని అన్నారు. మైనార్టీ గురుకులాలు కేసీఆర్ హయాంలో ఎలా ఉన్నాయి.. ఎప్పుడు ఎలా ఉన్నాయో పోచారం శ్రీనివాస్ రెడ్డి ని ప్రశ్నించాలని అని సూచించారు. బాన్సువాడకు సాగునీళ్ల రావడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, కానీ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాత్రం ఏం పట్టనట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

**ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు కూడా ఇవ్వలేదు**

ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు కూడా విడుదల చేయడం లేదని, కొన్ని రోజుల్లోనే విద్యా సంవత్సరం ప్రారంభం కాబోతుందని, ప్రభుత్వం వెంటనే ఫీ రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలవుతున్నా ఫీ రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ లకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని ఎండగట్టారు. ఉమ్మడి రాష్ట్రంలో కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం రూ. 1,800 కోట్లు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టి పోతే కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక మొదట ఆ బకాయిలు క్లియర్ చేసి విద్యార్థులకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకున్నారని, పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వంతో మాట్లాడి విద్యార్థులకు బకాయిలు ఇప్పించాలని సూచించారు.

**తులం బంగారం ఇచ్చారా?**

కేసీఆర్ షాదీ ముబారక్ కింద రూ.లక్ష మాత్రమే ఇస్తున్నారు.. కాంగ్రెస్ ను గెలిపిస్తే రూ. 1.60 లక్షలతో పాటు తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. మరి 15 నెలల్లో ఏ ఒక్కరికైనా రూ. 1.60 లక్షలతో పాటు తులం బంగారం ఇచ్చారా? అని అడిగారు 15 నెలల్లో లక్షా 50 వేల కోట్లు అప్పులు చేసినా తులం బంగారం ఇవ్వలేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నవారు బాజిరెడ్డి గోవర్ధన్, బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్, బీఆర్ఎస్ నాయకులు మొచ్చి గణేష్, సాయిబాబా, ఎజాజ్, రజాక్, సంపత్ గౌడ్, అయోషా ఫాతిమా, చాకలి సాయిలు, శివ సూరి , ఎండి ఆపోర్జ్ తదితరులు పాల్గొన్నారు

# కేసీఆర్ ధీమా....ఏంటీ



**హైదరాబాద్ :** మళ్లీ నేనే సీఎం.. రాస్కో సాంబా.. అంటూ గబ్బర్‌సింగ్ రేంజ్‌లో డైలాగులు కొడుతున్నారు కేసీఆర్. ఫాంహౌజ్‌లో తనను కలిసిన బీఆర్ఎస్ నాయకుల ముందు మాటల గారడీ చేస్తున్నారా? కేడర్‌ను కాపాడుకునేందుకు తనదైన స్టైల్‌లో కన్ఫ్యూజ్ చేస్తున్నారా? మాయల మరాఠీ, టక్కుటమారం విద్యలు ప్రదర్శిస్తున్నారు. కేసీఆర్ చెప్పే ముచ్చట్లు.. ఆయన ముచ్చట తీర్చేనా?కేసీఆర్ లేటెస్ట్ కామెంట్స్ పొలిటికల్‌గా కాక రేపుతున్నాయి. రాబోయే రోజుల్లో అధికారం బీఆర్ఎస్‌దే అన్నారు. ఏపీలో కూటమి లేకుంటే చంద్రబాబు సీఎం అయ్యేవారే కాదని.. తాము మాత్రం సింగిల్‌గా పవర్‌లోకి వస్తామని చెప్పారు. ఆనాడు మోదీ తన మెడపై కత్తి పెట్టినా.. తెలంగాణ కోసం తాను ఎక్కడా వెనకడుగు వేయలేదని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం రాష్ట్రం సమస్యల వలయంలో చిక్కుకుందని ఆరోపించారు. బెల్లం ఉన్న దగ్గరికే ఈగలు వస్తాయని.. ఇప్పుడు తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారని అన్నారు.కేసీఆర్ వ్యాఖ్యలపై మంత్రి సీతక్క కస్సున లేచారు. బీఆర్ఎస్ కార్యకర్తలను ఊహాలోకంలో ఉంచండి.. మీరేమో ఫాంహౌజ్‌లోనే ఉండండి అంటూ సెటైర్లు వేశారు. మీరు ఎన్ని కలలు కన్నా.. అధికారంలోకి రావడం అసంభవం అని తేల్చి చెప్పారు సీతక్క.అటు, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సైతం గులాబీ బాస్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో బీఆర్ఎస్ దుకాణం బంద్ అయిందని.. కేసీఆర్ పగటి కలలు మానుకోవాలని హితవు పలికారు. సింగిల్‌గానే కాదు.. కేసీఆర్ బీజేపీతో జతకట్టినా గెలవలేరని.. మళ్లీ అధికారం కాంగ్రెస్ పార్టీదేనని తేల్చి చెప్పారు. ఫాంహౌజ్‌లో ఉండి కేసీఆర్ ప్రగల్భాలు పలుకుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ సృష్టించిన ఆర్థిక విధ్వంస పునాధుల మీద.. రైజింగ్ తెలంగాణను పునర్ నిర్మిస్తున్నామని కాంగ్రెస్ చీఫ్ తెలిపారు. అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ చూసి బీఆర్ఎస్ నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అన్నారు. కుటుంబం కోసం తెలంగాణ ప్రయోజనాలను పదేళ్ల పాటు ప్రధాని మోదీ ముందు తాకట్టు పెట్టారని మండిపడ్డారు మహేశ్ కుమార్ గౌడ్.రాజకీయ విమర్శలు ఎలా ఉన్నా.. కేసీఆర్ వైఖరి మాత్రం ఆసక్తికరంగా మారింది. అసెంబ్లీకి రాకున్నా, ప్రజల్లోకి వెళ్లకున్నా.. ఫాంహౌజ్‌లో మకాం వేసి రాజకీయ మంటలు రాజేసే ప్రయత్నం గట్టిగా చేస్తున్నారని విశ్లేషకులు అంటున్నారు. మళ్లీ గెలుస్తామని.. తాను మరోసారి ముఖ్యమంత్రి అవుతానంటూ.. కేసీఆర్ మైండ్ గేమ్ అడుతున్నారని అంటున్నారు. అమావాస్యకో, పున్నమికో.. ఎర్రవల్లి ఫాంహౌజ్‌కు పార్టీ నేతలను రప్పించుకోవడం.. వచ్చేది మన ప్రభుత్వమే అంటూ వారికి భరోసా ఇవ్వడం కేసీఆర్‌కు రొటీన్ ప్రోగ్రామ్‌గా మారింది.కాంగ్రెస్‌లో ఏదో అయిపోతోంది.. అన్నివర్గాల్లో వ్యతిరేకత వస్తోంది.. అంటూ ఫేక్ ప్రచారాన్ని ప్రజలపై బలంగా రుద్దే ప్రయత్నం జరుగుతోందని చెబుతున్నారు. ఈ కుట్రను గుర్తించే.. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి సోషల్ మీడియా చేస్తున్న ఫేక్ ప్రచారంపై ఫైర్ అవుతున్నారు. దోచుకుని దాచుకున్న బ్లాక్ మనీతో కేటీఆరే ఇదంతా చేయిస్తున్నారని మండిపడుతున్నారు. కేటీఆర్ సోషల్ మీడియాలో.. కేసీఆర్ ఫాంహౌజ్‌లో.. ఇద్దరూ కలిసి రేవంత్ సర్కార్‌ను బద్నామ్ చేసే కుతంత్రం అమలు చేస్తున్నారని కాంగ్రెస్ వర్గాలు కాక మీదున్నాయి. మళ్లీ తానే సీఎం అవుతానంటూ కేసీఆర్ చేస్తున్న ఈ కామెంట్స్ మైండ్ గేమ్ మినహా మరోటి కాదని.. బీఆర్ఎస్‌కు అంత సీన్ లేదని.. వచ్చే పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమేనని తేల్చిచెబుతున్నారు హస్తం నేతలు.

# తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ హెచ్చరిక..

గత కొద్దిరోజుల నుంచి వాతావావరణంలో పెను మార్పులు చోటుచేసుకుంటున్నాయి. వారం రోజుల ముందు వరకు ఎండలు దంచికొట్టాయి. 40 డిగ్రీలకుపైనే ఎండలు పెట్టాయి. కానీ, ఇప్పుడు మాత్రం ఎండలు బాగా తగ్గాయి. అప్పుడప్పుడు వర్షాలు కూడా పడుతున్నాయి. అకాల వర్షాల కారణంగా రైతులు అల్లాడిపోతున్నారు. పంటనష్టం సంభవిస్తోంది. ఈ నేపథ్యంలోనే భారత వాతావరణ శాఖ తెలుగు రాష్ట్రాల ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది. వచ్చే మూడు రోజులు తెలుగు రాష్ట్రాల్లో పలు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. అంతేకాదు.. తెలంగాణ వ్యాప్తంగా ఈ రోజు వర్షం పడే అవకాశం ఉందని వెల్లడించింది. అసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, ఖమ్మం, నల్గొండ, వరంగల్, జనగామ, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్‌తో పాటు మిగిలిన జిల్లాలకు కూడా ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వర్షాలు తగ్గిన తర్వాత మళ్లీ ఎండలు దంచికొడతాయని, 2–



3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని అంది. ఉత్తర కోస్తా , యానాంలలో ఈ రోజు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని తెలిపింది. రేపు, ఎల్లుండి పొడి వాతావరణం ఉంటుందని వెల్లడించింది. తర్వాతినుంచి ఎండలు మరింత పెరుగుతాయని పేర్కొంది. దక్షిణ కోస్తా, ఆంధ్రప్రదేశ్‌లలో ఈ రోజు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. ఒకటి రెండు చోట్ల ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది. తర్వాతినుంచి ఎండలు పెరుగుతాయి. ఇక, రాయలసీమలోనూ ఈ రోజు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్ని చోట్ల ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉంది. ఈదురుగాలులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉంది. రేపటి నుంచి ఎండలు రెండు, మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉంది. కాగా, అకాల వర్షాలు, వడగండ్ల వాన కారణంగా వివిధ జిల్లాల్లో జరిగిన పంటనష్టంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. వడగళ్ల వాన కారణంగా కడప, అనంతపురం, సత్యసాయి, ప్రకాశం జిల్లాల్లోని 10 మండలాల్లో.. దాదాపు 40 గ్రామాల్లో పంటనష్టం జరిగిందని అధికారులు వివరించారు. తెలంగాణలోని కరీంనగర్ జిల్లాలోని 13 గ్రామాల్లో 336 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని వ్యవసాయ అధికారులు అంచనా వేస్తున్నారు.

## కేబినెట్ కూర్పుపై కసరత్తు

-మొదటిపేజీ తరువాయి

రాజ్‌గోపాల్ రెడ్డి పేరు సైతం వినిపిస్తోంది. అయితే ఎంపీ ఎన్నికల్లో భువనగిరి నుంచి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపిస్తే.. కేబినెట్‌లో బర్త్ కేటాయిస్తామంటూ అధిష్టానం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఆఫర్ ఇచ్చినట్లు ఓ చర్చ సైతం గతంలో వైరల్ అయింది. ఆయన గెలుపుతో తనకు కేబినెట్‌లో చోటు కన్‌ఫార్మ్ అని రాజగోపాల్ రెడ్డి ఇప్పటికే ధీమా వ్యక్తం చేస్తున్నారు. అదీకాక.. రాజగోపాల్ రెడ్డికి కేబినెట్‌లో చోటు కల్పించేందుకు సీఎం రేవంత్ రెడ్డి సైతం సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో భేటీ అనంతరం వీరంతా ఈ రోజు రాత్రి పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో సమావేశమయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. అలాగే ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన విజయశాంతి పేరు సైతం కేబినెట్‌లో కూర్పు కోసం జరుగుతోన్న చర్చలో వచ్చే అవకాశముందని తెలుస్తోంది.

## బెట్టింగ్ యాప్స్ కేసులో సెలబ్రిటీలకు ఊరట?



-మొదటిపేజీ తరువాయి

తెలుస్తోంది. ఈ మేరకు మియాపూర్ పోలీసులు కోర్టులో మెమో సైతం దాఖలు చేశారు. అయితే ఈ కేసులో ప్రముఖులను సాక్షులుగా మార్చే యోచనలో పోలీసులు ఉన్నట్లు సమాచారం. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ చేసిన ప్రముఖులకు ఇప్పటికే చాలామంది నోటీసులు పంపించారు. కొందరిని విచారించగా.. మరికొందరిని విచారించాల్సి ఉంది. ఈ క్రమంలో యాప్ ప్రమోషన్స్ చేసిన వాళ్ళ స్టేట్మెంట్ రికార్డ్ చేసిన అనంతరం.. ఛార్జ్ షీట్ లో సాక్షులుగా చేర్చే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే పలువురు ప్రముఖులు తమ ప్రమేయం లేకుండా వాటిని ప్రమోట్ చేశామని, పర్యవసనాలకు ఊహించలేదని వివరణలు ఇస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో బెట్టింగ్ యాప్ లావాదేవీలపైనా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఫోకస్ చేసినట్లు సమాచారం. బెట్టింగ్ యాప్స్ కేసు విచారణ దశలో ఉంది. ఈ కేసులో పోలీసుల విచారణకు సహకరిస్తా. ఇకపై బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేయను

**బెట్టింగ్ యాప్ కేసు.. వారే టార్గెట్‌గా పోలీసుల యాక్షన్**

రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తోన్న బెట్టింగ్ యాప్స్ కేసులో కీలక మలుపు చోటు చేసుకుంది. 19 మంది బెట్టింగ్ యాప్ ఓనర్లపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. యాప్ల యజమానులే లక్ష్యంగా పోలీసుల చర్యలు చేపట్టారు. ఈ కేసులో సెలబ్రిటీలను సాక్షులుగా చేర్చే యోచనలో పోలీసులు ఉన్నట్లు తెలుస్తోంది. యాప్ నిర్వాహకులే టార్గెట్‌గా కొత్త సెక్షన్లు ప్రయోగిస్తున్నారు. మొత్తం 19 మందిని నిందితులుగా చేర్చి విచారణ చేపట్టనున్నారు. ఈ వ్యవహారంలో కోర్టులో మియాపూర్ పోలీసులు మెమో దాఖలు చేశారు. యాప్ ప్రమోషన్స్ చేసిన వాళ్ళ స్టేట్‌మెంట్ రికార్డ్ చేయనున్నారు. బెట్టింగ్ యాప్ ప్రమోషన్స్ చేసిన వారిని ఛార్జ్ షీట్‌లో సాక్షులుగా చేర్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు బెట్టింగ్ యాప్ కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ఓవైపు ఇన్ఫ్లుయెన్సర్లను, యూట్యూబర్లను కూడా పోలీసులు విచారిస్తున్నారు. ఇప్పటి వరకు యాప్స్ ప్రమోషన్స్ చేసిన వారి మీదనే కేసులు నమోదు చేసిన పోలీసులు.. తాజాగా యాప్స్ ఓనర్స్‌పై ఫోకస్ చేశారు. ఇందులో భాగంగా సుమారు 19 మంది బెట్టింగ్ యాప్ ఓనర్లపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఇందులో వివిధ రకాల బెట్టింగ్ యాప్స్ ఉన్నాయి. వీరంతా కూడా కొంతకాలంగా ఈ బెట్టింగ్ యాప్స్‌కు యాజమానులుగా ఉన్నారు. అయితే బెట్టింగ్ యాప్స్ వల్ల చాలా మంది నష్టపోయారు. ఈ క్రమంలో బెట్టింగ్ యాప్స్‌కు ప్రమోషన్ చేసిన వారిని మాత్రమే కాకుండా బెట్టింగ్ యాప్ ఓనర్లను లక్ష్యంగా చేసుకుని పోలీసులు చర్యలు చేపట్టారు. ఇందుకు అనుగుణంగానే ప్రమోటర్లను కాకుండా బెట్టింగ్ యాప్ యాజమాన్యాలపై కేసులు నమోదు చేశారు. ఇక.. బెట్టింగ్ యాప్స్‌కు ప్రమోషన్ చేసి వారిని విచారణకు పిలిచి వారి వద్ద నుంచి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేస్తున్నారు పోలీసులు. ప్రమోటర్స్ స్టేట్‌మెంట్లనే కాకుండా బెట్టింగ్ యాప్స్ యాజమాన్యులను కూడా ఇందులో భాగస్వాములను చేసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఇన్ఫ్లుయెన్సర్లను చార్జ్‌షీట్‌లో సాక్షులుగా పరిగణించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు బెట్టింగ్ ఇన్ఫ్లుయెన్సర్లు, యూట్యూబర్ల చుట్టూ తిరిగి ఈ వ్యవహారం ఇప్పుడు బెట్టింగ్ యాప్స్ ఓనర్ల మెడకు చుట్టుకోబోతోంది.

## సుప్రీంకోర్టు తీర్పుపై టెన్షన్



-మొదటిపేజీ తరువాయి

ఆదేశించింది. అయితే, ఇప్పటి వరకు స్పీకర్, ఎమ్మెల్యేలు ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. దీంతో, విచారణపై ఉత్కంఠ నెలకొంది. ఇదిలా ఉండగా.. సుప్రీంకోర్టులో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, గూడెం మహిపాల్ రెడ్డి అఫిడవిట్లు ఉన్నాయి. ఈ సందర్భంగా అఫిడవిట్‌లో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి..'నేను ఎన్నడూ బీఆర్ఎస్ పార్టీ వీడలేదు. బీఆర్ఎస్‌కు నేను రాజీనామా చేయలేదు. కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడూ చేరలేదు. మీడియాలో వచ్చిన వార్తల్లో నిజం లేదు. అనర్హత పిటిషన విచారణకు అర్హత లేదు. నాకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను డిస్మిస్ చేయాలని కోరారు. అలాగే, కేటీఆర్ ఉన్న ఫొటోలు, పోస్టర్లను అఫిడవిట్‌లో జత చేశారు. కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలో తన ఫొటో ఉంచడంపై ఫిర్యాదు కాపీని కూడా జత చేశారు. మరోవైపు.. గూడెం మహిపాల్ రెడ్డి అఫిడవిట్ ఇలా ఉంది. అఫిడవిట్ ప్రకారం.. నేను మర్యాదపూర్వకంగానే సీఎం రేవంత్‌ను కలిశాను. వ్యక్తిగత హోదాలోనే ఆయనను కలిశాను. ఆ మీటింగ్‌కు ఎలాంటి రాజకీయ ప్రాధాన్యత లేదు. నాకు పార్టీ మారే ఆలోచనే లేదు. బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలకు హాజరవుతూనే ఉన్నాను. నేను బీఆర్ఎస్ పార్టీ సభ్యుడిగానే కొనసాగుతున్నాను. ఏ దశలోనూ బీఆర్ఎస్‌ను వీడలేదు. మీడియాలో తప్పుడు వార్తలు ప్రచారం చేశారు. నాపై అనర్హత అనే ప్రశ్న తలెత్తదు. నేను స్వచ్ఛందంగా బీఆర్ఎస్ నుంచి తప్పుకున్నట్లుగా నా చర్యలను భావించవద్దు అని తెలిపారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: APTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.